




# నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

శనివారం | 30 మార్చి 2024 | హైదరాబాద్

సంపుటి 17 | సంచిక 155

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi







అనుగ్రహం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయణం - శిశిర ఋతువు, ఫాల్గుణ మాసం బహుళ పంచమి సా.5.35, అనూరాధ సా.6.50 వ్యర్థం రా.12.28 నుంచి 2.06 వరకు
రాహుకాలం ఉ.6.00 నుంచి 7.30 వరకు, దుర్ముహూర్తం ఉ.7.46 నుంచి

# దేశమంతటా ఏఐ

## బిల్ గేట్స్‌తో ప్రధాని మోడీ చాయ్ పే కబుర్లు



- జీ20 సదస్సుపై కూడా మోడీ ప్రస్తావన
- డిజిటల్ టెక్నాలజీ సహా పలు రంగాలపై చర్చ
- ప్రజాస్వామ్య దేశంలో డీప్‌ఫేక్‌ను ఎవరైనా వినియోగించొచ్చు
- డీప్‌ఫేక్‌తో నా గొంతునూ అనుకరించారన్న మోడీ
- టెక్నాలజీని వాడడంలోను ముందుంటానన్న ప్రధాని
- నమో యాప్‌లో బిల్‌గేట్స్ సెల్ఫీ

పముఖ టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ అధినేత బిల్ గేట్స్ ప్రధానమంత్రి నరేంద్ర మోడీతో భేటీ అయ్యారు. వీరిద్దరు కలిసి టీ తాగుతూ ప్రపంచానికి సంబంధించిన కబుర్లు చెప్పుకున్నారు. భారత్ పర్యటనలో ఉన్న బిల్ గేట్స్ ప్రధానిని కలిశారు. ఈ సందర్భంగా కొన్ని గంటలపాటు ఆయన కలిసి చాలా విషయాలను చర్చించారు. తాజాగా వీరిద్దరికి సంబంధించిన సంభాషణ వీడియోను విడుదల చేశారు. ఈ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. అసలు గంటల ప్రధాని, బిల్ గేట్స్ ఏం మాట్లాడుకున్నారో తెలుసుకుందాం. ప్రస్తుతం ప్రపంచాన్ని నడిపిస్తున్న ఏఐ టెక్నాలజీపై ప్రధాని మోడీ, బిల్ గేట్స్ చర్చించుకున్నారు. నమో యాప్ లో ఏఐ వాడకం గురించి కూడా ప్రధాని ప్రస్తావించారు. డిజిటలైజేషన్ తో భారత్ చాలా వేగంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. మరోవైపు 2023లో భారత్ లో జరిగిన జీ20 సదస్సుపై కూడా మోడీ ప్రస్తావించారు. జీ20 సమావేశంలో ఏఐ టెక్నాలజీ గురించి వివరించినట్లు తెలిపారు. మరోవైపు ఏఐతో మోడీపై డీప్ ఫేక్ వీడియోలు కూడా చేసినట్లు ఆయన బిల్ గేట్స్‌తో జరిగిన సంభాషణలో ప్రస్తావించారు. . ప్రధాని మోదీ, టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ అధినేత బిల్‌గేట్స్ శుక్రవారం చాయ్ పే చర్చలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిజిటల్ టెక్నాలజీ సహా పలు రంగాలపై వీరిద్దరూ చర్చించారు.

6లో

# తమది విజన్ జగన్‌ది పాయిజన్

- జగన్ పని దొంగ.. దోపిడీదారుడు
- రాయలసీమ ద్రోహి జగన్ రెడ్డి
- కోనసీమ కంటే మిన్నగా రాయలసీమను తయారుచేస్తాం
- ప్రతి ఊరిని నాశనం చేసిన చరిత్రహీనుడు జగన్ రెడ్డి
- ఈ పొత్తు మాకోసం కాదు.. భావితరాల భవిష్యత్ కోసం
- ఏ మైనార్టీకి అన్యాయం జరగకుండా చూసే బాధ్యత నాది
- సంపద సృష్టించి పేదవారికి పంచాలనేది టీడీపీ ఆశయం
- గోదావరి నీటిని రాయలసీమకు తీసుకొస్తాం
- టీడీపీ అధినేత చంద్రబాబు

తమది విజన్..జగన్‌ది పాయిజన్ అని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఆయన పనిదొంగ, దోపిడీదారుడని వ్యాఖ్యానించారు. నంద్యాల జిల్లా బనగానపల్లెలో నిర్వహించిన ప్రజాగళం ప్రచారయాత్రలో చంద్రబాబు మాట్లాడారు. భావితరాల భవిష్యత్తు కోసమే బీజేపీ , జనసేనతో పొత్తు పెట్టుకున్నట్లు చెప్పారు. మొన్నటివరకు పరదాల చాటున జగన్ తిరిగారు. ఇప్పుడు జనాల్లోకి వస్తే వారు పారిపోతున్నారు.



2లో

## సీఎం రేవంత్ రెడ్డికి బండి సంజయ్ లేఖ



- సిరిసిల్ల నేత కార్మికుల బకాయిలను వెంటనే విడుదల చేయాలన్న బండి సంజయ్
- రాష్ట్ర ప్రభుత్వం ఆర్డర్లు ఇచ్చి సిరిసిల్ల వస్త్ర పరిశ్రమను ఆదుకోవాలని సూచన
- విద్యుత్ సబ్సిడీలను కొనసాగించాలని విజ్ఞప్తి

వివరాలు-6లో

## గాడి తప్పుతున్న కారు..దారిలోకి వచ్చేనా..?



- ఒక్కొక్కరుగా ముఖ్య నేతలు పార్టీకి దూరం
- బీఆర్ఎస్ పార్టీ మనుగడ ఎలా
- కాంగ్రెస్, బీజేపీలను ఎదుర్కొనేది ఎలా
- కేసీఆర్‌కు సవాల్‌గా మారిన ఎంపీ ఎన్నికలు

వివరాలు-6లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## మంచి చేసిన మీ ప్రభుత్వానికి రాఖీ కట్టండి



2లో

- ఎమ్మిగనూరు సభలో జగన్ పిలుపు !
- రూ.3 వేల పెన్షన్ ఇస్తున్న రాష్ట్రం.. దేశంలో ఏపీ ఒక్కటే
- మోసాలను, కుట్రలను వీటన్నింటిని ఎదుర్కొంటున్నాం
- మే 13న కురుక్షేత్ర యుద్ధం జరుగబోతోంది
- జెండాలు జతకట్టిన వారిని ఓడించేందుకు మీరంతా సిద్ధంకావాలి

## ముమ్మాటికీ మోడీ సర్కార్ పనే?



- మళ్లీ నోటీసులు..! అసలు, వడ్డీ కలిసి ఈసారి..
- కాంగ్రెస్ పార్టీకి మింగుడుపడని ఐటీ వ్యవహారం
- ఎన్నికల వేళ ప్రతిపక్ష పార్టీని ఆర్థికంగా ఇబ్బందులు గురిచేస్తోందని మండిపాటు

వివరాలు-6లో

## జనం ముంగిటకు ఏఐసిసి గ్యారంటీలు

- వంద రోజుల పాలనకు పాజిటివ్ స్పందన
- కష్టపడ్డోళ్లకు పదవులు పక్కా
- ఏప్రిల్ 6న తుక్కుగూడ సభ
- ముఖ్యమంత్రి, పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి



3లో

## అంతా ఇంతే!



ఆర్‌జీవికి చెప్పి ఈ టైటిల్స్‌తో సినిమా తీయిద్దాం

## కాంగ్రెస్ 6 గ్యారంటీలు పోయి ఆరు గారడీలు వచ్చాయి

- దేశంలో కాంగ్రెస్ పార్టీకి 40 ఎంపీ సీట్లు వచ్చే పరిస్థితి లేదు
- కాంగ్రెస్‌కు ఓటు వేస్తే..బీజేపీకి మేలు చేసినట్లే
- దమ్మంటే..ఫోన్ ట్యాపింగ్‌పై విచారణ జరిపించాలి
- వెన్నుపోటుదారులతో ఎప్పటికైనా ప్రమాదమే
- ఎంపీ రంజిత్ రెడ్డి, పట్నం మహేందర్ రెడ్డి ఆస్కార్ నటులు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్



3లో

## వేసవి దృష్ట్యా తగిన ఏర్పాట్లు చేయాలి

- ఎన్నికల స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాలను పరిశీలించిన రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా
- జిల్లాలో 'స్వీప్' కార్యక్రమాలపై సంతృప్తి
- కలెక్టరేటులో ఏర్పాటు చేసిన స్వీప్ ఫోటో ప్రదర్శన స్టాల్‌ను తిలకించిన రాష్ట్ర ఎన్నికల అధికారి



## హామీల అమలు మరిచి ఓట్లు ఎలా అడుగుతారు?

- రాష్ట్రంలో రాహుల్ గాంధీ ట్యాక్స్
- కోట్లలో వసూళ్లు చేసి ఢిల్లీకి పంపుతున్నరు
- రైతులకు రుణమాఫీ కాలే.. పేదలకు రేషన్ కార్డులు రాలే
- బీఆర్ఎస్ నేతలు కబ్జాలు చేశారని ఆరోపిస్తూనే పార్టీలో చేర్చుకుంటున్నారు
- రాష్ట్రంలో కరువు ముంచుకొస్తున్నా కాంగ్రెస్ సర్కారుకు పట్టడం లేదు
- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

ఇవి దేశ భవిష్యత్ కోసం జరుగుతున్న ఎన్నికలని, రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని కేంద్ర మంత్రి, బీజేపీ స్టేట్ చీఫ్ జి.కిషన్ రెడ్డి అన్నారు. ఇచ్చిన గ్యారంటీలు, మేనిఫెస్టోలో చెప్పిన హామీలను ఎలా నెరవేర్చాలో కాంగ్రెస్కు అర్థం కావడం లేదని విమర్శించారు.



3లో

## సుస్థిర పాలన మోడీతోనే సాధ్యం : ఈటల రాజేందర్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: సుస్థిర పాలన భారత ప్రధాని నరేంద్ర మోడీ తనే సాధ్యమని మల్కాజ్గిరి పార్లమెంటు బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ అన్నారు . మల్కాజిగిరి అసెంబ్లీ నియోజకవర్గం బీజేపీ కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న ఈటల రాజేందర్, మాజీ ఎమ్మెల్సీ రాంచందర్ రావు, ఆర్కే శ్రీనివాస్, అసెంబ్లీ కన్వీనర్ వెంకటేష్, గోలీమధుసుదన్ రెడ్డి, వీకే మహేష్, వేణుగోపాల్ రెడ్డి, ,కార్పొరేట్లు శ్రవణ్, సునీత, టీమ్ సాయి, భానుప్రకాష్, గిరివర్ధన్ రెడ్డి, శ్రీనివాస్, ప్రసన్న, వాసంశెట్టి శ్రీనివాస్, నరసింహ గౌడ్, వద్ది సుబ్బారావు, ప్రీతం రామకృష్ణ, మడిపడిగే జగదీష్, గణేష్, లక్ష్మణ్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ రేవంత్ ఊసరవెల్లి మాటలు మాట్లాడుతున్నారనీ అన్నారు. మొదటి సారి వచ్చినప్పుడు మోదీ మా పెద్దన్న అన్నారు. ఆయనే మోదీ గిడీ అని మాట్లాడుతున్నారు. రేవంత్ నువ్వు చిన్న మనిషివి బిడ్డా. అధికారం మీ అమ్మ నాన్న ఇచ్చింది కాదు. కేసీఆర్ ను ఓడగొట్టడానికి ప్రజలు ఇచ్చింది. మోదీని విమర్శించిన వారు ఏమైపోయారో చూశాం. నీకు అదే గతిపడుతుంది. మొన్న చిన్న ఎన్నికలు అని కాంగ్రెస్ కు వేశాం,ఇప్పుడు పెద్ద ఎన్నికలు మోడీ కే వేస్తాం అంటున్నారు. ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకోండి.. ఓటు ఉందో లేదో చెక్ చేసుకోండి.. తప్పకుండా ఓటు హక్కు వినియోగించుకొండి. సుస్థిర, సుసంపన్న, శాంతయుత పాలన కావాలంటే మోదీ కి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ వుట్టిన యూపీ లోనే నీకు అడ్రస్ లేక.. వేరే సీట్లో గెలిచారు.కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలుచేస్తే దేనికంటే దానికి రెడీ అని ఛాలెంజ్ చేసిన. అలవికాని హామీలు ఇచ్చారు. మల్కాజిగిరిని నరేంద్రమోదీ గుండెల్లో పెట్టుకున్న నియోజకవర్గం.. ఈ ప్రజల ప్రేమకు ముగ్దులు అయ్యారని నాగార్ కర్నూల్, జగిత్యాలలో చెప్పారు. ఈ ప్రేమతో జీవితం ధైన్యం అయ్యింది అన్నారు. బీజేపీ గెలిచే 400 స్థానాల్లో మల్కాజిగిరి కూడా ఒకటి ఉండబోతుంది అని ఆయన అన్నారు. ప్రజల భాగస్వామ్యంతోనే మల్కాజిగిరి మోదీ రోడ్ షో విజయవంతం అయ్యింది.

# తమది విజన్..జగన్‌ది పాయిజన్

● జగన్ పని దొంగ.. దోపిడీదారుడు ● రాయలసీమ ద్రోహి జగన్ రెడ్డి ● కోనసీమ కంటే మిన్నగా రాయలసీమను తయారుచేస్తాం ● ప్రతి ఊరిని నాశనం చేసిన చరిత్రహీనుడు జగన్ రెడ్డి ● ఈ పొత్తు మాకోసం కాదు.. భావితరాల భవిష్యత్ కోసం ● ఏ మైనార్టీకి అన్యాయం జరగకుండా చూసే బాధ్యత నాది ● సంపద సృష్టించి పేదవారికి పంచాలనేది టీడీపీ ఆశయం ● గోదావరి నీటిని రాయలసీమకు తీసుకొస్తాం ● మూడు ముక్కలాటతో చిరునామా లేకుండా చేసిన వ్యక్తి జగన్ రెడ్డి ● కాటసాని రామిరెడ్డి బనగానపల్లెకు పట్టిన శని ● టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు



నంద్యాల నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి : తమది విజన్..జగన్‌ది పాయిజన్ అని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఆయన పనిదొంగ, దోపిడీదారుడని వ్యాఖ్యానించారు. నంద్యాల జిల్లా బనగానపల్లెలో నిర్వహించిన ప్రజాగళం ప్రచారయాత్రలో చంద్రబాబు మాట్లాడారు. భావితరాల భవిష్యత్తు కోసమే బీజేపీ , జనసేనతో పొత్తు పెట్టుకున్నట్లు చెప్పారు. మొన్నటివరకు పరదాల చాటున జగన్ తిరిగారు. ఇప్పుడు జనాల్లోకి వస్తే వారు పారిపోతున్నారు. వివేకా హత్య కేసులో చెల్లిని జైలుకు పంపాలని చూస్తున్నారు. ఎన్నికల్లో సానుభూతి కోసం గతంలో కోడికత్తి డ్రామా ఆడారు. ఇప్పుడు తాడేపల్లి ప్యాలెస్ నుంచి డబ్బులన్నీ కంటెయినర్‌లో తరలిపోతున్నాయి. మద్యం, ఇసుకలో మెక్కిన డబ్బుతో ఓట్లు కొనాలని అనుకుంటున్నారు. ఎవరో కట్టిన దానికి జగన్ రిబ్బన్ కటింగ్ చేస్తారు. మూడు రాజధానులు చేశానని ఆయన చెబుతున్నారు. కర్నూలు న్యాయ రాజధాని అయిందా? వైసీపీ పాలనలో అన్ని వర్గాలూ నష్టపోయాయి. మహిళలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. జగన్ 102 ప్రాజెక్టులను రద్దు చేశారు. నేను రూ.12 వేల కోట్లు ఖర్చు పెట్టి ప్రాజెక్టులను పరుగెత్తించా. వైసీపీ ప్రభుత్వం ఖర్చుపెట్టింది రూ.2 వేల కోట్లు మాత్రమే. జాబ్ క్యాలెండర్ అంటూ యువతను మోసం చేశారు. నోటిఫికేషన్ ఇవ్వకుండా నిరుద్యోగులను నిలువునా ముంచారు. యువతకు ఉద్యోగాలు ఇచ్చే బాధ్యత నాది. జగన్.. రాయలసీమ ద్రోహి. ఇక్కడి బిడ్డగా చెబుతున్నా నన్ను నమ్మండి. మిమ్మల్ని అన్నివిధాలా పైకి తీసుకొచ్చే బాధ్యత నాది. సంపద సృష్టించి, ఆదాయాన్ని పెంచి మీకు పంచుతా. జగన్ మాదిరిగా రూ.10 ఇచ్చి రూ.100 దోచుకోనన్నారు.

వాలంటీర్ వ్యవస్థను తొలగించను : ఆడబిడ్డ సంక్షేమ నిధి కింద ఒక్కొక్కరికి నెలకు రూ.1500 ఇస్తాం. టీడీపీ హయాంలో 12 డీఎస్సీలు పెడితే జగన్ ఒక్క డీఎస్సీ పెట్టలేదు. ఎంత మందికి ఉద్యోగాలు ఇచ్చారో చెప్పగలరా? తెదేపా కూటమి అధికారంలో వచ్చాక రూ.4 వేల పింఛన్‌కు శ్రీకారం చుడతాం. వాలంటీర్ వ్యవస్థను నేను తొలగించను. వారిలో విద్యావంతులకు రూ.5 వేల కంటే ఎక్కువ ఇచ్చే మార్గం చూపిస్తా. తప్పుడు కేసులు పెట్టిన వాళ్లకు చక్రవడ్డీతో సహా రుణం తీర్చేస్తామని చంద్రబాబు అన్నారు.

కాటసాని రామిరెడ్డి బనగానపల్లెకు పట్టిన శని : కాటసాని రామిరెడ్డి బనగానపల్లెకు పట్టిన శని. మైనింగ్ యజమానులకు లీజు ఇవ్వాలన్నా, రాయల్టీ విషయంలో బెదిరించి డబ్బులు వసూలు చేస్తున్నారు. ఎస్సీలను బినామీలుగా పెట్టుకుని ప్రైవేటు స్థలాలను కబ్జా చేశారు. బ్రహ్మంగారు కాలజ్ఞానం రాసిన రవ్వలకొండను మింగేసిన అనకొండ కాటసాని. సిమెంట్ ఫ్యాక్టరీల నుంచి కమీషన్లు, నాటుసారా వ్యాపారంలో దిట్ట. బనగానపల్లెలో బొలేరో బ్యాచ్ సెటిల్ మెంట్లు, రౌడీ బ్యాచ్. అజాత శత్రువు బీసీ జనార్ధన్ రెడ్డికే కోపం వస్తే విపత్తు జరగబోతోంది. ఈ విపత్తులో వైసీపీ భస్మం అవుతుంది. ఎన్ని సమస్యలు ఉన్నా జనార్ధన్ రెడ్డి ప్రజల కోసం పోరాడుతున్నారు. బనగానపల్లె పట్టణంలో పేదలకు 2 సెంట్లు ఇస్తాం, నాపరాయి పరిశ్రమకు గత టీడీపీ ప్రభుత్వంలో అమలుచేసిన విధానాలు అమలుచేస్తాం. రింగ్ రోడ్డులో రివర్స్ పెట్టారు. టీడీపీ ప్రభుత్వంలో రింగ్ రోడ్డు పనులు పూర్తిచేస్తాం, కోయలకుంట్లలో బైపాస్ రోడ్డు మంజూరుచేస్తాం, బనగానపల్లెలో ఇంజనీరింగ్ కాలేజీ, స్కిల్ డెవలప్ సెంటర్, మైనార్టీ మహిళలకు ఆర్థిక చేయూత కార్యక్రమాలు, ఆటో నగర్ ఏర్పాటుచేస్తాం. బనగానపల్లె, కోయలకుంట్లలో పెండింగ్ లో ఉన్న షాదీఖానాలు పూర్తిచేస్తాం. లైమ్ స్టోన్ ఇష్టారాజ్యంగా తవ్వకుండా చూస్తాం. పరిశ్రమలు తీసుకువచ్చి ఇక్కడ పెట్టేవారికే లీజుకు ఇస్తాం, యువతకు ఉద్యోగాలు ఇస్తాం. ఎండలో కూడా ప్రజలు ఉత్సాహం చూపిస్తున్నారు. ఈ సంఘటనను మర్చిపోలేను. ప్రజల జీవితాలను నాశనం చేసిన వ్యక్తికి తగిన గుణపాఠం చెప్పాలి. సైకో పోవాలి, సైకిల్ రావాలి. టీడీపీ బలపర్చిన ఇద్దరు వ్యక్తులను గెలిపించాలి. వైసీపీని చిత్తుచిత్తుగా ఓడించాలి. రాష్ట్రాన్ని కాపాడుకోవడమే నా ధ్యేయం అని చంద్రబాబు నాయుడు అన్నారు. సైకో పోవాలి– రాష్ట్రం నిలబడాలి : రాష్ట్రంపై 12 లక్షల కోట్ల అప్పు ఉంది. వ్యవస్థలు చిన్నాభిన్నం చేశారు. జనార్ధన్ రెడ్డి లాంటి సౌమ్యుడిపై అక్రమ కేసులు పెట్టారు. అనేక మందిని జైలుకు పంపారు. నాకు కూడా తప్పలేదు. తప్పుడు కేసులు పెట్టిన వారికి చక్రవడ్డీతో సహా తీరుస్తాం. సైకో పోవాలి– రాష్ట్రం నిలబడాలి. అందుకే కలిసొచ్చే పవన్ తో పొత్తు పెట్టుకున్నాం. వ్యతిరేక ఓటు చీలకూడదు. బీజేపీతో కూడా కలిసి కలయిక ఏర్పాటుచేశాం. ఈ పొత్తు మాకోసం కాదు.. భావితరాల భవిష్యత్ కోసం. కేంద్రంలో ఎన్డీయే వస్తుంది. మొదటి ఎన్డీయేలో నేను ఉన్నా. 2014–19 మధ్య ఎన్డీయేలో ఉన్నా. ఏ ఒక్క మైనార్టీకైనా అన్యాయం జరిగిందా అని నేను అడుగుతున్నా. అభివృద్ధి, సంక్షేమం చేశాం. ఉర్దూ రెండో భాషగా చేశా. హజ్ హౌస్ కట్టా. ఫైనాన్స్ కార్పోరేషన్ పెట్టా. రంజాన్ తోఫా, షాదీ ఖానాలు, మసీదులకు నిధులు, మౌజన్, ఇమామ్ లకు గౌరవ వేతనం ఇచ్చాం. ఆడబిడ్డల పెళ్లిళ్లకు నిధులు ఇచ్చాం. విదేశీ విద్య కోసం 15 లక్షల ఆర్థికసాయం చేశాం. మతసామరస్యం కాపాడిన పార్టీ తెలుగుదేశం. ఏ మైనార్టీకి అన్యాయం జరగకుండా చూసే బాధ్యత నాది, మాది. ఏ మతానికి, కులానికి అన్యాయం జరగదు. తెలుగుగడ్డపై పుట్టినవారందరూ తెలుగువారే. కులాలు, మతాలు, ప్రాంతాలకు అతీతంగా సైకోను ఇంటికి పంపించాలన్నారు.

జగన్ రెడ్డి రాయలసీమ ద్రోహి : కియా మన బ్రాండ్, జాకీ పరిశ్రమ పారిపోవడం జగన్ బ్రాండ్. మీ భవిష్యత్ నాది. రాయలసీమను హార్టికల్చర్ హబ్ చేయాలని 90శాతం సబ్సిడీతో డ్రిప్ ఇస్తే జగన్ రద్దు చేశాడు. పది లక్షల ఎకరాలకు డ్రిప్ ఇస్తే రాయలసీమలో రైతులకు మేలు జరుగుతుంది. కోనసీమ కంటే మిన్నగా రాయలసీమను తయారుచేస్తాం. రాయలసీమలో ముచ్చుమర్రి పూర్తిచేశాం. సిద్ధాపురం, పులకుర్తి, గోర్వకల్లు రిజర్వాయర్, పులికనుమ, అవుకు టన్నెల్ పూర్తిచేశాం. రాయలసీమ ఆప్తులు ఎవరు, ద్రోహులు ఎవరు. జగన్ రెడ్డి రాయలసీమ ద్రోహి అని చంద్రబాబు నాయుడు అన్నారు.

ప్రతి ఇంటిని, ప్రతి ఊరిని నాశనం చేసిన చరిత్రహీనుడు జగన్ రెడ్డి : ప్రతి ఇంటిని, ప్రతి ఊరిని నాశనం చేసిన చరిత్రహీనుడు జగన్ రెడ్డి. రద్దులు, గుద్దులు, బొక్కుడు, నొక్కుడు, కూల్చివేతలు, దాడులు, కేసులు తప్ప జగన్ రెడ్డికి ఏమీ తెలియదు. బుగ్గరు నిమిరి, ముద్దులు పెట్టి ఒక్క ఛాన్స్ అన్నావు, తండ్రి లేని బిడ్డన్నావు, చిన్నాన్నను చంపేశావు. చెల్లెల్ని జైలుకు పంపాలని చూస్తున్నారు. దోషులను పక్కనపెట్టుకుని తిరుగుతున్నారు. వారికే సీటు ఇచ్చి వారి ఆత్మను క్షోభపెట్టడం న్యాయమా? ఉమ్మడి కర్నూలుకు జగన్ చేసిందేమీ లేదు. ఎన్నికల ముందు బాబాయి గొడ్డలిపోటు, కోడికత్తి డ్రామా ఆడారు. ఇప్పుడు కంటైనర్ లో అవినీతి డబ్బులు. వంటసామాగ్రి కోసం, ఫర్నిచర్ కోసం అని వైసీపీ నేతలు చెబుతున్నారు. మద్యంలో దొంగిలించిన, ఇసుకలో బొక్కిన డబ్బులు, అడ్డంగా సంపాదించిన డబ్బులను పోలీసుల సహగారంతో కంటైనర్ లో పెట్టి ఓట్లు కొనాలని చూస్తున్నారు. ఫుల్ గా తాగించి మభ్యపెట్టాలని ఆలోచన చేస్తున్నారు. నంద్యాలలో మీటింగ్ పెట్టి 10 కోట్లు ఒక్క బస్సులకే ఖర్చుపెట్టారు. వచ్చిన డ్వాక్రా సంఘాలు ఒక్కరు కూడా బస్సులు దిగలేదు. పోలీసులు బతిమిలాడినా, కాళ్లు పట్టుకున్నా మేం వెళ్లిపోతామని రాష్ట్రం కోసం వీరమహిళలు వెనుతిరిగారు. మనం 7 మీటింగ్ లు పెట్టాం. ఎప్పుడు పెట్టినా యుద్ధానికి సిద్ధమని ప్రజలు చెబుతున్నారు. క్వార్టర్ బాటిల్ చూస్తే గుర్తుకువచ్చేది జగన్ రెడ్డి దోపిడీ. 60 రూపాయలు ఉన్న క్వార్టర్ బాటిల్ రూ.200 అయింది. రూ.140 తాడేపల్లి కొంపకు పోతున్నాయి. జనం రక్తం తాగే జలగ జగన్ రెడ్డి. ప్రజల ఆరోగ్యం పాడుచేశారన్నారు.

## టిడిపి ఫైనల్ లిస్ట్

అమరావతి... ఎట్టకేలకు అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాలకు పోటీ చేసే అభ్యర్థుల ఫైనల్ జాబితాను శుక్రవారం విడుదల చేసింది టీడీపీ. చివరి వరకు పట్టుబట్టిన చీపురుపల్లి నుంచి మాజీ మంత్రి కళా వెంకటరావు, భీమిలి నుంచి గంటా శ్రీనివాసరావులకు చోటు దక్కింది వైసీపీకి రాజీనామా చేసిన మాజీమంత్రి గుమ్మనూరు జయరామ్‌కు గుంతకల్లు నుంచి బరిలోకి దిగుతున్నారు. పాడేరు నుంచి కిల్లు వెంకటరమేష్ నాయుడు, దర్శి నుంచి గొట్టిపాటి లక్ష్మి, రాజంపేట నుంచి సుగవాసి సుబ్రహ్మణ్యం, ఆలూరు నుంచి వీరభద్రగౌడ్ సీటు లభించింది. అనంతపురం అర్బన్ నుంచి దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్ చోటు కల్పించింది. అక్కడ ప్రభాకర్ చౌదరికి నిరాశే ఎదురైంది. అలాగే కదిరి నుంచి కందికుంట వెంకటప్రసాద్ బరిలో ఉండనున్నారు. ఇక పార్లమెంట్ అభ్యర్థుల విషయానికొస్తే.. విజయనగరం నుంచి కలిశెట్టి అప్పలనాయుడు, ఒంగోలు నుంచి మాగుంట శ్రీనివాసులురెడ్డి, అనంతపురం నుంచి అంబికా లక్ష్మీనారాయణ, కడప నుంచి భూపేశ్‌రెడ్డిలకు సీట్లు దక్కాయి.

## రాజకీయం అంటే ప్రజలకు సేవ చేయడమని ఎన్టీఆర్ నిరూపించారు



అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : రాజకీయం అంటే అధికారం అనుభవించడం కాదు. ప్రజలకు సేవచేయడమని ఎన్టీఆర్ నిరూపించారని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు కొనియాడారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కార్యకర్తలు, నేతలకు ఎక్స్(ట్విటర్) వేదికగా శుభాకాంక్షలు తెలిపారు. కందుకూరి వీరేశలింగం, గురజాడ అప్పారావు, పొట్టి శ్రీరాములు, అంబేద్కర్, జ్యోతిబా ఫులే వంటి మహనీయుల స్ఫూర్తితో 1982లో ఇదే రోజున ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని ప్రకటించారని గుర్తుచేశారు. బడుగు, బలహీన వర్గాల ప్రజలు కేవలం ఓటర్లుగా మిగిలిపోకుండా రాజకీయాలను శాసించే స్థాయికి వెళ్లాలనే ఉద్దేశంతో పార్టీ, ప్రభుత్వంలో కీలక బాధ్యతలు ఇచ్చారని తెలిపారు. నాటి నుంచి నేటి వరకు ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా తెదేపా కృషి చేస్తోందని పేర్కొన్నారు. ఇక ముందూ ఇదే అంకితభావంతో బంగారు భవిష్యత్తు కోసం కృషి చేస్తామని చంద్రబాబు తెలిపారు.

## తెలుగు ప్రజల ఆత్మగౌరవం కోసం పుట్టింది తెలుగుదేశం



తెలుగు ప్రజ్ఞ ఆత్మగౌర్వం కోసం వుట్టింది తెలుగుదేశమని ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ అన్నారు. ఈ మేరకు ఎక్స్ (ట్విటర్) వేదికగా పోస్టు చేశారు. అణ్గారిన్ వ్రాల్కు అండ్గా నిలిచింది వృవు జెండా అని పేర్కొన్నారు. స్మాజ్మే దేవాల్యం.. ప్రజ్లే దేవుళ్లు అన్న ఎన్టీఆర్ ఆశ్య సాధ్న కోసం శ్రమిస్తున్నట్లు తెలిపారు. కదిరిలో ఆవిర్భావ వేడుకల్లో పాల్గొన్న చంద్రబాబు : ప్రజాగళం యాత్రలో భాగంగా జిల్లాల పర్యటనలో ఉన్న చంద్రబాబు శ్రీ సత్యసాయి జిల్లా కదిరిలో నిర్వహించిన టీడీపీ ఆవిర్భావ వేడుకల్లో పాల్గొన్నారు. ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి కార్యకర్తలు, నేతలకు తినిపించారు. ఉండవల్లిలో టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ విగ్రహానికి ఆయన కుమార్తె, చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ, తెలుగు యువత రాష్ట్ర నాయకులు రవినాయుడు, జస్వంత్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# మంచి చేసిన మీ ప్రభుత్వానికి రాఖీ కట్టండి

● ఎమ్మిగనూరు సభలో జగన్ పిలుపు ! ● రూ.3వేల పెన్షన్ ఇస్తున్న రాష్ట్రం.. దేశంలో ఏపీ ఒక్కటే ● మోసాలను, కుట్రలను వీటన్నింటిని ఎదుర్కొంటున్నాం ● మే 13న కురుక్షేత్ర యుద్ధం జరుగబోతోంది ● జెండాలు జతకట్టిన వారిని ఓడించేందుకు మీరంతా సిద్ధంకావాలి



ఎమ్మిగనూరు : మంచి చేసిన మీ ప్రభుత్వానికి రాఖీ కట్టాలని వైసీపీ అధినేత జగన్ ఎమ్మిగనూరు సభలో జగన్ పిలుపునిచ్చారు. పేదల సొంతింటి కలను నెరవేర్చాం. మహిళల రక్షణ కోసం దిశ యాప్ తీసుకొచ్చాం. ప్రతి నెలా ఒకటో తేదీన రూ.3వేల పెన్షన్ ఇస్తున్నాం. రూ.3వేల పెన్షన్ ఇస్తున్న రాష్ట్రం.. దేశంలో ఏపీ ఒక్కటే. రూ.2 లక్షల 70 వేల కోట్లు పేదల ఖాతాల్లో వేశామని గుర్తు చేశారు. ఇంత మంచిచేసిన మీ ప్రభుత్వానికి రాఖీ కట్టండని కోరుతున్నానన్నారు. ఎమ్మిగనూరు మేమంతా సిద్ధం సభలో సీఎం జగన్ ప్రసంగించారు. మే 13న కురుక్షేత్ర యుద్ధం జరుగబోతుంది. పేదలకు, పెత్తందారులకు మధ్య యుద్ధం జరగబోతుంది. ఈ పొత్తులను, జిత్తులను, ఈ మోసాలను, కుట్రలను వీటన్నింటిని ఎదుర్కొంటూ పేదల భవిష్యత్‌కు అండగా నిలిచేందుకు తాను సిద్ధంగా ఉన్నానన్నారు. సిద్ధమంటూ లేచే ప్రతి చేయి, ప్రతి గుండె ఐదేళ్లుగా మంచి జరిగిందని చెబుతున్నాయన్నారు. మా ప్రభుత్వ బడులు బాగుపడ్డాయని ప్రతి గుండె చెబుతోందన్నారు. జెండాలు జతకట్టిన వారిని ఓడించేందుకు మీరంతా సిద్ధమా అని పిలువునిచ్చారు. విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చామని.. కార్పొరేట్ స్కూళ్లకు ధీటుగా ప్రభుత్వ బడులను తీర్చిదిద్దామన్నారు. రభుత్వ స్కూళ్లలో ఇంగ్లీష్ మీడియాన్ని తీసుకొచ్చాం. అమ్మ ఒడి, విద్యాదీవెన ద్వారా పిల్లలను ప్రోత్సహిస్తున్నాం. పిల్లల చదువు గురించి గతంలో ఏ పాలకులు పట్టించుకోలేదు. పేదరికం నుంచి బయటపడాలంటే పిల్లలు చదువుకోవాలి. విద్యారంగాన్ని విస్మరించిన టీడీపీకి ఓటు వేస్తారా అని ప్రశ్నించారు. ధనికులకు అందే చదువునే పేదలకు కూడా అందిస్తున్నామన్నారు. మహిళల కోసం గత ప్రభుత్వం ఒక్క పథకం కూడా తీసుకురాలేదు. కూటమి పేరుతో కుట్రలు చేస్తున్నారు. ఎన్ని కుట్రలు చేసినా మళ్లీ మనమే గెలవబోతున్నామని ధీమా వ్యక్తం చేశారు. ఇంగ్లీష్ మీడియం వద్దని అడ్డుకున్నవారికి బుద్ధి చెప్పాలని పిలువునిచ్చారు. పేదలకు ఇళ్ల స్థలాలు ఇస్తుంటే అడ్డుకున్నవారికి .. ఎస్సీలను అవమానించినవారికి రాజకీయ భవిష్యత్ లేకుండా చేయాలన్నారు. బీసీల తోకలు కత్తిరిస్తామన్నవారికి తోకలు కత్తిరించాలన్నారు. మైనార్టీల మనోభావాలను దెబ్బతీస్తున్నవారికి బుద్ధి చెప్పాలని పిలువిచ్చారు. ఇప్పుడు కూడా దత్తపుత్రుడిని, ఢిల్లీ నుంచి మోదీని తెచ్చుకున్నాడు. చంద్రబాబు పేరు చెప్తే వెన్నుపోట్లు.. మోసాలే గుర్తుకొస్తాయన్నారు. మళ్లీ మోసం చేసేందుకు బాబు రంగురంగుల మేనిఫెస్టోతో వస్తున్నారని ఆరోపించారు. 2014లో చంద్రబాబు ఇచ్చిన హామీల్లో ఒక్కటీ నెరవేర్చలేదు. ఆడబిడ్డ వుడితే రూ.25వేలు డిపాజిట్ చేస్తానన్నాడు.. చేశాడా?. ఇంటికో ఉద్యోగం అన్నాడు.. ఇచ్చాడా? అని జగన్ ప్రశ్నించారు. ఉద్యోగం ఇవ్వకపోతే నిరుద్యోగ భృతి అన్నాడు.. ఇచ్చాడా?. అర్హులకు మూడు సెంట్లు స్థలం ఇస్తానన్నాడు ఇచ్చాడా?. ప్రతి నగరంలో హైటెక్ సిటీ నిర్మిస్తానన్నాడు.. నిర్మించాడా?. ఇంత మోసం చేసిన బాబు మళ్లీ సూపర్ సిక్స్ అంటూ వస్తున్నాడు. ఇలాంటి మోసగాళ్ల నుంచి రాష్ట్రాన్ని కాపాడుకోవాలని పిలువునిచ్చారు.

## వైసీపీ పాలనలో అవినీతిపరులపై చర్యలు లేవు



గుంటూరు, సూర్య ప్రధాన ప్రతినిధి : వైసీపీ పాలనలో ఒక్క రూపాయి అవినీతి జరగలేదు. అద్భుతమైన పాలన అందించాం. సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాం. ఇందుకోసం బటన్ నొక్కానని ముఖ్యమంత్రి జగన్ రెడ్డి చెప్పడం అవాస్తవం, సత్య దూరమని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ అన్నారు. తన పాలనలో అవినీతి లేదని సీఎం సెల్ఫ్ సర్టిఫికెట్ ఇచ్చుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. వైసీపీ పాలనలో సామాన్యుడు ఎలా నగిలిపోయాడో... అవినీతి ఎంతలా తాండవం చేసిందో చిన్న పిల్లాడిని అడిగినా చెబుతారని అన్నారు. ఈ ముఖ్యమంత్రి 14400 అనే నంబర్ కి ఫోన్ చేసి అవినీతిపై ఫిర్యాదు చేయండి అని చెప్పారు... ఆ నంబర్ కి వచ్చిన ఫిర్యాదులూ గత నాలుగేళ్లలో 8,03,612.. ఇందులో మంత్రులు, వారి పేషీలపై 2,16,803 ఫిర్యాదులు వచ్చిన మాట వాస్తవం అని వెల్లడించారు. అలాగే అధికార పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలపై 4,39,679 ఫిర్యాదులు వెళ్ళాయన్నారు. వైసీపీ పాలనలో ఒక్క రూపాయి కూడా అవినీతి జరగలేదని సెల్ఫ్ సర్టిఫికెట్ ఇచ్చుకున్న ముఖ్యమంత్రి గారు ఏమి సమాధానం చెబుతారని ప్రశ్నించారు. ఆయన, ఆయన క్యాబినెట్ మంత్రులు, శాసనసభ్యుల అవినీతిపై పత్రికలు వుంఖాను వుంఖాలుగా కథనాలు ప్రచురించిన మాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు. శుక్రవారం మంగళగిరిలోని కేంద్ర కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాదెండ్ల మనోహర్ గారు మాట్లాడుతూ వైసీపీ పాలనలో అవినీతికి తావులేదు. ఇప్పటి వరకు ఇటువంటి పాలన రాష్ట్రంలో ఎవరు చేయలేదని వైసీపీ నాయకులు, ప్రభుత్వ సలహాదారులు పదే పదే చెబుతున్నారు. ప్రతిపక్ష పార్టీగా జనసేన పార్టీ కొన్ని ప్రభుత్వ శాఖల్లో జరిగిన అవినీతిని ఆధారాలతో సహా బయటపెట్టాం. విద్యాశాఖలో జరిగిన అవినీతి, పాల వెల్లువలో అవినీతి, ఆర్థిక శాఖలో దారిమళ్లిన రూ. 91 వేల కోట్లు గురించి, జగనన్న కాలనీల పేరుతో కొన్న స్థలాల్లో జరిగిన అవినీతి గురించి గణాంకాలతో సహా ప్రజల ముందు పెట్టాం. ప్రభుత్వం తన పని తీరు మార్చుకుంటుంది... ముఖ్యమంత్రి ఆలోచన విధానంలో మార్పు వస్తుంది.. అంతిమంగా ప్రజలకు మేలు జరుగుతుందని మా ప్రయత్నం మేము చేస్తే ప్రభుత్వం మాత్రం పని తీరు మార్చుకోకుండా మాపై దాడులు, వ్యక్తిగత విమర్శలకు మాత్రమే పరిమితమైంది.

లక్షల్లో ఫిర్యాదులు వస్తే ఏం చర్యలు తీసుకున్నారు : ప్రభుత్వ శాఖల్లో ఎవరైనా అవినీతికి పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటాం. ఏ ప్రభుత్వ అధికారి అయినా లంచాల పేరుతో ప్రజలను ఇబ్బంది పెడితే 14400 ఫోన్ నెంబర్ కు ఫిర్యాదు చేయండి. తక్షణమే దానిపై చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి హోదాలో జగన్ స్వయంగా చెప్పారు. ఈ నాలుగేళ్లలో 14400 ఫోన్ నెంబర్ కు 8,03,612 ఫిర్యాదులు వచ్చాయి. తమ ప్రభుత్వంలో రూపాయి కూడా అవినీతి జరగలేదని చెబుతున్న ఈ ముఖ్యమంత్రి ఇన్ని లక్షల ఫిర్యాదులు వెల్లువెత్తితే తీసుకున్న చర్యలు శూన్యం. అవినీతి నిరోధక శాఖ అధికారులు ప్రతి ఏడాది ప్రెస్ మీట్ పెట్టి ఈ ఏడాది ఇన్ని ఫిర్యాదులు వచ్చాయి.. ఇంతమందిని సస్పెండ్ చేశాం. ఫలానా చర్యలు తీసుకున్నాం అని వెల్లడిస్తారు. ఈ ఐదేళ్లలో ఏసీబీ అధికారులు ప్రెస్ మీట్ పెట్టిన పాపాన పోలేదు. తాహసీల్దార్, రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో చిన్న చిన్న అధికారుల అవినీతిపై చర్యలు తీసుకునే ఏసీబీ అధికారులు... మంత్రులు, శాసనసభ్యులపై వచ్చిన ఫిర్యాదులపై ఎందుకు చర్యలు తీసుకోలేదు...? ఎవరి ఒత్తిడి మేరకు చర్యలు తీసుకోలేదో ప్రజలకు వివరించాలి. అధికారుల రివ్యూ మీటింగ్ లో ఏసీబీ డీజీ ఎవరు అని ముఖ్యమంత్రి అడిగారంటే... పరిపాలనపై ఆయనకు ఎంత శ్రద్ధ ఉందో అర్థం చేసుకోవచ్చు.

# తాడేపల్లి ప్యాలెస్ బద్దలు కొట్టేందుకు ప్రజలు సిద్ధం

● వైసీపీ పాలనను అంతమొందించడమే లక్ష్యం ● బాబాయిని చంపిన వ్యక్తికి ఎంపీ టికెట్ ● అనేక ప్యాలెస్‌లు కట్టుకున్న జగన్ పేద వాడా? పెత్తందారా? ● నెల్లూరు జిల్లా కావలిలో నిర్వహించిన ప్రజాగళం సభలో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు



కావలి నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి : రాష్ట్రంలో ప్రజాస్వామ్యం లేదు. ఎవరికీ రక్షణ లేదని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అన్నారు. నెల్లూరు జిల్లా కావలిలో నిర్వహించిన ప్రజాగళం సభలో ఆయన ప్రసంగించారు. బాబాయిని చంపిన వారికి ఎంపీ సీటు ఇచ్చారు. న్యాయం చేయాలని కోరిన చెల్లెలుపైనే కేసులు పెట్టి వేధిస్తున్నారు. జగన్‌కు ప్రజాస్వామ్యంపై నమ్మకం లేదు. చట్టాలపై గౌరవం లేదు. ఎన్టీఆర్ టీడీపీ ప్రారంభించిన గొప్ప రోజు ఇది. ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన అందించిన రోజు. జగన్ లాంటి వ్యక్తి సీఎం అవుతారని నేనెప్పుడూ ఊహించలేదు. రాష్ట్రానికి వచ్చే పరిశ్రమలను తరిమికొట్టారు. వైసీపీ నేతలు ప్రజల ఆస్తులు కబ్జా చేస్తున్నారు. ఎదురు తిరిగిన వారిపై కేసులు పెట్టి జైల్లో పెడుతున్నారు. వారి వేధింపులు తట్టుకోలేక పలువురు ఆత్మహత్య చేసుకున్నారు. దళారి వ్యవస్థకు బీజాలు వేసిన వ్యక్తి జగన్. వైసీపీ నేతలు వస్తుంటే జనం పారిపోతున్నారు. కృష్ణపట్నం పోర్టు ఏమైందో ప్రజలు చూశారు. అధికార అహంకారంతో అన్నా క్యాంటీన్లు రద్దు చేశారు. ఎవరు పేద వారో, ఎవరు పెత్తందారో ప్రజలు తెలుసుకోవాలి. దేశంలోనే అత్యంత ధనిక ముఖ్యమంత్రి జగన్. ఎక్కువ మంది పేదలు ఉన్న రాష్ట్రం ఏపీ. విలాసవంతమైన భవనాలు కట్టుకోవడంలో ఆయనే నంబర్ వన్. అనేక ప్యాలెస్‌లు కట్టుకున్న జగన్ పేద వాడా? పెత్తందారా? ఐదేళ్లుగా టిడ్కో ఇళ్లు ఇవ్వకుండా వేధించారు. ఇప్పుడున్న ఇంటి కాలనీలన్నీ ఉంటాయి. ఇళ్ల నిర్మాణం పూర్తి చేస్తాం. పిల్లలు, యువత భవిష్యత్తుకు గ్యారంటీ నాది. నేనేం చేశానని జగన్ అడుగుతున్నారు. చరిత్ర చూడాలి. నేను సీఎంగా ఉన్నప్పుడు 9 సార్లు డీఎస్సీ వేశాం. పేద పిల్లలు ఉన్నత విద్య చదువుకునేలా ఫీజు రీయింబర్స్ మెంట్ ఇచ్చి ప్రోత్సహించామని వివరించారు.

వైసీపీ పాలనను అంతమొందించడమే లక్ష్యం : చేసిన పాపాలు ఊరికే పోవని సైకో జగన్ ను చిత్తుచిత్తుగా ఓడించే రోజులు దగ్గర పడ్డాయని చంద్రబాబు జోస్యం చెప్పారు. టీడీపీ ఆవిర్భవించి సుపరిపాలన అందించిన ఈ రోజు ప్రజల ముందుకు వచ్చి మాట్లాడుతున్నందుకు ఎంతో సంతోషంగా ఉందని చెప్పారు. ఎన్టీఆర్ ఆశీస్సులు ఎప్పుడూ తమపైనే ఉంటాయని, 42 సంవత్సరాల్లో జాతీయ స్థాయిలో తెలుగు జాతికి గుర్తింపు తీసుకువచ్చామని చంద్రబాబు వివరించారు. ప్రజల్ని చైతన్య వంతుల్ని చేయడానికే ప్రజాగళం యాత్రలు చేపట్టినట్లు స్పష్టం చేశారు. దుర్మార్గుడి పాలనలో 10 రూపాయలు ఇచ్చి 100 రూపాయలు లాగేస్తున్నారని చంద్రబాబు ఫైర్ అయ్యారు. నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెంచేశారన్నారు. చెత్త మీద కూడా పన్ను వేసిన చెత్త ముఖ్యమంత్రి జగన్ అని మండిపడ్డారు. జాబు కావాలంటే బాబు రావాలని చెప్పారు. కూలీలకు ఉపాధి దొరకడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగులకూ జీతాలు రావడం లేదని, ఇచ్ఛాపురం నుంచి మంత్రాలయం వరకు జగన్ ను ఇంటికి పంపేందుకు ప్రజలు సిద్ధమయ్యారని ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యతిరేక తుపాను తాకిడికి ఫ్యాన్ కొట్టుకుపోతుందన్నారు. తన జీవితంలో ఎంతో మంది ముఖ్యమంత్రులను చూశానని కానీ జగన్ లాంటి ముఖ్యమంత్రి వస్తాడని ఊహించలేదని చంద్రబాబు వివరించారు.

తెలిసిందంతా దోపిడీ చేసి దోచుకోవడమే : రాష్ట్రంలో పరిస్థితి చూస్తుంటే గుండె తరుక్కుపోతోంది. జగన్ కు ప్రజాస్వామ్యం, వ్యవస్థలపై నమ్మకం లేదు. చట్టాలపై గౌరవం లేదు. తెలిసిందంతా దోపిడీ చేసి దోచుకోవడమే. పేటీఎం బ్యాచ్ ను తయారు చేసి జనం మీదకు వదులుతున్నారు. జగన్ ను ఎదిరించి మాట్లాడితే వాళ్లను సర్వనాశనం చేసేందుకు కంకణం కట్టుకున్నాడు. కేసు పెట్టి జైలులో వేస్తారు. చంపేందుకూ ప్రయత్నిస్తారు. రాష్ట్రంలో స్వేచ్ఛగా బతికే పరిస్థితి లేదు. సొంత బాబాయిని చంపిన వ్యక్తికి ఎంపీ సీటు ఇచ్చారు. తన నాన్నను చంపిన వారిపై కేసులు పెట్టాలని సొంత చెల్లెలు అడిగితే ఆమె పైనే కేసులు పెట్టి వేధిస్తున్నారు. జగన్ ప్రభుత్వాన్ని చిత్తుచిత్తుగా ఓడించి ఆయనను రాజకీయాల్లో లేకుండా చేస్తేనే అందరూ బాగు పడతారు.

# రంజిత్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీకి ద్రోహం చేసి కాంగ్రెస్‌లో చేరారు : భారాస వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : రంజిత్ రెడ్డి బిఆర్ ఎస్ పార్టీకి ద్రోహం చేసి కాంగ్రెస్ లో చేరారు అని భారస వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. శుక్రవారం హైదరాబాద్ లోని తెలంగాణ భవన్ లో చేవెల్ల పార్లమెంట్ నియోజకవర్గ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడుతూ, కేకే, కడియం లాంటి నాయకులు పార్టీ కష్ట కాలంలో ఉన్న సమయంలో వదిలిపెట్టి వెళ్తున్నారు.వెళ్లేటప్పుడు కొన్ని రాళ్లు వేసి వెళ్తారు ..వాళ్ళు చేస్తున్న విమర్శలపైన వాళ్ళ విజ్ఞతకే వదిలేస్తున్నా అన్ని కాలమే అన్నిటికీ సమాధానం చెబుతుందని కేటీఆర్ వ్యాఖ్యానించారు. నేడు నాయకులు పార్టీని వదిలేసినాపార్టీ శ్రేణుల కోసం నేను స్వయంగా పనిచేస్తానని కేటీఆర్ బరోసా ఇచ్చారు.ఇన్ని రోజులు పార్టీ కోసం ,నాయకుల కోసం పనిచేసిన కార్యకర్తల కోసం నేను స్వయంగా వస్తా..రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపించుకుంటానని ఆయన హామీ ఇచ్చారు. 2014లో విశ్వేశ్వర్ రెడ్డిని రాజకీయాల్లో కి తీసుకువచ్చి ఎంపీని చేసినం, 2019లో రంజిత్ రెడ్డి ని ఎంపి చేసినం ఆయన మాదిరి పార్టీని వదిలి కాంగ్రెస్ లో చేరితే..చేవెళ్ల ప్రజల చైతన్యం తో ఓటమి తప్పదు అని స్పష్టం చేశారు. కెసిఆర్ కూతురు అరెస్ట్ అయిన రోజు నవ్వుకుంటూ కాంగ్రెస్లోకి పోయిన రంజిత్ రెడ్డి ,పట్నం మహేందర్ రెడ్డిల పైన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పగ తీసుకోవాల్సిన అవసరం ఉన్నది అని తెలిపారు. వారు ఇద్దరు మళ్ళీ వచ్చి కేసీఆర్ కాళ్లు పట్టుకున్న పార్టీలోకి రానీయం అని ప్రకటించారు. మల్కాజిగిరిలో పోటీ చేయాలని సీఎం కే విసిరిన సవాలు రేవంత్ రెడ్డి స్పందించలేదు, ఆయన సొంత సిట్టింగ్ ఎంపి స్థానంలోనే పోటీకి వెనకంజ వేసిన రేవంత్ రెడ్డి రాష్ట్రంలో ఉన్న పార్లమెంట్ సీట్లను గెలిపిస్తామని అడ్డగోలుగా మాట్లాడుతు న్నాడని ఆరోపించారు.రేవంత్ రెడ్డి లీకువీరుడుగా మారిండు ,ఎన్నికల హామీలపై ప్రజలు ప్రశ్నించకుండా ఉండేందుకే ఈ డ్రామాలు ఆడుతున్నాడు. రైతులకు రుణమాఫీ, 4000 పింఛన్లు,2500 మహిళలకు, అందరికీ ఉచిత కరెంటు ఇలాంటి అన్ని హామీలు తుంగలో తొక్కిన్రు, ఆరు గ్యారంటీలు పోయినవి, ఆరు గారడీలు మిగిలినవి అని విమర్శించారు. రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే రెండు లక్షల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇయ్యాలి, 5ఏండ్లు ప్రభుత్వంలో ఉండు..నీ 420 హామీలు నేరవేర్చు నీకు నల్లగొండ ,ఖమ్మం నాయకులే మానవ బాంబులైతరు అని హితవు పలికారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ బిజెపి బీ–టీమ్ అన్నారు. రేవంత్ రెడ్డి ..రాహుల్ రెడ్డికోసం పనిచేస్తున్నారా?లేదా మోడీ కోసమా చెప్పాలి అని ప్రశ్నించారు. దేశంలో కాంగ్రెస్ పార్టీకి 40 సీట్ల కన్నా ఎక్కువ వచ్చే పరిస్థితి లేదు బిజెపిని ఆపేందుకు బలమైన స్థానిక నేతలే అని గుర్తుంచుకోవాలి, కాంగ్రెస్ కి ఓటు వేస్తే, అది బిజెపికి లాభం అవుతుంది, పార్టీ కష్ట కాలంలో ఉన్నప్పుడు పార్టీకి అండగా ఉండేందుకు ముందుకు వచ్చిన గొప్ప నాయకుడు కాసాని జ్ఞానేశ్వర్ అని కొనియాడారు. బడుగు బలహీన వర్గాల కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన నాయకుడు కాసాని జ్ఞానేశ్వర్ అన్నారు.



# కేటీఆర్ వ్యాఖ్యలకు మంత్రి కోమటి రెడ్డి కౌంటర్

తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః ఫోన్ ట్యాపింగ్ పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యలకు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కౌంటర్ ఇచ్చారు. నేడు ఆయన కాసేవు మీడియాతో చిట్‌చాట్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ జరిగిందని కేటీఆరే ఒప్పుకున్నారన్నారు. ఇద్దరి ముగ్గురి ట్యాపింగ్‌పై వ్యాఖ్యలను సుమోటోగా తీసుకొని కేసు బుక్ చేయాలన్నారు. ఫోన్ ట్యాపింగ్ పై కేసు ప్రూవ్ అయితే కేటీఆర్‌కు పదేళ్ల జైలు శిక్ష పడుతుందన్నారు. సినిమా వాళ్ళ ఫోన్స్ కూడా ట్యాపింగ్ చేశారని తెలిసిందన్నారు. కాశీం రజ్వీ కంటే గొప్పోళ్లు కేసీఆర్ వద్ద ఫోన్ ట్యాపింగ్ చేసిన వాళ్లని కోమటిరెడ్డి అన్నారు. త్వరలో సినిమా థియేటర్ల పై రైడ్స్ జరుగుతాయని కోమటిరెడ్డి తెలిపారు. ఇష్టం వచ్చినట్లు సినిమా హాల్లో రేట్లు పెంచి వసూలు చేస్తున్నారన్నారు. మా డిపార్ట్మెంట్ టీంలు సినిమా హాళ్లపై నిఘా ఉంచాయన్నారు. తేడా వస్తే థియేటర్లను సీజ్ చేస్తామన్నారు. సినిమా ప్రమోషన్లకు, క్లాపింగ్‌లకు తాను రానని ఇండ్రస్టీలో ఉన్న వారికీ చెప్పానన్నారు. ఎక్కువ బడ్జెట్ పేరుతో సినిమాలు తీసి టికెట్ రేట్లు పెంచాలి అంటే కష్టమన్నారు. దీని వల్ల చిన్న సినిమాను నమ్ముకున్న వాళ్లకు తీరని నష్టం జరుగుతోందన్నారు. సినిమా వాళ్ళ ఫోన్ ట్యాపింగ్ అంశంలో తనకు ఇప్పటి వరకూ ఎలాంటి ఫిర్యాదులూ రాలేదన్నారు.

అలాగే ఎమ్మెల్యే దానం నాగేందర్ విషయంపై కూడా మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి స్పందించారు. ఎమ్మెల్యేగా రాజీనామా చేయకుండా ఎంపీకి పోటీ కష్టమేనని భావిస్తున్నట్లు తెలిపారు.

ఒక పార్టీలో ఎమ్మెల్యేగా గెలిచి... ఇంకో పార్టీలో ఎంపీగా పోటీ అంటే లీగల్ సమస్యలు వస్తాయని అభిప్రాయపడుతున్నట్లు పేర్కొన్నారు. కొత్త వాళ్ళకు టికెట్ ఇవ్వడం అంటే గెలిచే వాళ్లకు ఇస్తున్నారని తెలిపారు. అలాగని అది పాత వాళ్లకు అన్యాయం కాదన్నారు. వారికి తామంతా ఉన్నామన్నారు.

హైదరాబాద్ లాంటి వీక్ ఉన్న స్థానాల్లో గెలిచే వాళ్ళకే టికెట్లు ఇస్తున్నారని కోమటిరెడ్డి తెలిపారు.

# జనం ముంగిటకు ఏఐసిసి గ్యారంటీలు



- వంద రోజుల పాలనకు పాజిటివ్ స్పందన
- కష్టపడ్డోళ్లకు పదవులు పక్కా
- ఏప్రిల్ 6న తుక్కుగూడ సభ
- ముఖ్యమంత్రి, పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి

తెలంగాణ బ్యూరో ప్రతినిధిహైదరాబాద్: పార్టీలో కష్టపడినవారికి సముచిత స్థానం కల్పిస్తున్నాం అని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఇప్పటికే కొందరికి నామినేటెడ్ పదవులు ఇచ్చామని,గతంలో ఎన్నడూ లేని విధంగా ఇంటికే పదవులు ఇస్తున్నట్టు సమాచారం ఇచ్చామన్నారు. శుక్రవారం గాంధీభవన్ లో జరిగిన పి .ఈ .సి సమావేశంలో ఆయన ప్రసంగించారు. అన్ని అనుబంధ సంఘాల చైర్మన్ లకు పదవులు ఇచ్చామని,వాజ్యసభ సభ్యులు, ఎమ్మెల్సీలు, సలహాదారులు, నామినేటెడ్ పోస్టులలో పదవులు పొందిన వారిని అభినందిస్తూ తీర్మానం చేశామన్నారు. ఏప్రిల్ 6న సాయంత్రం తుక్కుగూడలోని రాజీవ్ గాంధీ ప్రాంగణంలో జనజాతర సభ ఉందని, ఏఐసీసీ మ్యానిఫెస్టోలో ఉన్న 5 న్యాయ్ గ్యారంటీల ప్రచారాన్ని విస్తృఎతం చేస్తూ కేంద్రంలో తెలంగాణ కు సంబందించిన పెండింగ్ పనులపై మ్యానిఫెస్టోలో చేర్చాలన్నారు. శ్రీధర్ బాబు గారి నేతృఎత్వంలో మ్యానిఫెస్టో కమిటీ కి ఏమైనా సలహాలు ఉంటే ఇవ్వాలి.

అసెంబ్లీ, పార్లమెంట్ నియోజకవర్గ ఇంఛార్జీలను నియమించి ప్రచార కార్యక్రమాలను చేపట్టాలి. దేశంలో తెలంగాణ మోడల్ పాలన బాగుందని మన జాతీయ నాయకత్వం మనకు కితాబు ఇవ్వడం మనకు గర్వకారణం. రాష్ట్రంలో మెజారిటీ సీట్లు గెలిపించాలి . ప్రజల్లో మంచి స్పందన ఉంది. మనకు మంచి ఫలితాలు వస్తాయి అని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజల్లో వంద రోజుల పాలన పట్ల సానుకూల స్పందన ఉందన్నారు. ప్రజల్లో ఫీల్ గుడ్ ఫ్యాక్టర్ ఉందనీ , మనం దేశంలోనే మంచి ఫలితాలు అందించాలన్నారు. వంద రోజుల పాలన పట్ల ప్రజల్లో ఉన్న స్పందన ను ప్రచారంలో వాడుకోవాలన్నారు. రైతు బంధు ఇవ్వలేదని తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. 64 లక్షల 75 వేల మంది రైతులకు 92 శాతం మంది రైతులకు 5 వేల 500 కోట్ల రూపాయలు రైతు బంధు పంపిణీ చేయడం జరిగిందన్నారు. టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ వంద రోజుల పాలనకు ప్రజల్లో మంచి స్పందన సానుకూలంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, మంత్రులకు, ఎమ్మెల్యేలకు, ఎమ్మెల్సీలకు అందరికి అభినందనలు అని ఆయన పేర్కొన్నారు.

## ప్రచారం బూత్ లెవల్‌కు తీసుకు వెళ్లాలి

### ఏఐసీసీ ఇంచార్జ్ దీపాదాస్ మున్షీ



తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః తెలంగాణలో ప్రచార కార్యక్రమాలు బూత్ లెవెల్ వరకు వెళ్ళాలని ఏఐసీసీ ఇంచార్జ్ దీపాదాస్ మున్షి పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. ఈ మేరకు శుక్రవారం గాంధీభవన్‌లో ఆమె మీడియాతో మాట్లాడారు. ప్రతి రోజు ప్రచార అంశాలపై సోషల్ మీడియాలో చర్చ జరిగేలా ప్రణాళిక ఏర్పాటు చేయాలి. తుక్కుగుడా లో 6వ తేదీన జరగబోయే సభ లో ప్రచార కార్యక్రమాలలో ఏఐసీసీ మ్యానిఫెస్టో ప్రకటించడం జరుగుతుందన్నారు. ఏఐసీసీ పాంచ్ న్యాయ్ పేరుతో ప్రచార కార్యక్రమాలు ఏర్పాటు చేస్తుంది. పాంచ్ న్యాయ్ అంశాలను తెలుగులో అనువదించి కింది స్థాయి వరకు ప్రచారం చేయాలి. ఏఐసీసీ ఇచ్చే ప్రతి ప్రచార కార్యక్రమాలను ఇక్కడ క్షేత్ర స్థాయి వెళ్లేలా ప్రచారం చేయాలి. స్థానికంగా ఉండే సమస్యలను అక్కడే పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలి. ఎన్నికలు ఇంకా కొన్ని రోజులు ఉన్నందున ప్రతి రోజు క్రియాశీలకంగా పని చేయాలి. సోషల్ మీడియా ను విస్తృతంగా ఉపయోగించుకోవాలి. కాంగ్రెస్ పాలనలో చేసిన ప్రజా పాలన పనులను, మోడీ, కేసీఆర్ చేసిన ప్రజా వ్యతిరేక పనులను ప్రజల్లోకి తీస్కెళ్లాలని దీపాదాస్ మున్షి సూచించారు.

# హామీల అమలు మరిచి ఓట్లు ఎలా అడుగుతారు?

- రాష్ట్రంలో రాహుల్ గాంధీ ట్యాక్స్
- కోట్లలో వసూళ్లు చేసి ఢిల్లీకి పంపుతున్నరు
- రైతులకు రుణమాఫీ కాలే.. పేదలకు రేషన్ కార్డులు రాలే
- బీఆర్ఎస్ నేతలు కబ్జాలు చేశారని ఆరోపిస్తూనే.. పార్టీలో చేర్చుకుంటున్నారు
- రాష్ట్రంలో కరువు ముంచుకొస్తున్నా.. కాంగ్రెస్ సర్కారుకు పట్టడం లేదు
- రాష్ట్రంలో దొంగలు పోయి గజ దొంగలు అధికారంలోకి వచ్చారు
- మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్ స్థానాల్లో బీజేపీ గెలుపు ఖాయం
- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కామెంట్స్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఇవి దేశ భవిష్యత్ కోసం జరుగుతున్న ఎన్నికలని, రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని కేంద్ర మంత్రి, బీజేపీ స్టేట్ చీఫ్ జి.కిషన్ రెడ్డి అన్నారు. ఇచ్చిన గ్యారంటీలు, మేనిఫెస్టోలో చెప్పిన హామీలను ఎలా నెరవేర్చాలో కాంగ్రెస్కు అర్థం కావడం లేదని విమర్శించారు. ఈ మేరకు శుక్రవారం మహబూబ్ నగర్ లో నిర్వహించిన, షాద్ నగర్ లో ఏర్పాటు చేసిన బీజేపీ ముఖ్యనాయకుల సమావేశంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రుణమాఫీ హామీ నెరవేర్చడంలో కాంగ్రెస్ సర్కారుకు దశ దిశ లేదు. నిరుద్యోగ భృఎతి, రేషన్ కార్డులపై ఎలాంటి క్లారిటీ లేదు. మహిళలకు రూ.2500 ఇచ్చే అంశం గాల్లో దీపంలా తయారైంది. ప్రతి విద్యార్థి రూ.5 లక్షల గ్యారంటీ అన్నారు. దానికీ అతీ గతి లేదు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత బీఆర్ఎస్ బాటలనే నడుస్తున్నది. గతంలో కేసీఆర్ కుటుంబం.. ఇప్పుడు రాహుల్ గాంధీ కుటుంబం తెలంగాణను శాసిస్తుంది. రాహుల్ గాంధీ టాక్సీ పేరుతో కాంగ్రెస్ నాయకులు దోపిడీకి పాల్పడుతున్నారు. హైదరాబాద్ లో రియల్టర్లు, బిల్డర్లను, వ్యాపారులను రాహుల్ గాంధీ ట్యాక్స్ కోసం వేధిస్తున్నారుఅని కిషన్ రెడ్డి మండిపడ్డారు.

బీఆర్ఎస్ నేతలపై చర్యలేవి?

బీఆర్ఎస్ నేతలు కబ్జాలకు, దోపిడీకి పాల్పడ్డారని గతంలో కాంగ్రెస్ నాయకులు ప్రచారం చేశారని, ఇప్పుడు మాత్రం వారిని కాంగ్రెస్ పార్టీలో చేర్చుకుంటున్నారని కిషన్ రెడ్డి విమర్శించారు. రేవంత్ రెడ్డి మాటలన్నీ ఉత్త మాటలే అని స్పష్టమైంది. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏ ప్రాజెక్టు కూడా విచారణ జరగడం లేదు. రేవంత్ రెడ్డి అధికారంలో రాకముందు బీఆర్ఎస్ అవినీతిపై సీబీఐ విచారణ కోరారు. ఇప్పుడు దాన్ని పట్టించుకోవడం లేదు. కాంగ్రెస్ పార్టీలో చేరాలని సీఎం రేవంత్ రెడ్డి.. ఇతర పార్టీల ఎమ్మెల్యేలను బెదిరిస్తున్నారు. రాష్ట్రంలో కరువు ముంచుకొస్తుంది. అయినా కాంగ్రెస్ సర్కారుకు పట్టడం లేదు. హైదరాబాద్ సహా తెలంగాణ అంతటా తాగునీటి ఎద్దడి ఏర్పడింది. విద్యుత్ కోతలు ఉంటున్నాయి. ఈ రోజు తెలంగాణ పరిస్థితి పెనం మీద నుంచి పొయ్యిలో పడ్డట్లు అయింది. దొంగలు పోయి గజ దొంగలు అధికారంలోకి వచ్చారు. కేసీఆర్ ను దించాలనే ప్రజలు కాంగ్రెస్కు ఓటేశారు. అంతే గానీ కాంగ్రెస్పై ప్రేమతో కాదు. ప్రతి ఎకరం మీద ఎరువులపై రూ.19 వేలు కేంద్రం సబ్సిడీ ఇస్తున్నది. ధాన్యం కొనుగోలు కోసం రూ. 26 వేల కోట్లు కేంద్ర ప్రభుత్వం కేటాయించింది. వెంటనే ధాన్యం కొనుగోలు కేంద్రాలను రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించాలి. హమాలీల కూలీ నుంచి ట్రాన్స్పోర్ట్ ఖర్చు వరకు అన్ని మోదీ ప్రభుత్వమే భరిస్తున్నదిఅని కిషన్ రెడ్డి తెలిపారు.

మోదీని గెలిపిస్తారు

మరోసారి దేశానికి ప్రధాని కావాలని దేశ ప్రజలు నిర్ణయించుకున్నారని, తెలంగాణ ప్రజలు కూడా అటు కాంగ్రెస్ ను, ఇటు బీఆర్ఎస్ ను నమ్మే పరిస్థితి లేదని బీజేపీకే ఓటు వేస్తారని కిషన్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల తర్వాత దేశంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలహీనపడుతుంది. కర్నాటకలో 90 శాతం ఎంపీ స్థానాలు బీజేపీ గెలుస్తుంది. బీఆర్ఎస్ బాటలోనే కాంగ్రెస్ నడుస్తోంది. కాంగ్రెస్ పార్టీలో చేరాలని సీఎం రేవంత్ రెడ్డి ఇతర పార్టీల ఎమ్మెల్యేలను బెదిరిస్తున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు విచారణ కోల్డ్ స్టోరేజ్ కే పరిమితమైంది. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు. గత కాంగ్రెస్ పాలనలో రూ.12 లక్షల కోట్ల అవినీతి జరిగింది. తెలంగాణలో వచ్చే ఎన్నికల్లో బీజేపీ డబుల్ డిజిట్ సీట్లు గెలుస్తుంది. మా పాలన నాలుగు ప్రధాన అంశాలపై సాగుతుంది. మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్ లోక్ సభ స్థానాల్లో బీజేపీ గెలువు ఖాయంఅని కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

కాంగ్రెస్, మోదీ పాలన చూడండి

షాద్ నగర్ లో నిర్వహించిన సమావేశంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. నరేంద్ర మోదీ తొమ్మిదిన్నరేళ్ల పాలన.. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి కాంగ్రెస్ పాలన ఎలా ఉందో ఒక్కసారి బేరీజు వేసుకోవాలని అన్నారు. శాంతి భద్రతలు, అవినీతి, సంక్షేమం, జాతీయ రహదారులు, పెట్టుబడులు, రక్షణ రంగం బలోపేతం ఇలా అన్ని విషయాల్లో మోదీ పాలనను కాంగ్రెస్ పాలనతో పోల్చి చూసి ఓటు వేయాలని కోరారు. నాడు పాకిస్తాన్.. భారతదేశంలో ఉగ్ర దాడులు, దొంగ నోట్ల చెలామణి ఎలా చేసిందో చూశాం. నాటి కాంగ్రెస్ పాలనలో పాకిస్తాన్ దేశ సమగ్రత, సమైక్యతను దెబ్బ తీయాలని చూసింది. దేశంలో అనేక నగరాలలో ఉగ్రవాద దాడులకు పాల్పడింది. మోదీ ప్రధాని అయిన తర్వాత పాకిస్తాన్ తొక కత్తిరించారు. ఉగ్రవాదాన్ని ఉక్కుపాదంతో అణచివేశారు. ఇప్పుడు పాకిస్తాన్ దీనస్థితిలోకి వెళ్లింది.

## కాంగ్రెస్ నేతలు మా ఇంటికి వచ్చి ఆహ్వానించారు

### ఒకటి రెండు రోజుల్లో నిర్ణయం వెల్లడిస్తా : కడియం శ్రీహరి



తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః కాంగ్రెస్ నేతలు ఇంటికి వచ్చి తనను పార్టీలోకి ఆహ్వానించారని, ఒకటి రెండు రోజుల్లో నిర్ణయం వెల్లడిస్తానని స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. ఆయన శుక్రవారం హైదరాబాద్‌లో మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ... కాంగ్రెస్ నేతలు తనను కలిశారని చెప్పారు. తెలంగాణలో పార్టీని బలోపేతం చేయాలని వారు కోరినట్లు చెప్పారు. తన శ్రేయోభిలాషులతో మాట్లాడి నిర్ణయం తీసుకుంటానని స్పష్టం చేశారు. వివిధ కారణాల వల్ల బీఆర్ఎస్ పార్టీ రోజురోజుకూ బలహీనపడుతోందన్నారు. కడియం శ్రీహరి ఇంటికి శుక్రవారం మధ్యాహ్నం పలువురు కాంగ్రెస్ నేతలు వెళ్లారు. ఆయనను కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఆయన ఇంటికి కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జ్ దీపాదాస్ మున్షీ, రోహిత్ చౌదరి, విష్ణునాథ్, మల్లు రవి, సంపత్ కుమార్, రోహిన్ రెడ్డి తదితరులు వెళ్లారు. కాంగ్రెస్ పార్టీలో చేరే అంశంపై వారు చర్చించారు.

## భువనగిరిలో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం



తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః భువనగిరిలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని ఆ పార్టీ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి తెలిపారు. భువనగిరి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా అవకాశం కల్పించినటువంటి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి,ఉత్తంకుమార్ రెడ్డి తో పాటు పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గ ఎమ్మెల్యేలు ముఖ్యంగా రాజగోపాల్ రెడ్డి, వేముల వీరేశం ,మల్ రెడ్డి రంగారెడ్డి ,కుంభం అనిల్ కుమార్ రెడ్డి ,బీర్ల ఐలయ్య ,మందుల సామెల్ , మరియు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి తదితర నేతల అందరి ఆశీర్వాదంతోనే భువనగిరి కాంగ్రెస్ అభ్యర్థిగా అవకాశం కల్పించారని తెలిపారు. ఈ సందర్భంగా భువనగిరి పార్లమెంట్ ప్రజానీకానికి నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు నా విజ్ఞప్తి చేశారు. నేడు మన ముఖ్య నాయకుల ఆశీర్వాదం తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అనంతరం పెద్ద అంబర్పేట్ నారాయణ జూనియర్ కాలేజ్ పక్కన మన కార్యాలయం తీసుకోవడం జరిగింది మీరందరూ అక్కడికి వచ్చినచో అందరిని కలుస్తాను అందరితో మళ్లీ ఫోన్లో మాట్లాడుతానని తెలియజేశారు.

# కాంగ్రెస్ వల్లే ప్రత్యేక రాష్ట్రం

- తెలంగాణ పునర్నిర్మాణం కోసమే బీఆర్ఎస్‌లోకి
- కాంగ్రెస్‌లో బీఆర్ఎస్‌ను విలీనం చేస్తానని మాట తప్పిన కేసీఆర్
- నేడు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నా..రాజ్యసభ పదవికి రాజీనామా చేస్తా
- రాజ్యసభ సభ్యులు కే కేశవరావు



తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః కాంగ్రెస్ వల్లనే తెలంగాణ వచ్చిందని రాజ్యసభ ఎంపీ కే. కేశవరావు అన్నారు. తెలంగాణ పునర్నిర్మాణం చేయాలన్న మాజీ సీఎం కేసీఆర్ స్లోగన్‌తోనే ఇన్నాళ్లు బీఆర్ఎస్‌లో ఉన్నానని చెప్పారు. శుక్రవారం నాడు తన నివాసంలో కేశవరావు మీడియాతో మాట్లాడుతూ... 85ఏళ్లున్న తాను55 ఏళ్లు కాంగ్రెస్‌లో పని చేశానని అన్నారు. సీడబ్ల్యూసీ మెంబర్‌గా, నాలుగు రాష్ట్రాల ఇన్‌చార్జిగా కాంగ్రెస్ తనకు చాలాప్రాధాన్యం ఇచ్చిందని చెప్పారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కాంగ్రెస్ కొంత ఆలస్యం చేయడం వల్ల ఆ పార్టీతో తనకు కొంత తేడా వచ్చిందని చెప్పారు. తెలంగాణ గురించి కేసీఆర్ ఆలోచించక ముందే తాము ఆలోచించామని అన్నారు. తన కొడుకు విప్లవ కుమార్ కోరిక మేరకు ఆనాడు టీఆర్ఎస్‌లో చేరినట్లు చెప్పారు. చాలా బాధతో తాను ఆనాడు కాంగ్రెస్ నుంచి బయటకు వచ్చానని అన్నారు. పాటలు, ధర్నాల వల్లనో తెలంగాణ రాలేదన్నారు. పార్లమెంట్‌లో ఫైట్ చేయడం వల్ల తెలంగాణ వచ్చిందన్నారు. బీఆర్ఎస్ ఓటమికి కేసీఆర్ కారణం తెలుసుకోని.. పార్టీని సరి చేసుకోవాలని చెప్పారు. ఆయన కుటుంబం పార్టీని నడుపుతుందన్న మెసేజ్ ప్రజల్లోకి బలంగా వెళ్లడంతో అసెంబ్లీ ఎన్నికల్లో గులాబీ పార్టీని దెబ్బతీసిందని చెప్పారు. యువకులను ముందు పెట్టి బీఆర్ఎస్ పార్టీని నడిపించాలని చెప్పారు. 13ఏళ్ల తీర్థయాత్ర తర్వాత తాను తిరిగి సొంత ఇంటికి చేరుకునే సమయం వచ్చిందని వివరించారు. తన కూతురు నేడు (శనివారం) కాంగ్రెస్‌లో చేరుతున్నారని చెప్పారు. రాజకీయ అవకాశవాదంతో తాను పార్టీ మారట్లేదన్నారు. తెలంగాణ ఇస్తే టీఆర్ఎస్‌ను కాంగ్రెస్‌లో విలీనం చేస్తానని కేసీఆర్ ఆ నాడు చెప్పారని.. కానీ మాటమీద ఎందుకు నిలబడలేదని ప్రశ్నించారు. విలీనం చేయకపోవడం కూడా పార్టీ మారాలన్న నిర్ణయానికి ఓ కారణమని చెప్పారు. ప్రస్తుతం ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉందని హెచ్చరించారు. కేసీఆర్‌ను కూడా ఇండియా కూటమిలో చేరమని సలహా ఇచ్చానని తెలిపారు. బీఆర్ఎస్ విషయంలో తాను తప్పు చేస్తే మన్నించాలని కోరారు. తాను రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేస్తానని.. మళ్లీ ఎన్నికలొచ్చిన తర్వాత కాంగ్రెస్ నుంచి పోటీ చేయమంటే చేస్తానని కేశవరావు తెలిపారు.

## డి.ఆర్.టి బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా జికె దేశ్ పాండే ఎన్నిక

### హెూరాహెూరీగా సాగిన డెబిట్ రికవెరి ట్రిబ్యునల్ బార్ అసోసియేషన్ ఎన్నికలు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: హైదరాబాద్ త్రివేణి కాంప్లెక్స్లో డెబిట్ రికవెరి ట్రిబ్యునల్ (డిఆర్టి) బార్ అసోసియన్ ఎన్నికలు హోరాహోరీగా జరిగిగాయి. బార్ అసోసియేషన్ అధ్యక్ష పదవికి సీనియర్ న్యాయవాది జి.కె. దేశ్పాండే, మరో న్యాయవాది బి. సంజయ్ కుమార్ పోటీ పడ్డారు. ఎన్నికలు అధికారుల పర్యవేక్షణలో ఈ ఎన్నికలు ఉదయం 11 గంటలనుంచి సాయంత్రం 5 గంటల వరకు జరిగాయి. అనంతరం 5.30 గంటలకు ఓట్ల లెక్కింపు నిర్వహించారు. కౌంటింగ్లో జికె దేశ్పాండేకి 24 ఓట్లు రాగా, బి సంజయ్ కుమార్కు 23 ఓట్లు వచ్చాయి. హోరాహోరీగా సాగిన కౌంటింగ్లో 1 ఓటు మెజారిటీతో జికె దేశ్పాండే విజయం సాధించారు. అలాగే వైస్ ప్రెసిడెంట్గా ఎన్ వి సుబ్బరాజు , జి పూర్ణిమ పోటీ పడ్డారు. వీరిలో ఎన్ వి సుబ్బరాజు 25 ఓట్లు సాధించి వైస్ ప్రెసిడెంట్గా విజయం సాధించారు. అలాగే జాయింట్ సెక్రెటరిగా కె. కల్యాణ్ చక్రవర్తి, ట్రెజరర్గా అదిరన్ కిరణ్ రాజ్, లైబ్రేరియన్గా టి రణ్ధీర్ సింగ్, ఎగ్జిక్యూటీవ్ మెంబర్ (మేల్) గా ఎ. నరేష్, జె. నరేంద్ర కుమార్, శ్రవణ్ కుమార్ రాగి గెలుపొందారు. ఈ ఎన్నికలలో జనరల్ సెక్రటరీగా డి. రాఘవులు, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రెటరీగా సిహెచ్ కిషోర్, ఎగ్జిక్యూటీవ్ మెంబర్ (ఫిమేల్)గా జి పుష్కల, పి రాజేశ్వరి లు ఏక్రగ్రీవంగా ఎన్నికకావడం విశేషం.

# కాంగ్రెస్ 6 గ్యారంటీలు పోయి.. ఆరు గారడీలు వచ్చాయి

- దేశంలో కాంగ్రెస్ పార్టీకి 40 ఎంపీ సీట్లు వచ్చే పరిస్థితి లేదు
- కాంగ్రెస్‌కు ఓటు వేస్తే..బీజేపీకి మేలు చేసినట్లే
- దమ్మంటే..ఫోన్ ట్యాపింగ్‌పై విచారణ జరిపించాలి
- వెన్నుపోటుదారులతో ఎప్పటికైనా ప్రమాదమే
- ఎంపీ రంజిత్ రెడ్డి, పట్నం మహేందర్ రెడ్డి ఆస్కార్ నటులు
- పార్టీ మారిన నేతలకు గుణపాఠం తప్పదు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్



తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః కొంతమంది నేతలు సొంత ప్రయోజనాల కోసం పార్టీలు మారుతూ ప్రజలను మోసం చేస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. బీఆర్ఎస్ కష్టకాలంలో ఉన్నప్పుడు కీలక నేతలు అంతా పార్టీ వీడి వెళ్తున్నారని ధ్వజమెత్తారు. శుక్రవారం నాడు తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ... పట్నం మహేందర్‌రెడ్డిని మంత్రిగా చేస్తే అందరికీ సహకరిస్తారని గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో అనుకున్నామని చెప్పారు. అయితే సునీత, మహేందర్‌రెడ్డి పార్టీకి వెన్నుపోటు పొడిచి తమ అభ్యర్థుల ఓటమికి కారకులయ్యారని మండిపడ్డారు. ఎంపీ రంజిత్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి చేవెళ్ల సమావేశంలో తనకంటే కాంగ్రెస్‌ను ఎక్కువగా తిట్టారన్నారు. వారిద్దరూ ఆస్కార్ నటుల కంటే ఎక్కువగా నటించారని కేటీఆర్ ఎద్దేవా చేశారు. ఆ నేతలు అన్ని మంచి మాటలు చెప్పారని... ఎమ్మెల్సీ కవిత అరెస్ట్ అయిన తర్వాత వీరు పార్టీ మారడానికి ప్లాన్ చేశారని మండిపడ్డారు. పార్టీ మారిన నేతలకు తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. పరిశ్రమలు తనవల్లే వచ్చాయని రంజిత్‌రెడ్డి చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. మహేందర్‌రెడ్డి, రంజిత్‌రెడ్డి మళ్లీ వచ్చి కేసీఆర్ కాళ్లు పట్టుకొన్నా పార్టీలోకి తీసుకునే ప్రసక్తే లేదని చెప్పారు.

తాము కష్టకాలంలో ఉన్నప్పుడు కేశవరావు, కడియం శ్రీహరి మెల్లగా పార్టీ నుంచి జారుకుంటున్నారని విరుచుకుపడ్డారు. బీఆర్ఎస్‌లో పదవులు అనుభవించి పార్టీ నుంచి పోయే నేతలు రెండు రాళ్లు తమపై వేసి పోతారని మండిపడ్డారు. పెద్దలు వారి విజ్ఞతకే వదిలేస్తున్నానని.. కాలమే ఆ నేతలకు సమాధానం చెబుతుందని అన్నారు. జీవితం మొత్తం బీసీలకు సేవ చేసిన కాసాని జ్ఞానేశ్వర్‌ను చేవెళ్లలో భారీ మెజార్టీతో గెలిపించాలని కేటీఆర్ కోరారు. సీఎం రేవంత్‌రెడ్డి సిట్టింగ్ సీటు గెలవలేరు.. కానీ కేసీఆర్‌ను వంద అడుగుల లోతున పాతుతారట అని దెప్పిపొడిచారు. రేవంత్ మాటలు, భాష రోత పుట్టించేలా ఉన్నాయన్నారు. తాను ముఖ్యమంత్రిని అని రేవంత్‌రెడ్డికే నమ్మకం లేదన్నట్లుందన్నారు. ఆయన ప్రతిపక్ష నేతలా మాట్లాడుతున్నారన్నారు. ఫోన్ ట్యాపింగ్ అని లీకులు ఇస్తున్నారని.. దమ్ముంటే విచారణ చేసి తప్పు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కేటీఆర్ సవాల్ విసిరారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అడగొద్దని రోజుకొక కొత్త అంశంపై లీకులు ఇస్తున్నారన్నారు. కాంగ్రెస్ 6 గ్యారంటీలు పోయాయని.. ఇప్పుడు ఆరు గారడీలు వచ్చాయన్నారు. కాంగ్రెస్‌కు ఓటు వేసిన వాళ్లు ఇప్పుడు బాధపడే పరిస్థితి వచ్చిందని చెప్పారు. రాష్ట్రంలో ఏ వర్గం వారు కూడా సంతోషంగా లేరన్నారు. తుక్కుగూడ కాంగ్రెస్ సమావేశానికి కర్నాటక నుంచి కూడా జనాలను తెచ్చుకుంటున్నారని ఎద్దేవా చేశారు. ఏప్రిల్ 13వ తేదీన చేవెళ్లలో నిర్వహించే కేసీఆర్ సభను కాంగ్రెస్ సభ కంటే ధీటుగా విజయవంతం చేద్దామని కేటీఆర్ పిలుపునిచ్చారు. రైతుల నుంచే నిప్పు రగిలిద్దామని.. ఉద్యమం ఉధృతం చేద్దామని తెలిపారు. ప్రభుత్వ వైఫల్యం వల్లే రైతులు, ఆటో డ్రైవర్లు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రేవంత్ ఎవరి కోసం పనిచేస్తున్నారని ప్రశ్నించారు. లోక్‌సభ ఎన్నికల తర్వాత 30 మంది ఎమ్మెల్యేలతో బీజేపీలోకి పోయే మొదటి వ్యక్తి రేవంత్‌రెడ్డినేనని కేటీఆర్ చెప్పారు. దేశంలో కాంగ్రెస్‌కు పార్లమెంట్ ఎన్నికల్లో 40 ఎంపీ సీట్లు మించి వచ్చే పరిస్థితి లేదని చెప్పారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీతో ఊడు కాలదని.. పీరు లేవదన్నారు. మైనార్టీలు కాంగ్రెస్‌కు ఓటు వేస్తే... బీజేపీకు మేలు చేసినట్లేనని చెప్పారు. లోక్‌సభ ఎన్నికల్లో ఆరుగురు బీసీలకు కేసీఆర్ అవకాశం కల్పించారని తెలిపారు. తెలంగాణ కోసం కొట్లాడే ఏకైక నాయకుడు కేసీఆర్‌ను బలోపేతం చేసుకోవాలని కేటీఆర్ అన్నారు


**కార్యాలయ చిరునామా మార్పు కొరకు ప్రకటన**

**GRIHUM HOUSING FINANCE LIMITED**
GRIHUM HOUSING FINANCE Apna Ghar. Apni Pehchan.
(గతంలో పూనవల్ల హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్)
CIN : U65922PN2004PLC208751
నమోదిత కార్యాలయం: 602, 6వ అంతస్తు, జీరో వన్ ఐటి పార్క్, సర్వే నెం. 79/1, ఘోర్‌పాడి ముంధ్వా రోడ్, పూనె - 411 036, మహారాష్ట్ర. Website : www.grihumhousing.com
Tel : 020 67808091

గుంటూరు (ఆంధ్రప్రదేశ్)లోని బ్రాంచ్ ఇక్కడ క్రింద ఇవ్వబడిన ప్రస్తుత చిరునామా నుండి మార్చబడుతుందని మా కస్టమర్(లు), పాలసీ హోల్డర్(లు) మరియు పెద్ద మొత్తంలో ప్రజలకు తెలియజేయడం జరిగింది. ఏదైనా కరస్పాండెన్స్ కోసం ప్రస్తుత చిరునామా ఈ నోటీసు తేదీ నుండి 90 రోజుల పాటు అందుబాటులో ఉంటుంది.

| పాత ఆఫీస్ చిరునామా | క్రొత్త చిరునామా |
|---|---|
| 2వ అంతస్తు, "సత్యవాణి హైట్స్", 12/1 అరండల్‌పేట్, డోర్ నెం. 31-12-1020, గుంటూరు-522002, ఆంధ్రప్రదేశ్ | 1వ అంతస్తు, డోర్ నెం.6-10-27, 10/1, అరండల్‌పేట్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ - 522002, |

ఈ శాఖలో ఏవైనా సందేహాలు లేదా పరిష్కరించని సమస్యలు ఉన్న ఎవరైనా (లు) పైన పేర్కొన్న కొత్త చిరునామాలో మమ్మల్ని సంప్రదించవచ్చు లేదా +91-1800-266-3204 (టోల్ ఫ్రీ)లో మమ్మల్ని సంప్రదించవచ్చు లేదా customercare@grihumhousing.comలో ఇ-మెయిల్ చేయవచ్చు.

సూర్య
హైదరాబాద్
శనివారం
30 మార్చి 2024



# సంపాదకీయం

editpage@suryaa.com

## యువభారతానికి వృత్తి నైపుణ్యాలే కొండంత అండ !

“నైపుణ్యాలను సరైన ధరకు అమ్ముకోవాలేకాని, ఆత్మను అంతరాత్మను ఎన్నటికీ అమ్ము కోరాదని” నాటి అమెరికా అధ్యక్షులు అబ్రహమ్ లింకన్ పేర్కొనడం మనకు తెలుసు. దీనిని మనందరం గుర్తుంచుకోవాలి. జీవితానికి గుర్తింపునిచ్చేది విజ్ఞాన వివేకా లయితే, జీతానికి మూలం ఉద్యోగ సాధన నైపుణ్యాలు అవుతాయి. ఉద్యోగం సాధించిన పిదప వేతన ప్యాకేజీ విషయం చర్చకు వస్తుంది. శాస్త్రసాంకేతిక ప్రతిభతో పాటు జీవన నైపుణ్యాలు అలవర్చుకోవటం ముఖ్యమైన అంశంగా తోస్తుంది.

ఈ అంశాల్లో మన పరిజ్ఞానము, ప్రతిభను బట్టి మాత్రమే వార్షిక వేతనముతో పాటు ఉద్యోగ హోదా ఆధారపడి ఉంటాయి. నైపుణ్య సంపద గల వారి వెంట ధనం, గౌరవం, హోదా వస్తాయి. అత్యున్నత నైపుణ్యాలు ప్రదర్శించే వారికి కోరుకున్న వేత నాన్ని ఇచ్చేందుకు సంస్థలు సంకోసించవు. వేతనాన్ని యాచించక, శాసించి పొందే స్థితి ఉండాలని నేటి యువత భావించాలి. మన వేతనాన్ని మనమే డిమాండ్ చేసి పోందేందుకు మనం అలవర్చుకున్న పలు ఆకర్షణీయ నైపుణ్యాలు దోహదపడతాయి.

విద్యార్హతలు ఉన్నప్పటికీ ఉద్యోగ సాధనకు గట్టి పోటీ ఉంటుందని మనకు తెలుసు. వ్యక్తిగత, శాస్త్రసాంకేతిక నైపుణ్యాలు మాత్రమే ఉద్యోగంలో ఎంపికకు, ఎదుగుదలకు ఉపయోగపడతాయి. నిరంతరం నైపుణ్యాలను సానబెట్టుకుంటూ ముందుకు సాగాలి. గెలవాలనే ప్రగాఢ వాంఛలోంచి విజయ ప్రస్థానం ప్రారంభమవుతుంది. మనం ఎంచుకున్న రంగంలో అగ్రస్థానంలోకి దూసుకుపోయే మార్గాలను అన్వేషించుకుంటూ అడుగులు ముందుకు వేయాలి. ప్రతిరోజు కొత్తదనాన్ని కోరుకోవాలి. నేటి ప్రయత్నం విఫలమయినా, అది రేపటి గెలుపుకు పునాది అవుతుందని గుర్తుంచుకోవాలి. వైఫల్యం లోంచి కసి జనించి, నిరాశ దూరం కావాలి. నైపుణ్యాల్లో నిష్ణాతులయిన వారందరిలో ఆత్మవిశ్వాస నిధి కనిపిస్తుంది. ప్రతి అడుగు, మాట, చేతలో ఆత్మవిశ్వాసం ఉట్టి పడుతుంది. విజేతలందరిలో అంతర్గత, బాహ్య లక్షణాలు విలక్షణంగా ఉంటాయి. ఆత్మ సంతృప్తి, సఫలీకృత భావం, అర్థవంత భావన, మనశ్శాంతి, ఆనందం, భద్రత, ఆత్మ విశ్వాసం లాంటివి అంతర్గత గుర్తింపులు అవుతాయి. వేతన సవరణ, ప్రశంస, ప్రత్యేక గుర్తింపు, ప్రతిష్ట, ఆశావహ జీవన విధానం లాంటివి బాహ్య లక్షణాలుగా వ్యక్తమవుతాయి.

వృత్తి ఉద్యోగాల్లో రాణించటానికి *90%* నమ్మకమైన విధి నిర్వహణ, *10%* సంభాషణా చతురత ఉపయోగపడతాయి. ఉద్యోగంలో రాణించటానికి పని పట్ల అంకిత భావం, లక్ష్యంపై గురి, అవసర నైపుణ్యాలు, మానవీయ సంబంధాలు, తెలుసుకో వాలనే తపన, గౌరవాన్ని ఇచ్చి పుచ్చుకోవటం, నమ్మకాన్ని చూరగొవడం, సమస్యకు పరిష్కారం వెతకటం, ప్రతిబంధకాలను అధిగమించింటం, ప్రేరణాత్మకంగా ఉండటం, వ్యతిరేక భావాలను గౌరవించి ఒప్పించటం, వైఫల్యాల నుండి పాఠాలు నేర్చుకోవటం, సాంకేతిక మార్పులకు అనుగుణంగా ఎదగటం, తరాల మధ్య అంతరాన్ని గమనించటం, మన దృక్పథమే మన విజయాన్ని నిర్ణయిస్తుందని నమ్మటం లాంటి అంశాలు దోహదపడతాయి.

ఒక చిన్న సంఘటనను గమనిద్దాం. ఇద్దరు యువకులను పిలిచిన యజమాని వారికి కొన్ని పుస్తకాలను ఇస్తూ ఒక గ్రామంలో అమ్మమని పంపిస్తాడు. మ్మెదటి యువకుడు గ్రామాన్ని కలియ తిరిగి గ్రామస్థులందరూ నిరక్షరాస్యులని గమనిస్తాడు. వెంటనే తన యజమానికి ఫోన్ చేసి ఈ గ్రామస్థులు నిరక్షరాస్యులని, పుస్తకాలమ్మటం అసాధ్యమంటాడు. రెండవ యువకుడు ఈ గ్రామాన్ని సందర్శించి ఆనందంతో యజమానికి ఫోన్ చేసి ఈ గ్రామంలో పుస్తకాలకు రాబోయే రోజుల్లో మంచి మార్కెట్ ఉంటుందని అంటాడు. గ్రామస్థులందరినీ అక్షరాస్యులను చేస్తూ, చదువుకోవాలనే వాంఛను రగిలించుట ద్వారా పుస్తకాలను విక్రయించవచ్చని అంటాడు. ఒకే సందర్భానికి ఇద్దరి స్పందన విభిన్నంగా ఉంది. మనం రెండవ వ్యక్తిలా ఆలోచించటం అలవర్చుకోవాలి.

గెలుపు, ఓటమిలను నిర్ణయించే అంశాలుగా మానసిక దృఢత్వం కలిగిన దృక్పథం, లక్ష్య ఛేదనలో స్పష్టతతో పాటు ప్రగాఢ ఆశయ సాధనా వాంఛ, కలల్ని సాకారం చేసుకునే ప్రయత్నాలు పేర్కొనబడినవి. ప్రతి వ్యక్తిలో అనంతశక్తి దాగి ఉంది. మనం అనుకున్నది సాధించగలం. తమ సామర్థ్యాన్ని గుర్తించి కార్యసాధనకు ఉపక్రమించాలి. విజయకాంక్ష ఉన్న వారికి గెలుపుదారి స్పష్టంగా ఉంటుంది. మన సాహచర్యము ఆశావహులతో ఉండేలా చూసుకోవాలి. సానుకూల ఆలోచనలు కలిగిన వారు సగం విజయం సాధించినట్లే. గెలుపోటములతో సానుకూల దృక్పథం సమీప సంబంధాన్ని కలిగి ఉంటుంది. సానుకూల ఆలోచనలతో దినచర్యను ప్రారంభించాలి. విజేతలుగా నిలిచేందుకు కావలసిన అలవాట్లు చేసుకోవాలి. క్రమశిక్షణతో ప్రయత్నించని వారు ఓటమితో చతికిల పడతారు. విజేతల మార్గాలను వెక్కిరించే వారు పరాజితులే అవుతారు. పరాజితుల విమర్శలను లెక్కచేయక ముందుకు సాగేవారే విజేతలు అవు తారు. విజేతలు వేకువజామున నిద్ర లేచి విజయానికి బాటలు వేసుకుంటారు. పరాజితులు సూర్యోదయం అనంతరం నిద్ర లేచి బద్ధకానికి బానిసలవుతారు.

ఒలంపిక్ పతక విజేతల వెనక రెండు దశాబ్దాల కఠోర శ్రమ దాగి ఉంటుంది. వంద మీటర్ల పరుగు పందెంలో ఒక్క క్షణమే గెలుపోటములను నిర్ణయిస్తుంది. ఒక్క అడుగు ముందు వేయటానికి ఇరవయ్యేళ్ల అభ్యాసం దోహదపడుతుందని మరువ రాదు. ఏ పనిని ఎప్పుడు, ఎందుకు, ఎలా చేయాలో తెలిసి క్రమశిక్షణతో శ్రమించే జీవన విధానాన్ని అలవర్చుకోవాలి. మంచి పేరు దశాబ్దాల క్రమశిక్షణ పుణ్యంగా జనిస్తుంది. చెడు పేరు క్షణాల్లో దావానంలా వ్యాపిస్తుంది.

నైపుణ్యాలు నేర్చుకోవటం ఈత నేర్చుకోవటం లాంటిది. నైపుణ్యాలను తెలుసుకుంటూనే ప్రయోగాత్మక అనుభవాన్ని పొందాలి. ఎలా చేయాలో నేర్పేద ప్రతిభ. ఎందుకు చేయాలో సూచించేది ప్రేరణ అవుతుంది. ఎంత బాగా చేయాలో తెలిపేది దృక్పథం అనబడుతుంది. విసుగును దరిరానివ్వక నవ్వుతూ పోరాడి గెలుచుటే ఉత్తమ వ్యక్తిత్వం. వైఫల్యాలను దాటుతూ విజయతీరాలు చేరుటలో జీవన విలువలు, ఆశావహ దృక్పథం, ప్రగాఢ వాంఛ, గమ్యంపై స్పష్టతలు దోహదపడతాయని గమనించాలి. శ్రమ పడకుండా ఫలితాన్ని ఆశించరాదు. ప్రతి ప్రయత్నానికి ఒక ఫలితము ఉంటుంది. ఆశించిన ఫలితమే విజయం అవుతుంది. జయాపజయాల మధ్య సన్నని గీత ఉంటుంది. మనలోని నైపుణ్యాలే ఆ గీతను దాటించి గెలుపుకు దారుల్ని వేస్తాయి. పెట్టుబడి లేని వ్యాపారం లేదు. నడవకుండా దూరం తగ్గదు. విత్తనాన్ని నాటకుండా పంట రాదు. శ్రమ లేకుండా విజయం రాదు. ఆశయానికి, విజ్ఞానానికి నైపుణ్యాలు తోడైతేనే అద్భుత ఫలితాలు వస్తాయి. పట్టుదల లేని నైపుణ్యం నిరర్థకం. నైపుణ్యాలు లేని పట్టుదల వృథా ప్రయాసే కదా.

విజయాన్ని స్వంతం చేసుకొనుటలో వృత్తి పట్ల మక్కువ, నైతికతతో కార్యసాధన, శ్రమను నమ్ముకొనుట, వైఫల్యాలను దాటుతూ నిరంతర ప్రయత్నం, అవకాశాలను బేరీజు వేసుకోవటం, విషయ పరిజ్ఞానం, నిరంతర జ్ఞాన సమపార్జన, ప్రగతిని సమిక్షించుకోవటం, తప్పుల నుండి గుణపాఠాన్ని పొందటం, పనిలో ఉత్సాహాన్ని కలిగి ఉండటం, ఆత్మవిశ్వాసంతో పాటు ఆత్మ గౌరవాన్ని కాపాడుకావటం, గెలుపు కోసం ఆశావహ దృక్పథాన్ని కలిగి ఉండటం, సత్సాంగత్యం లాంటి అంశాలు ఉపకరి స్తాయి. ఎడికన్ చెప్పినట్లు *95%* నైపుణ్యాలు, *5%* ప్రేరణ కలిగిన వ్యక్తి కృషితో విజయం వరిస్తుంది. వేతన పెంపుకు ఎదురుచూడక నైపుణ్యాలను పెంచుకుంటూ ఎదిగితే మనం కోరుకున్న వార్షిక వేతనం సిద్ధిస్తుంది.

మన భవితకు మనమే దూతలుగా, యువతీయువకులు నైపుణ్య సంపన్నులయితే యువ భారతం అగ్రరాజ్యంగా సమీప భవిష్యత్తులో మారి పేరొందుతుంది. విద్యాభ్యాసంతో పాటుగా సాంకేతిక నైపుణ్యాలు, వ్యక్తిత్వ వికాసము తేడైతే యువభారతామే స్వర్ణ భారతమవుతుందని గమనించండి. యువతా మేలుకో, శాస్త్రసాంకేతికతను ఏలుకో, నైపుణ్యాలను పెంచుకో.

# తెలంగాణలో పునర్నిర్మాణ కల ఫలించేనా?




■ దశాబ్దం గడిచినా అజెండాగా మారిన వైనం ■ పరిణతి చెందిన రాజకీయ నాయకత్వమే శరణ్యం ■ తల్లడిల్లిన తెలంగాణకు ఉపశమనం ఎప్పుడో! ■ నీళ్లు, నిధులు, నియామకాలు శుష్క వాగ్దానమే ■ ఆకలి అయినా భరిస్తారు, స్వేచ్ఛపై దాడి జరిగితే తెలంగాణ సమాజం సహించదు ■ పౌర ప్రజాస్వామిక వాదులారా- బహుపరాక్

సిహెచ్ . రమణా చారి
9989863039

తెలంగాణ పునర్నిర్మాణం, ఆరు దశాబ్దాల ప్రజల కల. నాలుగున్నర కోట్ల ప్రజల ఆకాంక్ష. దశాబ్ద కాలం తర్వాత కూడా ఎజెండాగానే మిగిలింది. పునర్నిర్మాణం అంటే కోల్పోయిన వాటిని తిరిగి సాధించుకోవడం, కావలసిన వాటిని నిర్మించుకోవడం . దీనిలో అత్యంత ప్రాధాన్యత కలిగినవి విద్యా, వైద్యం, వ్యవసాయం, సాంస్కృతిక వైభవం, స్వేచ్ఛ- సౌభ్రాతృత్వం, ప్రజాస్వామిక వాతావరణం పెంపొందించే చర్యలు చేపట్టడం. స్వపరిపాలనలో ఇవన్నీ సాధించుకోగలవనే నమ్మకంతో, త్యాగాలతో నడిచిన ఉద్యమం. సుదీర్ఘకాలం, వివిధ రూపాలలో పోరాడిన చరిత్ర యావత్ తెలంగాణ ప్రజలది.

ప్రజల ఆకాంక్ష ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు కృషిచేసిన / పోరాడిన ఉద్యమకారుల నుండి సలహాలు, సూచనలు స్వీకరించి అమలు చేయగల రాజకీయ నాయకత్వం పునర్ నిర్మాణానికి ఎంతైనా అవసరం . త్యాగాల గాయాలతో తల్ల డిల్లిన తెలంగాణ ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చడం పాలకుల ప్రథమ కర్తవ్యంగా ఉండాలి. పదవుల కోసం, అధికారం కోసం, సంపాదన కోసం ఎగబడుతున్న నాయకులు పునర్మాణపై శ్రద్ధ పెడతారు అనేది భ్రమగానే మిగిలి పోవచ్చు ఏమో. నీళ్ల నిధులు నియామకాల నినాదంతో కొనసాగిన ఉద్యమంమిది. ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమం అనేక పాయలుగా సాగింది. ప్రధానంగా ప్రజాస్వామిక తెలంగాణ, సామాజిక తెలంగాణ, భౌగోళిక తెలంగాణ, బహుజన తెలంగాణ ఇలా పలు జెండాలతో ఉవ్వెత్తున ఎగిసిపడ్డ ఉద్యమ జ్వాల అది.

ఆరు దశాబ్దాల సుదీర్ఘ పోరాటం తర్వాత ఏర్పడిన ప్రత్యేక రాష్ట్రం ఎలా ఉండాలి? ఎలా ఉంది? అనే అంశంప్రాధాన్యత సంతరించుకుం ది. దక్షిణ భారత దేశంలో పెద్ద నదులు గోదావరి కృష్ణలు తెలంగాణలో ప్రవేశిస్తున్నా తాగు, తాగునీటి సమస్య, సమస్యగానే మిగిలి ఉంది . పాలకుల దృష్టిలోపం, సాచివేత ధోరణి ఇందుకు ప్రధాన కారణం. సకాలంలో సరైన ప్రాజెక్టుల నిర్మాణం, జల వనరుల సక్రమ వినియోగంపై శాస్త్రీయ అవగాహన లోపం కారణంగానే ఈ దుస్థితికి కారణం. భవిష్యత్తులో తెలంగాణలో నీటి సమస్య,కరెంటు సమస్య ప్రధానం కాబోతున్నాయి. సాగునీటి మాట అటు ఉంచితే, తాగునీటికి కట కట ఏర్పడే పరిస్థితులు కనపడుతున్నాయి. రాజకీయ పంచాయతీలు, కుట్రలు జనం బ్రతుకులో చిచ్చు పెడుతున్నాయి. ఒకరి మీద ఒకరు దుమ్మెత్తి పోసుకోవడం పక్కకు పెట్టి,జనం నోరెళ్ల బెట్టి చూసే పరిస్థితి నుండి బయట పడే మార్గాలు అన్వేషించాలి .

రైతు సమస్యల మీద,విద్యారంగ సమస్యల మీద దృష్టి సారిస్తున్నట్టు ఇటీవల ప్రభుత్వం ప్రకటించింది. రైతు సమస్యలు అంటే విద్యుత్ సమస్య గిట్టుబాటు ధర,కల్తీ పురుగుమందులు,విత్తనాలు. అన్నిటికంటే ప్రధానమైనవి, సాగునీటి సమస్య. మరియు కౌలు రైతుల సమస్య పోడు భూముల సమస్య, అన్యాక్రాంతమైన భూముల సమస్య లాంటి వాటిపై ఎలాంటి కార్యాచరణ ఉంటుందో స్పష్టం చేయలేదు. ఈసారి వర్షాభావం అధికంగా ఉండడం, మేడిగడ్డ సాకుగా నీటి విడుదలను ఆపేయడం మరో కొత్త సమస్యకు తెర లేపాయి. సమస్యను చేశాయి. అసలే తాగునీటి సమస్య పైగా ఎండాకాలం అంతా ముందే ఉంది. విద్యుత్ సమస్య/ సంక్షోభం తప్పదు. వీటిని పరిష్కరించే కార్యాచరణ కానరావడం లేదు.

సంక్షేమ పథకాల అమలుతో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి పూర్తిగా సంక్షోభంలో కూలిపోయింది. ఉద్యోగుల మెప్పు కోసం మొదటి తారీకు జీతాలు మాత్రమే అమలవుతున్నాయి. బకాయలు ఎప్పుడు చెల్లిస్తారో చెప్పలేం. విద్యారంగ అభివృద్ధి కోసం 500 కోట్లతో ప్రతి మండలంలో ఒక భవనం ఏర్పాటు చేస్తామంటున్నారు. ఇప్పటికేభవనాల సంఖ్య ఇబ్బంది లేకున్నా ,ఉపాధ్యాయుల కొరత, మౌలిక వనరుల కోసం తిప్పలు పడుతున్నారు. కొత్త భవనాల నిర్మాణం అవసరం ఏమున్నట్లు ? కొత్త ఫ్లైఓవర్లు, రోడ్ల విస్తరణలు, కొత్త భవనాలు, కొత్త నిర్మాణాలు ఇప్పటికిప్పుడు ప్రధాన అంశాలు కావు .

వ్యవసాయ రంగ అభివృద్ధికి కమిషన్ వేసిన పాలకులు వ్యవసాయ యూనివర్సిటీ స్థలాన్ని, హైకోర్టు భవన నిర్మాణానికి కేటాయించి చారిత్రక తప్పదమే చేశారు. దీనిపై పౌర సమాజం నుంచి ఎలాంటి సూచన, సలహా స్వీకరించలేదు. పౌర సమాజ ప్రతినిధులు కూడా మొక్కుబడిగా నిరసించారు. విద్యార్థుల నిరసన కానరాకుండా ప్రయోగాలు పరీక్ష నిర్వహించి ఉధృతి కానరాకుండా మీడియాను మేనేజ్ చేసి గుట్టు చప్పుడు కాకుండా పరాయీకరణ చేశారు. యూనివర్సిటీ పాలకుల తప్పిదం కూడా తక్కువేమీ కాదు, బాధ్యతారాహిత్యం అనవచ్చు.

తెలంగాణలో ఉద్యమకారుల ఊసేలేదు. ఉద్యమకారులతో చర్చలు లేవు. నిర్బంధ%శీ% విషయానికొస్తే ఉపా కేసులు ఎత్తివేయలేదు. ఫార్మాసిటీ రద్దు చేయలేదు. మహబూబ్నగర్ లో నిమ్మిస్తున్న ఇథనాల్ ఫ్యాక్టరీ నిర్మాణం నిలిపేయలేదు. ఉత్తర తెలంగాణలో విస్తరించి ఉన్న సింగరేణి భవిష్యత్తుపైన హామీ లేదు అరుణోదయ సంస్థను నిషేధ సంస్థగా ప్రకటించారు. దీనిపై ఎలాంటి అభిప్రాయం లేదు. భువనగిరిలో ఇద్దరు హాస్టల్ విద్యార్థులను / బాలికల అనుమానాస్పద మరణంపై నిరసన అడ్డుకున్నారు. పౌర హక్కుల సంఘం సభల ర్యాలీ అనుమతించలేదు. సాంస్కృతిక పునరుజ్జీ వనంపై చర్చకు సమయమే ఇవ్వడం లేదు. మావోయిస్టులు రావాలి, నియంత పాలన పోవాలని అని నినదించిన, నాటి పీసీసీ అధ్యక్షుడు,నేటి ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి ఆ పార్టీపై నిషేధం విషయంలో ఎలాంటి స్పందన లేదు. అమరుల బంధుమిత్రుల సంఘం సంఘం డిమాండ్ కూడా ఇదే కదా!కూంబింగ్ లతో ప్రజలలో కలిగే భయభ్రాంతులను తొలగించే చర్యలను నిలిపివేసి ఆదేశాలు ప్రభుత్వం ఇవ్వలేదు.

తెలంగాణ ప్రజలు ఆకలి అయిన భరిస్తారు గానీ, స్వేచ్ఛ పైన దాడి జరిగితే మాత్రం సహించరు అని సీఎం రేవంత్ రెడ్డి అన్నట్టు తెలిసింది. ఒక రకంగా దీనిని ఆయన మాటలలో వచ్చిన గణనీయ మార్పుగా గుర్తించాలి. తెలంగాణ ఉద్యమంపై తుపాకీ ఎక్కువ పెట్టి, తెలంగాణ ఉద్యమాన్ని అతి క్రూరంగా అణచివేసిన తెలుగుదేశం పార్టీలో సంవత్సరం క్రితం వరకు కొనసాగిన మనిషి ఇలా మాట్లాడడం కొంత ఆశ్చర్యం కలిగించక మానదు. అయినా కాంగ్రెస్ పార్టీలో చేరడం ముఖ్యమంత్రి కావడం చక చకా జరిగిపోయాయి. అధికారం దక్కించుకోవడానికి, దీర్ఘకాలం పదవిలో ఉండాలంటే పౌర సమాజం ముందు ఇలాంటి పదాలు వాడడం రాజకీయ పార్టీలకు, నేతలకు అవసరమే.నక్సలైట్లే దేశభక్తులని నినదించిన ఎన్టీఆర్ ( తెలుగుదేశం పార్టీ),రాజకీయ ఆర్థిక,సమస్యగా గుర్తించి చర్చలు జరుపుతామన్న వై.ఎస్.ఆర్.( కాంగ్రెస్ పార్టీ), మావోయిస్టు ఎజెండా తమ ఏజెండాగా ప్రకటించిన కేసీఆర్. (టిఆర్ఎస్ పార్టీ) ల నినాదాలను, కార్యాచరణను మరువరాదు. ఆచరణ గీటురాయగా అర్థం చేసుకోవాలి. త్వరలో పార్లమెంట్ ఎన్నికలు రాబోతున్నాయి. గత ఎన్నికలలో ఇచ్చిన హామీలు అమలు కోసం పౌర ప్రజాస్వామికవాదులు గళం ఎత్తాల్సిన సమయం ఇది. ఇప్పటికే ఇచ్చిన హామీల అమలు కోసం, ప్రజాస్వామిక వాతావరణ ఏర్పాటు కోసం, రాజకీయ పార్టీ లను నిలదీయాల్సిన సమయమిది. మౌలిక సమస్యల చర్చించకుండా, పరిష్కారం కోసం కృషి చేయకుండా పాలకుల వాగ్దానాల వలలో చిక్కితే పులి -బంగారు కంకణం కథ పునరావృతం అవుతుంది పౌర ప్రజాస్వామిక వాదులారా! బుద్ధి జీవులారా! ప్రజలారా పారాహుషార్ ! తస్మాత్ జాగ్రత్త!

# అణగారిన వర్గాల్లో నూతన చైతన్యం - సంక్షేమ రాజ్యానికి శ్రీకారం

■ అవినీతి, ఆశ్రిత పక్షపాతం, నియంతృత్వ పోకడలపై తిరుగుబాటు ■ సంక్షేమం, అభివృద్ధి కరువై దైనందిన పాలనకు రాజకీయ గ్రహణం ■ రాజకీయ పద్మవ్యూహాల మధ్య, ఆదరణ లేని అన్నదాతల అవస్థలు ■ సమాజమే దేవాలయం-ప్రజలే దేవుళ్లని నినాదం ■ సంక్షోభం ఎదురైనప్పుడల్లా మహెూత్సవంతో ముందడుగు

మన్నవ సుబ్బారావు
9949777727



కార్మికుల కరిగిన కండల్లో నుంచి, రైతు కూలీల రక్తం నుంచి, కష్టజీవుల కంటిమంటల్లో నుంచి, నిరుపేదల కన్నీటి నుంచి, అన్నార్తుల ఆక్రందనల నుంచి, శ్రామికుడి స్వేదం నుంచి, ఆడపడుచుల ఆర్తనాదాల నుంచి పుట్టిన పార్టీ తెలుగుదేశం అని ఎన్టీఆర్ చేసిన ప్రసంగం ఈ సందర్భంగా గుర్తుచేసుకోవాలి. 1982 మార్చి 29న ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించి ప్రభంజనాన్ని సృష్టించారు. తెలుగుజాతి ఆత్మగౌరవ, బడుగు, బలహీనవర్గాల పరిరక్షణకు ప్రజాసంక్షేమం కోరి తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించింది. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం ఒక చారిత్రక అవసరంగా తెలుగు ప్రజలు భావించారు. పార్టీ ఆవిర్భావానికి ముందు వరకు రాజకీయ అధికారం కొన్ని వర్గాల గుత్తాధిపత్యంలో కొనసాగింది. సమాజంలో ఆర్థిక, సాంఘిక అసమానతలకు గురవుతున్న బడుగు, బలహీనవర్గాల వారికి రాజ్యాధికారం కల్పించిన ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కుతుంది. అణగారిన వర్గాల్లో నూతన చైతన్యం కల్పించి సంక్షేమ రాజ్యానికి శ్రీకారం చుట్టారు.

రాజకీయ పద్మవ్యూహాల మధ్య, ఆదరణ లేని అన్నదాతల అవస్థల మధ్య, శ్రమజీవుల రెక్కలకష్టం మధ్య, తాగేందుకు నీరు, అడిగేందుకు నోరులేని అభాగ్యుల కడగండ్ల మధ్య, ప్రగతి - ప్రజాసంక్షేమం కోసం తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించింది. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం తర్వాతనే తెలుగునాట ఆర్థిక, రాజకీయ, సామాజిక విప్లవం మొదలైంది. రాజకీయాలను సామాన్యుల చెంతకు చేర్చిన ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కుతుంది. బూజుపట్టిన బూర్జువా వ్యవస్థను రూపుమాపి విప్లవాత్మకమైన విధానాలకు శ్రీకారం చుట్టింది. పార్టీ పెట్టిన 9 నెలల్లోనే అవినీతి, ఆశ్రిత పక్షపాతం, నియంతృత్వ పోకడలపై తిరుగుబాటు చేసి తెలుగువాడి ఆత్మగౌరవానికి ప్రతీకగా తెలుగుదేశం బావుటా ఎగురవేశారు.

ఎన్టీఆర్ రాజకీయరంగ ప్రవేశం చేసే నాటికి రాష్ట్రంలో రాజకీయ శూన్యత, అస్థిరత్వంనెలకొని ఉన్నాయి.తెలుగుజాతికి, తెలుగుభాషకు గుర్తింపు లేకుండా పోయింది. చివరకు తెలుగుజాతి ఉనికినే కోల్పోయే పరిస్థితులు దాపురించాయి. ఆనాటి ఢిల్లీ కాంగ్రెస్ పెద్దలు ఏడాదికి నలుగురు ముఖ్య మంత్రులను మారుస్తూ తెలుగువారి ఆత్మగౌరవాన్ని హస్తినా పురం లో అణాపైసలకు అమ్మకానికి పెట్టారు. ఏ క్షణాన ఎవరు ముఖ్యమంత్రి అవుతారో, ఎవరు ఎంతకాలం ఉంటారో ఎవరికీ తెలియని పరిస్థితి దాపురించింది. ప్రజాభిప్రాయానికి తావులేకుండా సీల్డ్ కవర్లలో అభ్యర్థుల పేర్లు వచ్చేవి. అవినీతి సొమ్ము ఢిల్లీ పెద్దలకు అప్పజెప్పి పదవులు కొనుక్కునేవారు. సంక్షేమం, అభివృద్ధి కరువై దైనందిన పాలనకు రాజకీయ గ్రహణం పట్టింది. ఇలాంటి పరిస్థితుల్లో నూతన రాజకీయ వ్యవస్థకు, కొంగొత్త సంస్కృతికి తెలుగుదేశం పార్టీ శ్రీకారం చుట్టింది. అప్పటివరకు మదరాసీలుగా గుర్తించిబడిన తెలుగుజాతికి గుర్తింపు, గౌరవాన్ని తీసుకువచ్చిన ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కుతుంది.

కాంగ్రెస్ కుటిల రాజకీయాలతో దిగజారిన పాలనా ముఖచిత్రాన్ని చూసిన ఎన్టీఆర్ సింహగర్జన చేస్తూ విప్లవ శంఖారావాన్ని పూరించారు. తెలుగుజాతి ఆత్మగౌరవం, సామాజిక న్యాయం, ప్రజా సంక్షేమం అనే సిద్ధాంతాలపై తెలుగుదేశం పార్టీ నిర్మితమైంది. చెయ్యెత్తి జైకొట్టు తెలుగోడా అని పిలుస్తూ ప్రజలను ఉత్సాహపరిచారు. చైతన్యరథం వేదికగా అందులో నిద్రిస్తూ, ప్రయాణిస్తూ, రోడ్డుపక్కన కాలకృత్యాలు తీర్చుకుంటూ 9 నెలలు అవిశ్రాంతంగా పర్యటించి ప్రజలను చైతన్యపరిచారు. దేశంలో అమలవుతున్న సంక్షేమ పథకాలన్నిటికి ఎన్టీఆరే ఆద్యుడు. తెలుగుదేశం పార్టీ సృష్టించిన ప్రభంజనం రాజకీయ రంగాన్ని ఓ కుదుపు కుదిపింది. 125 మంది పట్టభద్రులు, 28 మంది పోస్ట్ గ్రాడ్యుయేట్లు, 20 మంది డాక్టర్లు, 47 మంది డాక్టర్లు, 8 మంది ఇంజనీర్లు తమ అభ్యర్థులుగా రంగంలోకి దించారు. అభ్యర్థుల సగటు వయసు కూడా 47 సంవత్సరాలలోపే. యువత, విద్యావంతులు, మహిళలు, వెనుకబడిన వర్గాలకు పెద్దపీట వేశారు. 294 స్థానాలకు గాను 202 అసెంబ్లీ స్థానాల్లో తెలుగుదేశం పార్టీ విజయ ఢంకా మోగించింది. అహంకారానికి, ఆత్మగౌరవానికి జరిగిన పోరులో ఆత్మగౌరవం నిలిచింది, గెలిచింది. కేవలం 9 నెలల్లోనే పార్టీని స్థాపించి, అధికారం చేపట్టి గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డుకెక్కారు. జాతీయ స్థాయిలో ప్రాంతీయ పార్టీలను ఒకతాటిపైకి తెచ్చి కాంగ్రెస్ కు ప్రత్యామ్నాయంగా నేషనల్ ఫ్రంట్ ఏర్పాటుచేయడంలో తెలుగుదేశం పార్టీ ప్రముఖపాత్ర వహించింది. పార్లమెంట్ లో ప్రధాన ప్రతిపక్షంగా ఒక ప్రాంతీయ పార్టీ వ్యవహరించడం తెలుగువారు గర్వించదగ్గ విషయం. కేంద్రంలో కనీసం అయిదు ప్రభుత్వాలు ఏర్పడటానికి, మనగలగడానికి కారణమైంది.

తెలుగుదేశం పార్టీ అనేక సంస్కరణలకు శ్రీకారం చుట్టింది. సమాజమే దేవాలయం-ప్రజలే దేవుళ్లని నినదించిన గొప్ప మానవతావాది ఎన్టీఆర్. ఆకలిగా ఉన్న అన్నార్తులకు కిలో రూ.2కే బియ్యం అందించారు. పాలనా వికేంద్రీకరణ ద్వారా ప్రభుత్వాన్ని ప్రజలకు చేరువచేయడానికి మాండలిక వ్యవస్థను ప్రవేశపెట్టింది. పురుషులతో సమానంగా మహిళలకు ఆస్తిలో సమానహక్కు కల్పించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలకు 9శాతం రిజర్వేషన్, బీసీలకు 20 శాతం రిజర్వేషన్లు కల్పించారు. పటేల్, పట్వారీ వ్యవస్థను రద్దుచేసి తెలంగాణ ప్రజలకు నిజమైన స్వేచ్ఛా, స్వతంత్రాలు పంచారు. 1984లో ఎన్టీఆర్ ను అప్రజాస్వామికంగా గద్దె దించినప్పుడు యావత్ తెలుగుజాతి ఒకతాటిపైకి వచ్చి ప్రజాస్వామ్య పరిరక్షణ ఉద్యమాన్ని నడిపి చరిత్రలో నిలిచారు. తెలుగుదేశం పార్టీ పదవులు, అధికారం కోసం పుట్టిన పార్టీ కాదు.. ప్రజల, ప్రగతి కోసం పుట్టిన పార్టీ. తెలుగునాట విలక్షణ రాజకీయ వ్యవస్థగా ఏర్పడి అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా, ప్రజల పక్షాన అనేక చారిత్రక ఉద్యమాలు నిర్మించింది. 22 ఏళ్ళు తెలుగుప్రజలను పాలించింది.

సిద్ధాంతాలు, జాతీయ ధృక్పథం, ఉన్నత విలువలతో 42 వసంతాలు పూర్తిచేసుకుని 43వ ఏడాదిలోకి అడుగుపెడుతోంది. ఈ సుదీర్ఘ ప్రయాణంలో ఎన్నో, ఎన్నెన్నో ఆటుపోట్లను, మరెన్నో సంక్షోభాలను, కుట్రలు, కుతంత్రాలను తట్టుకుని సమున్నతంగా నిలబడింది. సంక్షోభం ఎదురైనప్పుడల్లా రెట్టింపు ఉత్సాహంతో ప్రజలకు చేరువైంది. సంక్షోభాల నుంచి అవకాశాలను వెతుక్కుంటూ ముందుకుసాగింది. ఒక ప్రాంతీయ పార్టీ ఇంతకాలం నిలబడి తన ఉనికిని కాపాడుకుంది. విభజిత ఆంధ్రప్రదేశ్ లో తొలి ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసిన ఘనత తెలుగుదేశానికే దక్కుతుంది. విభజనతో నష్టపోయిన ఆంధ్రప్రదేశ్ ను అభివృద్ధి పథంలో నిలిపేందుకు చంద్రబాబునాయుడు అహర్నిశలు కృషిచేశారు. ఎవరు అవునన్నా కాదన్నా తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చాకనే సమాజంలోని అణగారిన వర్గాలకు రాజకీయంగా, సామాజికంగా గుర్తింపు వచ్చింది. బడుగుల బతుకుల్లో పచ్చదనం నింపి, నిరుపేదల ఆకలి తీర్చి గూడులేని దీన జనులకు నీడనిచ్చింది.

సైద్ధాంతిక నిబద్ధత, బలమైన వర్తమానం, ఆశావహ ధృక్పథం తెలుగుదేశం పార్టీలో ఉన్నాయి. తెలుగుదేశం పార్టీ నాయకులను తయారుచేసే కారా నా మారి అనేకమంది నాయకులకు జన్మనిచ్చింది. తెలంగాణ ప్రస్తుత ముఖ్యమంత్రి, మాజీ ముఖ్యమంత్రి ఇక్కడ తయారైనవారే. తెలుగుదేశం పార్టీ సుదీర్ఘ ప్రస్థానంలో ఎన్నో ఎత్తుపల్లాలు దాటుకొంటూ చరిత్ర గతిలో తన ఉనికిని బలంగా చాటుకొంటూనే ఉంది. ఎన్నడూ ఓటమితో నిరాశగా వెనకడుగు వేసిఎరుగదు. సంక్షోభం ఎదురైనప్పుడల్లా మహెూత్సవంతో ముందడుగు వేస్తూనే వుంది. తెలుగుజాతి ఖ్యాతిని విశ్వవీధులలో వెలుగెత్తి చాటుతూ రాజకీయ కుట్రలు, మానసిక దాడులను తట్టుకుని నిలబడి కలబడుతూనే ఉంది. తెలుగుదేశం పార్టీ పడిలేచిన కెరటంలా ఉవ్వెత్తున ఎగిసింది. సంస్థాగతంగా క్షేత్రస్థాయిలో బలమైన కేడర్, ప్రజాదరణ ఉన్నాయి. 60 లక్షల మంది సభ్యులు ఉన్న ఏకైక పార్టీ తెలుగుదేశం. ఎన్టీఆర్ ఆత్మగౌరవానికి ప్రతీకైతే.. చంద్రబాబునాయుడు ఆత్మవిశ్వాసానికి ప్రతిరూపంగా నిలిచారు. నేరస్వభావం కలిగిన ఆర్థికనేరస్థుడి ఏలుబడిలో రాష్ట్రంలో జరుగుతున్న అవినీతి, అరాచక, విధ్వంస పాలనకు ఘోరీకట్టాలి. తెలుగుదేశం పార్టీ పురవైభవ ప్రాభవాలను తీసుకువచ్చి తిరిగి అధికారం కట్టబెట్టేందుకు ప్రజలు సమాయత్తం కావాలి.

## గ్రహణాలు పట్ల మూఢనమ్మకాలు

చంద్రగ్రహణము వందసంవత్సరాలకొకసారి వస్తుందని దీనికొక ప్రత్యేకతనున్నదని పురోహితవర్గం భయపెడుతుంది. చంద్రగ్రహణం సమయంలొ గర్భిణీలు బయటతిరగరాదు, అసమయంలో ఎవరూ ఆహారంతీసుకొనరాదు, ఏమితాగరాదుఅంటు కొంతమంది పురోహితవర్గం ప్రజలను భయపెడుతున్నారు .ఇదికేవలం ముఢనమ్మకం మాత్రమే.గర్భిణీ స్త్రీలు ఈసమయంలో బయటతిరిగితే పుట్టెపిల్లలు మొర్రి తోపుడతారని ఒకప్రచారముంది.అదిఒక మూఢనమ్మకమేనని , కొంతమంథి మహిళలు ఆసమయంలో బయటతిరిగి చందమామలాంటి పిల్లలను కన్నారు.ఇలాంటి ఉదాహరణాలుకోల్లలు చెప్పుకోవచ్చు.ఇళ్ళలోఉన్న ఫ్రిజ్ లొఉన్న ఆహారపదార్థాలు చెడిపోతాయి , అందుకు విరుగుడుగా ప్రిజ్‌లకు ఆవుపేడ పూస్తే అందులో ఉన్న ఆహారపదార్థాలుఎ చెడిపోకుండా ఉంటాయి అన్నప్రచారం జరుగుతుంది.అయితే వీటన్నిటికీ విరుగుడు కూడా ఉందని, అదేమిటంటె శాంతిపూజలు అనగా పురోహితుని ఇంటికి పిలిపించుకొని, భారీగా సంభావనలు ఇచ్చి, మంత్రాలు, టెంకాయలు, పూజలు చేయించినట్లైతే అన్ని మంచిగాఉంటాయని ఒకప్రచారం జరుగుతుంది.చంద్రుడు భూమి తమచుట్టుతాము తిరుగుతు, సూర్యుడిచుట్టూ తిరిగే క్రమంలో భూమినీడ చంద్రునిమీదపడి చంద్రుడు కనిపించదు. ఇది సైన్సు ..ఈవిషయాణ్ణి పిల్లలకు పాఠంగా విద్యార్థులకు చెప్పిన మాష్టారు సైతము గ్రహణంరోజు అసమయంలో ఎటూ కదల కూడదని దుప్పటి తన్నిపడు కుంటాడు. చాలావిచారకరం. ఇతరగ్రహాలలో కాపురం పెట్టెందుకు ఒక ప్రక్క ప్రపంచములోని మానవుడు ఉరకలువేస్తుంటే , ఇక్కడమనం గ్రహ ణాలకుబయటపడి దాక్కుంటున్నపరిస్థితికి విజ్ఞానశాస్త్రం అపహస్యం చెయ్యబడుతుంది.కనుక గ్రహణాలుఅంటే ఎమిటో , అవి ఎలాఎర్పడతాయో శాస్త్రీయంగా తెలుసుకొకుండా , పొట్టకూటికోసం చెప్పె పురోహితవర్గం మాటలు నమ్మవద్దని , గ్రహణాలను ఆహ్లోదకరంగా చూడవచ్చని ం ఖ్షిప్తి చేస్తుంది.

నార్నెవెంకటసుబ్బయ్య, 9290617819

## ‘కాల్పుల విరమణ’కు కట్టుబడి ఉండాలి

గత ఆరు నెలలుగా ‘రక్తపు రుచి మరిగిన ఫాసిస్ట్ ఇజ్రాయిల్ దేశం’ పాలస్తీనా ప్రజానీకంపై నరమేధాన్ని నిరాటకంగా కొనసాగిస్తూనే ఉంది. నేడు గాజాలో భీకర పోరు సాగిస్తూ భారీగా పౌర మరణాలకు మరియు మరచిపోలేని నెత్తుటి గాయాలకు ఇజ్రాయిల్ కారణమవుతూనే అనేక యుద్ధ నేరాలకు పాల్పడుతూనే ఉంది. యావత్ ప్రపంచం ఆక్షేపిస్తున్నా కూడా ఇజ్రాయిల్ ఏకపక్షంగా యుద్ధన్మాదంతో ముందుకెళుతోంది. ‘హమాస్ అంతమే లక్ష్యం’ అని పేర్కొంటూ ఇజ్రాయిల్ మారణ హెూమాన్ని సమర్థించుకుంటోంది. ఇజ్రాయిల్ యుద్ధోన్మాద బాంబు దాడులతో నేడు గాజా ఒక ‘మృత్యుకూపం’గా మారిపోయింది. లక్షలాది మంది ప్రజానీకం అనేక సమస్యలతో విలవిలలాడుతుండడం హృదయ విదారకరం. శాంతిభద్రతా పరిస్థితులు రోజురోజుకు మరింతగా క్షీణిస్తుండడంతో నేడు గాజా అంతటా అమానవీయవీయ విషమ పరిస్థితులు నెలకొని ఉండడం కడు విషాదకరం. ‘కాల్పుల విరమణని పాటించి నరమేధాన్ని ఆపాలి’ అని అంతర్జాతీయం గాను ఒత్తిడి వస్తున్ననూ వాటన్నింటిని తోసిపుచ్చుతూ ఇజ్రాయిల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు యుద్ధోన్మాదంతో దుందుకుడుగా వ్యవహరిస్తుండడం ఏమాత్రం సహేతుకం కాదు. ఈ తరుణంలోనే స్లోవేనియా, స్విట్జర్లాండ్‌తో సహా భద్రతా మండలిలోని అరబ్ దేశాల కూటమి అల్జీరియా ద్వారా ‘గాజాలో ఇజ్రాయెల్ కొనసాగిస్తున్న యుద్ధకాండను పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా తక్షణమే ఆపివేసే దిశగా వెంటనే కాల్పుల విరమణ చేపట్టాలి’ డిమాండ్ చేస్తూ ఐక్యరాజ్య సమితి (ఐరాస) భద్ర తా మండలి తొలిసారి తీర్మానాన్ని ప్రవేశపెట్టింది. భద్రతా మండలి లోని ఎన్నికైన పది దేశాలు కలసికట్టుగా ఈ తీర్మానాన్ని ప్రతిపా దిం చడం గమనార్హం. ‘గాజాలో కాల్పుల విరమణ జరిగి అంతిమంగా ప్రశాంత వాతావరణాన్ని నెలకొల్పాలి’అని ఈ తీర్మానం నొక్కిచెప్పింది. ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి మొట్టమొదటిసారిగా చేసిన తీర్మానాన్ని ప్రపంచవ్యాప్తంగా అత్యధిక దేశాలు స్వాగతించాయి.

గతంలో గాజాపై రూపొందించిన మూడు ముసాయిదా తీర్మానాలను వీటో అధికారాన్ని ఉపయోగించి అడ్డుకున్న అమెరికా ఈసారి ఓటింగ్ సమయంలో గైర్హాజరు కాబడి తన వీటో అధికారాన్ని వినియోగించుకొక పోవడాన్ని ప్రత్యేకంగా గమనించవచ్చు. కాగా భద్రతా మండలిలోని మిగతా 14 దేశాలు తీర్మానానికి అనుకూలంగా ఓటు వేశాయి. ఈ అన్యాయ యుద్ధోన్మాద పరిస్థితులలో నేడు ‘ఇజ్రాయిల్ క్రమంగా ప్రపంచ దేశాల మద్దతును కోల్పోతూనే ఉంది’ అని నిస్సందేహంగా చెప్పవచ్చు. ఒంటెద్దు పోకడలతో దుందుకుడుగా వ్యవహరిస్తున్న ఇజ్రాయిల్ భవిష్యత్తులోనూ ఒంటరిగా మిగిలిపోయే ప్రమాదం లేకపోలేదు.

ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి చేసిన తీర్మానాన్ని ఇజ్రాయిల్ ఉల్లంఘించి గాజాపై కొనసాగించిన దాడుల్లో మరుసటి రోజే 80 మందికి పైగా చనిపోగా మరో 90 మందికి పైగా గాయాలపాలు కావడం విచారకరం. గాజా ప్రజలకు మానవతాసాయాన్ని అందించేందుకు ఇజ్రాయిల్ ఆంక్షలు సైతం అడ్డుగా ఉండడాన్ని అంతర్జాతీయ సమాజం చాలా తీవ్రంగా వ్యతిరేకిస్తూనే ఉంది. ఈ రకంగా ఇజ్రాయిల్ ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి ఆమోదించిన తీర్మానానికి తూట్లు పొడిచి అన్యాయంగా కాల్పుల మోతలను కొనసాగిస్తూ కర్కశంగా వ్యవహరించడం ఏ రకంగాను సహేతుకం కాదు. అందువలన ఇకనైననూ ఇజ్రాయిల్ తన ఫాసిస్ట్ యుద్ధోన్మాద విధానాలను విడనాడాల్సిన అవసరం ఉంది. నేడు గాజా ప్రజానీకం కడు దయనీయ పరిస్థితులతో కొట్టుమిట్టాడుతూనే బిక్కుబిక్కుమంటూ యుద్ధం నడుమ దుర్భర జీవితాలను గడుపుతున్నారు. ఉత్తరగాజాలో ఇప్పటికే 70 శాతానికి పైగా ప్రజలు తీవ్రమైన ఆహార కొరతతో ఇబ్బంది పడుతున్నారు. నేడు గాజాలో అక్కడి ప్రజలు ఆకలి కేకలతో అల్లాడుతూ విమానాల నుండి జారవిడచబడే ఆహర పొట్లాల కోసం ఎగబడుతూనే మృత్యువు లోగిళ్లకు బలైపోవడం కడు విచారకరం. గాజాలో 2023, అక్టోబరు 7 నుండి నేటి వరకు ఇజ్రాయిల్ జరిపిన దాడుల్లో 33 వేల మందికి పైగా పాలస్తీనా ప్రజలు చనిపోగా 74 వేల మందికి పైగా ప్రజలు గాయపడడం ఇజ్రాయిల్ నరహంతక యుద్ధోన్మాదానికి పరాకాష్టగా నిలుస్తుంది. వీరిలో మూడింట రెండొంతుల మంది మహిళలు మరియు బాలలు ఉండడం గమనార్హం.

– జె.జె.సి.పి. బాబూరావు, 94933 19690

# హెచ్‌డీబీ ఫైనాన్షియల్ సర్వీసెస్ లో ప్రపంచ జల దినోత్సవం




ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా జల సంరక్షణ, పర్యావరణ సుస్థిరత పట్ల తమకు గల నిబద్ధతను హెచ్‌డీబీ ఫైనాన్షియల్ సర్వీసెస్ పునరుద్ఘాటించింది. నీటి సంబంధిత సమస్యల పరిష్కారం మరియు సుస్థిర అభివృద్ధిని ప్రోత్సహించడంపై ప్రధానంగా దృష్టి పెట్టిన హెచ్‌డీబీఎఫ్ఎస్, జలాశయాలను పునరుద్ధరించడంలోనూ, కమ్యూనిటీల్లో సానుకూల మార్పులను తీసుకురావడంలో పురోగమిస్తోంది."జీవితాలు, జీవనోపాధికి తోడ్పడటంలో మంచి నీటి వనరుల కీలక పాత్రను హెచ్‌డీబీ ఫైనాన్షియల్ సర్వీసెస్ గుర్తెరిగి తగు కృషి చేస్తోంది. సీఎస్ఆర్ కార్యక్రమాల ద్వారా పర్యావరణంపై, సమాజంపై సానుకూల ప్రభావం చూపాలనేది మా లక్ష్యం. పైన పేర్కొన్న నగరాలతో పాటు, చత్తర్‌పూర్ (మధ్యప్రదేశ్), వడోదర (గుజరాత్), నాగపూర్ (మహారాష్ట్ర), చిత్తూరు (ఆంధ్రప్రదేశ్), చెన్నై (తమిళనాడు), హమీర్పూర్ (ఉత్తరప్రదేశ్), బొకారో మరియు హజారీబాగ్ (జార ండ్) లలో ప్రాజెక్టులు కొనసాగుతున్నాయి. ఇవి జల వనరులను పరిరక్షించడానికి, అలాగే పర్యావరణ సమతుల్యతను పునరుద్ధరించడానికి సహాయపడతాయి" అని హెచ్‌డీబీ ఫైనాన్షియల్ సర్వీసెస్ చీఫ్ పీపుల్ ఆపరేషన్స్ ఆఫీసర్ ఆశిష్ ఘట్నేకర్ తెలిపారు. జల సంరక్షణ, సుస్థిర నీటి నిర్వహణ పద్ధతులను ప్రోత్సహించడం లక్ష్యంగా వివిధ కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) కార్యక్రమాల్లో హెచ్‌డీబీఎఫ్ఎస్ చురుగ్గా పాల్గొంటోంది. ఇండోర్ (ఎంపీ), గురుగ్రామ్ (హర్యానా), భిల్వారా %డ% ఉదయ్‌పూర్ (రాజస్థాన్), ఉత్తర కర్ణాటక (కర్ణాటక), తిరుప్పూర్, చెన్నై మరియు కోయంబత్తూరు (తమిళనాడు)లో వివిధ ప్రాంతాల్లో జల వనరులను పునరుద్ధరించడానికి పర్యావరణ పరిరక్షణకు పాటుపడుతున్న ఎన్జీవోలకు హెచ్‌డీబీఎఫ్ఎస్ తోడ్పాటు అందించింది. 3,500 పైచిలుకు నీటి వనరుల నిర్మాణాల అభివృద్ధి కార్యక్రమాలు వీటిలో ఉన్నాయి.

## అమెజాన్ మినీటీవీలో యే ఫ్యామిలీ సీజన్ 3




ముంబై : అమెజాన్ మినీటీవీ- అమెజాన్ షాపింగ్ యాప్, ప్లేస్టోర్ మరియు ఫైర్‌టివిలో అమెజాన్ యొక్క ఉచిత వీడియో స్ట్రీమింగ్ సేవ, కుటుంబ నాటకం – టివిఎఫ్ యొక్క యే మేరీ ఫ్యామిలీ యొక్క మూడవ సీజన్ కోసం మనోహరమైన ట్రైలర్‌ను ఆవిష్కరించింది. 1995 వసంత ఋతువులో సెట్ చేయబడిన, మూడవ సీజన్ ప్రేక్షకులను ఒక సాధారణ భారతీయ ఇంటి కథకు జీవం పోసేటప్పుడు అవస్థి కుటుంబంతో కలిసి హృదయాన్ని కదిలించే జ్ఞాపకశక్తికి తీసుకువెళుతుందని హామీ ఇచ్చింది. తన కలల అంత పెద్ద హృదయంతో ఉన్న 11 ఏళ్ల కొంటె కుర్రాడు రిషి (అంగద్ రాజ్ పాత్రలో) ప్రపంచాన్ని చూస్తున్నప్పుడు, ఈ సీజన్‌లో జూహీ పర్మార్, రాజేష్ కుమార్ మరియు హేతల్ గదా కీలక పాత్రల్లో కనిపించనున్నారు.అవస్తీ కుటుంబం జీవితంలోని చిక్కుముళ్లను నావిగేట్ చేస్తున్నప్పుడు, ట్రైలర్ మిమ్మల్ని 90వ దశకంలోని వసంతకాలంలోకి తీసుకెళ్తుంది. ఇది ప్రతి క్షణం వెచ్చదనం, హాస్యం మరియు వ్యామోహాన్ని అందంగా మిళితం చేయడంతో మంచి పాత రోజులు మరియు విడదీయరాని స్నేహాల కోసం వ్యామోహాన్ని రేకెత్తిస్తుంది. బిగ్గరగా వినిపించే అలారం గడియారాలకు మేల్కొన్నప్పుడు మరియు మీ తోబుట్టువులతో సరదాగా పరిహాసాన్ని గెలుచుకోవడం మీ అతిపెద్ద ఫ్లెక్స్. కుటుంబ సాన్నిహిత్యంతో ఆ యుగంలో జీవితం ఎంత హుషారుగా మరియు సాదాసీదాగా ఉండేదో ట్రైలర్ చూపిస్తుంది.

నీర్జా పాత్రలో నటించిన జూహీ పర్మార్ ఈ ధారావాహికపై తన ఆలోచనలను పంచుకుంటూ "ఈ రోజుల్లో ప్రజలు సాపేక్షమైన కథాంశాలు మరియు పాత్రల కోసం చూస్తున్నారని నేను నమ్ముతున్నాను మరియు యే మేరీ ఫ్యామిలీ అనేది విభిన్నమైన భావోద్వేగాలను రేకెత్తించే ఒక ప్రదర్శన. 90ల నాటి నోస్టాల్జియాతో కూడిన అద్భుతమైన కథాంశాన్ని మిళితం చేస్తూ, మనమందరం అనుభవించిన భావోద్వేగాలు మరియు పరిస్థితులపై ప్రదర్శన చాలా ఎక్కువగా ఉంటుంది. గత సీజన్లలో వీక్షకుల నుండి మాకు లభించిన విపరీతమైన మద్దతును పరిశీలిస్తే, మూడవ సీజన్‌ను ప్రకటించినందుకు మేము సంతోషిస్తున్నాము. ఈ సీజన్ యొక్క దృక్కోణం మునుపటి సీజన్‌ల నుండి భిన్నంగా ఉంటుంది, ఎందుకంటే ఇది కుటుంబంలోని అతి పిన్న వయస్కుడైన 10 ఏళ్ల బాలుడిచే వివరించబడింది. ప్రదర్శనను రూపొందించేటప్పుడు ప్రేక్షకులు ఎంతగానో ఇష్టపడతారని ఆశిస్తున్నామన్నారు.

## ఐపిఎల్ సీజన్ చౌమాన్ హైదరాబాద్ ప్రత్యేక ఆఫర్



ఐపిఎల్ సీజన్ సీజన్ ప్రారంభమైనందున, మీరు మిస్ చేయకూడదనుకునే ప్రత్యేకమైన ఆఫర్‌తో మీ క్రికెట్ అనుభవాన్ని మరింత ఉత్తేజపరిచేందుకు చౌమన్ హైదరాబాద్ సిద్ధమవుతోంది. ఐపిఎల్ సీజన్ స్పెషల్ కాంబోను కేవలంరూ249కి పరిచయం చేస్తున్నారు , ఇది చౌమాన్ యాప్ వినియోగదారుల కోసం ప్రత్యేకంగా అందుబాటులో ఉంది.ఈ ఐపిఎల్ సీజన్ ప్రత్యేక కాంబో మీ వీక్షణ అనుభవాన్ని మెరుగుపరచడానికి జాగ్రత్తగా క్యూరేట్ చేయబడిన వంటకాల ఎంపికతో మీ క్రికెట్ వేడుకలను ఉద్ధరించేలా రూపొందించబడింది. రుచికరమైన డిలైట్స్ నుండి నోరూరించే విందుల వరకు, ఈ కాంబోలో మీరు గేమ్ యొక్క థ్రిల్‌ను ఆస్వాదించడానికి కావలసినవరూ 125 వరకు 50% తగ్గింపుతో పాటురూ 100 వరకు తక్షణ తగ్గింపును పొందండి మరియు మీ ఆర్డర్‌పై ₹25 క్యాష్‌బ్యాక్‌ను పొందండి. ఐపిఎల్ సీజన్ ఉత్సాహం కోసం చౌమాన్ హైదరాబాద్‌ను మీ గో-టు స్పాట్‌గా ఎంచుకున్నందుకు ధన్యవాదాలు తెలిపే మా మార్గం ఇది.

చౌమాన్ యాప్‌లో ప్రత్యేకంగా అందుబాటులో ఉండే ఈ ప్రత్యేక ప్రమోషన్‌ను కోల్పోకండి. మాదాపూర్ మరియు కూకట్‌పల్లిలో బ్రాంచ్‌లతో కూడిన చౌమాన్ హైదరాబాద్‌లో మాతో చేరండి మరియు రుచికరమైన ఆహారం మరియు సాటిలేని డీల్‌లతో ఐపిఎల్ సీజన్ సీజన్‌ను సద్వినియోగం చేసుకోండి. మరింత సమాచారం కోసం మరియు ఆఫర్‌ను పొందేందుకు చౌమాన్ యాప్‌ని డౌన్‌లోడ్ చేసుకోం

## చేతులు కలిపిన దిగ్గజాలు



మన దేశంలో నంబర్ 1, నంబర్ 2 సంపనులయిన ముకేష్ అంబానీ, గౌతమ్ అదానీ మధ్య వ్యాపారపరంగా గట్టి పోటీ ఉంది. ఒక్క గ్రీన్ ఎనర్జీ విషయంలో తప్ప, ఒకరి దందాలో మరొకరు వేలు పెట్టకుండా ఇప్పటివరకు బిజినెస్ చేసిన ఈ ఇద్దరు దిగ్గజాలు, తొలిసారిగా ఒక ప్రాజెక్ట్ కోసం చేతులు కలిపారు. ముకేష్ అంబానీ నేతృత్వంలోని రిలయన్స్ ఇండస్ట్రీస్ , గౌతమ్ అదానీకి చెందిన అదానీ పవర్‌తో మొట్టమొదటిసారిగా ఒప్పందం కుదుర్చుకుంది. అదానీ పవర్ లిమిటెడ్ పూర్తి స్థాయి అనుబంధ సంస్థ అయిన మహాన్ ఎనర్జెన్ లిమిటెడ్‌లో 26 శాతం వాటాను రిలయన్స్ ఇండస్ట్రీస్ కొనుగోలు చేసి, మార్కెట్ మొత్తాన్ని ఆశ్చర్యపరిచింది. మహాన్ ఎనర్జెన్ లిమిటెడ్‌లో ఒక్కొక్కటి రూ.10 ముఖ విలువ కలిగిన 5 కోట్ల ఈక్విటీ షేర్లను (మొత్తం పెట్టుబడి రూ.50 కోట్లు) రిలయన్స్ ఇండస్ట్రీస్ కొనుగోలు చేసింది. మహాన్ ఎనర్జెన్ పవర్ ప్లాంట్ నుంచి ఉత్పత్తయ్యే 500 మెగావాట్ల విద్యుత్‌ను రిలయన్స్ ఇండస్ట్రీస్ ఉపయోగించుకుంటుంది. ఇందుకోసం 20 ఏళ్ల పాటు విద్యుత్ కొనుగోలు ఒప్పందం (%ఖ్రాూ%) కుదుర్చుకుంది.దలాల్ స్ట్రీట్‌లో చీమ చిటుక్కుమన్నా కనిపెట్టే నేషనల్ మీడియా కూడా ఈ అగ్రిమెంట్ వాసనను పసిగట్టలేకపోయింది. రెండు కంపెనీల మధ్య అత్యంత గోప్యంగా సాగిన చర్చలు, కుదిరిన ఒప్పందం వ్యవహారమంతా వాటా కొనుగోలు తర్వాతే బయటకు వచ్చింది. అది కూడా ఈ రెండు కంపెనీలు అధికారికంగా ప్రకటించిన తర్వాతే వెల్లడైంది. గుజరాత్‌కు చెందిన ఈ ఇద్దరు బిలియనీర్ పారిశ్రామికవేత్తల మధ్య పొత్తు కుదరడం ఇదే తొలిసారి. ఆసియాలోని అత్యంత సంపన్నుల జాబితాలో మొదటి, రెండు స్థానాల కోసం పారిశ్రామికవేత్తలిద్దరు కొన్నేళ్లుగా పోటీ పడుతున్నారు. ముకేష్ అంబానీ చమురు %డ% గ్యాస్, రిటైల్, టెలికాం వ్యాపారాలు చేస్తుంటే.. గౌతమ్ అదానీ ఓడరేవులు, విమానాశ్రయాలు, బొగ్గు, మైనింగ్ వంటి వ్యాపారాలు చేస్తున్నారు. ఒక్క గ్రీన్ ఎనర్జీ బిజినెస్‌లోనే ఈ రెండు గ్రూపులు ప్రత్యర్థులుగా మారాయి. గుజరాత్‌లోని జామ్‌నగర్‌లో రిలయన్స్ నాలుగు గిగాఫ్యాక్టరీలను నిర్మిస్తుండగా... 2030 నాటికి ప్రపంచంలోనే అతి పెద్ద పునరుత్పాదక ఇంధన ఉత్పత్తిదారుగా అవతరించాలని అదానీ గ్రూప్ ఆకాంక్షిస్తోంది. ఇందుకోసం మూడు గిగాఫ్యాక్టరీలను కూడా ఏర్పాటు చేస్తోంది.మరో విశేషం ఏంటంటే... ఈ ఇద్దరికీ 5జి స్పెక్ట్రమ్ లైసెన్స్ ఉంది. అయితే, అంబానీ తరహాలో పబ్లిక్ నెట్‌వర్క్ కోసం అదానీ దానిని వినియోగించలేదు. అందుకే ఈ విషయంలో ఎలాంటి పోటీ లేదు.2022లో, అంబానీతో సంబంధం ఉన్న ఒక కంపెనీ ఎన్‌డిటివిలో తన వాటాను అదానీ గ్రూప్‌నకు విక్రయించింది. ఆ తర్వాత ఎన్‌డిటివిని కొనుగోలు చేయడం అదానీకి సులభమైంది. ఈ నెల ప్రారంభంలో, ముకేష్ అంబానీ చిన్న కుమారుడు అనంత్ అంబానీ ప్రి-వెడ్డింగ్ వేడుకలు జామ్‌నగర్‌లో జరిగితే, ఆ కార్యక్రమానికి గౌతమ్ అదానీ హాజరయ్యారు.

# ఎకానా క్రికెట్ స్టేడియంలో ఎస్‌బిఐ లైఫ్ భారీ 'హెల్మెట్'




కానా క్రికెట్ స్టేడియంలో ప్రముఖంగా అమర్చబడిన భారీ హెల్మెట్, మైదానంలో మరియు వెలుపల రక్షణ యొక్క ప్రాముఖ్యతకు ప్రతీకగా నిలుస్తుందిలక్నో, 29 మార్చి 2024: దేశంలో అత్యంత విశ్వసనీయమైన ప్రైవేట్ భీమా సంస్థలలో ఒకటైన ఎస్‌బిఐ లైఫ్ ఇన్సూరెన్స్, లక్నో సూపర్ జెయింట్స్ (ఎల్ఎస్‌జి)తో కలిసి లక్నోలోని జట్టు హోమ్ గ్రౌండ్ భారతరత్న శ్రీ అటల్ బిహారీ వాజ్‌పేయి ఎకానా క్రికెట్ స్టేడియం వద్ద అద్భుతమైన 'లార్జర్-దేన్-లైఫ్' హెల్మెట్ ఇన్‌స్టాలేషన్‌ను ఆవిష్కరించింది. 27 అడుగుల ఎత్తు మరియు 34 అడుగుల వెడల్పుతో ఆకట్టుకునే రీతిలోని ఈ హెల్మెట్ ఇన్‌స్టాలేషన్ స్టేడియం యొక్క ప్రధాన ద్వారం వద్ద ప్రముఖంగా ఉంచబడింది, ఇది స్టేడియం సందర్శించే క్రికెట్ అభిమానులకు మరియు నగర జనాభాకు విజువల్ ట్రీట్‌గా ఉంటుంది.గంభీరమైన రీతిలో భారీ స్థాయి లో నిర్మించిన ఈ హెల్మెట్ నిర్మాణం వెనుక ఉన్న లక్ష్యం ఏమిటంటే, ఆన్ ఫీల్డ్ మరియు ఆఫ్-ఫీల్డ్ రక్షణ యొక్క ప్రాముఖ్యత గురించి సంభాషణను ప్రోత్సహించడం ద్వారా జీవిత బీమా యొక్క ఆవశ్యకత %డ% ప్రాముఖ్యత గురించి అవగాహన పెంచడం. క్రికెట్ ప్రేమికుల దృష్టిని ఆకర్షిస్తూ, ప్రత్యేకమైన నిర్మాణం లక్నో నగరంలోని స్థానికులకు 'లైఫ్ ప్రొటెక్షన్ సే బడా కుచ్ నహీ' అని తెలియజేయడానికి ఉద్దేశించబడింది, దుర్ఘటనలు నుండి అవసరమైన రక్షణతో ఒకరి జీవితాన్ని రక్షించుకోవడం ను ఉద్ఘాటిస్తుంది.'లార్జర్ దేన్-లైఫ్' హెల్మెట్‌ను ఆవిష్కరణ కార్యక్రమం లో చీఫ్ అఫ్ బ్రాండ్, కార్పొరేట్ కమ్యూనికేషన్ %డ% సీఎస్ఆర్ , ఎస్‌బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ శ్రీ రవీంద్ర శర్మ తో పాటుగా లక్నో డిసిపి ట్రాఫిక్, శ్రీ సల్మంతజ్ జాఫర్ తాజ్ పాటిల్, శ్రీ కమలేష్ కుమార్ దీక్షిత్, డిసిపి ఉమెన్ క్రైమ్ సేఫ్టీ, లక్నోబీ మరియు శ్రీ రాహుల్ రాహి, ప్రాంతీయ డైరెక్టర్- లక్నో, ఎస్‌బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ మరియు ఇతర గౌరవనీయ ప్రముఖులు పాల్గొన్నారు లక్నో సూపర్ జెయింట్స్ యొక్క అధికారిక లీడ్ హెల్మెట్ పార్ట్‌నర్‌గా, ఎస్‌బిఐ లైఫ్ క్రికెట్ మైదానంలో హెల్మెట్ యొక్క రక్షిత పనితీరు మరియు వ్యక్తులు %డ% వారి ప్రియమైన వారి ఆర్థిక భవిష్యత్తును రక్షించడంలో భీమా యొక్క కీలక పాత్ర మధ్య సంబంధాన్ని నొక్కి చెప్పడం లక్ష్యంగా పెట్టుకుంది. హెల్మెట్, ఆటగాడిని ఫీల్డ్‌లో ఏవైనా ఎదురుదెబ్బల నుండి రక్షిస్తుంది, తద్వారా వారు ప్రమాదాల గురించి చింతించకుండా నమ్మకంగా ఆడవచ్చు మరియు తమ జట్టు లక్ష్యాన్ని సాధించగలరు. అదే విధంగా, జీవిత బీమా అనేది ఒక వ్యక్తి జీవితం లో ఉత్సాహపూరిత పాత్రను పోషిస్తుంది, ఇది వ్యక్తులు తమ కలలు %డ% ఆకాంక్షలను నమ్మకంగా కొనసాగించడానికి అనుమతిస్తుంది, అదే సమయంలో అనిశ్చిత సంఘటనల సందర్భంలో వారి ప్రియమైనవారి అవసరాలను ఏకకాలంలో కాపాడుతుంది.ఈ కార్యక్రమం గురించి ఎస్‌బిఐ లైఫ్ ఇన్సూరెన్స్, కార్పొరేట్ కమ్యూనికేషన్ %డ% సీఎస్ఆర్ , చీఫ్ అఫ్ బ్రాండ్ శ్రీ రవీంద్ర శర్మ మాట్లాడుతూ, "క్రికెట్ ప్రేమికులకు రక్షణ భావనను పరిచయం చేస్తూ, ఎకానా క్రికెట్ స్టేడియంలో 'లార్జర్-దేన్-లైఫ్' హెల్మెట్ ఇన్‌స్టాలేషన్ లక్నోలో శక్తివంతమైన సంభాషణ స్టార్టర్‌గా పనిచేస్తుంది. ఇది 'లైఫ్ కీ ప్రొటెక్షన్ సే బడా కుచ్ నహీ' అనే సందేశాన్ని వెల్లడిస్తుంది, ఇది కుటుంబ బాధ్యతలను చూసుకుంటూ తమ కలలను నెరవేర్చుకోవడానికి వ్యక్తులకు తగిన అవకాశాలను కల్పించాలనే మా బ్రాండ్ ఉద్దేశ్యాన్ని ప్రతిధ్వనిస్తుంది. క్రికెట్, క్రీడకు మించినది. చారిత్రక, సాంస్కృతిక, ఆర్థిక %డ% భావోద్వేగ అంశాలను సైతం ప్రతిబింబిస్తుంది , కాబట్టి ఇది ఈ అద్భుతమైన క్రీడ యొక్క అశేష అభిమానులతో కనెక్ట్ అవ్వడానికి మరియు ఫీల్డ్‌లో మరియు వెలుపల రక్షణ యొక్క ప్రాముఖ్యతపై అర్ధవంతమైన సంభాషణలను ప్రోత్సహించడానికి అవకాశాన్ని అందిస్తుంది. ప్రస్తుతం భారతదేశంలో బీమా ప్రవేశ రేటుతో, సురక్షితమైన ఆర్థిక భవిష్యత్తును నిర్మించడానికి, బీమా యొక్క ఆవశ్యకత %డ% ప్రాముఖ్యత గురించి అవగాహన పెంచడం గురించి మా ప్రయత్నాలను కొనసాగించడం చాలా కీలకం. %బూా+%తో మా సహకారం దేశవ్యాప్తంగా ఉన్న క్రికెట్ ఔత్సాహికులతో అర్ధవంతమైన సంబంధాన్ని పెంపొందించడానికి మరియు వారి అభిరుచిని కొనసాగించడానికి ఒక ప్రయత్నం" అని అన్నారు ఆయనే మాట్లాడుతూ , "ఈ భాగస్వామ్యం భీమా మరియు హెల్మెట్ యొక్క ప్రాముఖ్యత మధ్య సారూప్యతలను సజావుగా వివరిస్తుందని మేము నమ్ముతున్నాము, ఇది మైదానంలో మరియు వెలుపల రక్షణ యొక్క ప్రాముఖ్యతను హైలైట్ చేస్తుంది. లక్నో సూపర్ జెయింట్స్‌తో మా ప్రయాణం గురించి మేము ఆనందంగా ఉన్నాము. సంతోషకరమైన ప్రదర్శనలతో నిండిన సీజన్ కోసం ఎదురుచూస్తున్నాము. మేము దేశవ్యాప్తంగా బీమా అవగాహనను పెంపొందించడం కొనసాగిస్తున్నందున, జీవిత బీమా ద్వారా తమ ప్రియమైనవారి భవిష్యత్తును రక్షించేందుకు క్రికెట్ ప్రేమికులు తీసుకున్న చర్యలలో మా ప్రయత్నాలు అనువదించబడతాయని మేము ఆశిస్తున్నాము..." అని అన్నారు. క్రికెట్‌లో అత్యంత ఎక్కువగా కనిపించే ఆస్తులలో ఒకటైన హెల్మెట్, ప్రత్యేకించి దేశవ్యాప్తంగా ఉన్న క్రికెట్ అభిమానులకు రక్షణ మరియు సానుకూల మార్పును రేకెత్తించే నిబద్ధతను ప్రతీకాత్మకంగా నొక్కిచెప్పడానికి ఒక అసాధారణ అవకాశాన్ని ఎస్‌బిఐ లైఫ్‌కు అందిస్తుంది. హెల్మెట్ ప్లేయర్‌ను ఆన్-ఫీల్డ్ రిస్క్‌ల నుండి రక్షించినట్లే, జీవిత బీమా ఆర్థిక భద్రతను అందిస్తుంది, వ్యక్తులు తమ కలలను వెనుకడుగు వేయకుండా కొనసాగించేలా చేస్తుంది.

# గోల్డ్ డ్రాప్‌తో రంజాన్ రుచులు



హైదరాబాద్ : పవిత్ర రంజాన్ మాసపు ఉపవాసాలు జరుగుతు న్నాయి, ఇఫ్తార్ కోసం రుచి కరమైన విందులను సిద్ధం చేయ డానికి తెలంగాణలోని గృహాలు కూడా సిద్ధమయ్యాయి. ఈ సం వత్సరం, కిచెన్‌లలో విశ్వసనీ యమైన పేరు, గోల్డ్ డ్రాప్ ఈ రుచికరమైన వంటకాలను రూపొం దించడానికి సరైన భాగస్వామిగా నిలుస్తుంది.

హలీమ్: అసలైన హైదరాబాదీ వంటకాల చిహ్నం ఇది , గోధు మలు, మాంసం మరియు సుగం ధ ద్రవ్యాలను మిళితం చేసి నెమ్మదిగా వండుతారు. గోల్డ్ డ్రాప్ వంట నూనె, మాంసం మరియు సుగంధ ద్రవ్యాల బ్రౌనింగ్‌ని నిర్ధారిస్తుంది, అదే సమయంలో డిష్ యొక్క స్వాభావికమైన రుచిని నిలుపుతుంది.

లుక్మీ: నోటిలో కరిగి పోయే ఈ మాంసం డంప్లింగ్స్ హైదరాబాదీ ప్రత్యేకత. డీప్-ఫ్రైడ్ టు క్రిస్పీ పర్ఫెక్షన్ అనిపించే లుక్మి , ఆహ్లాదకరమైన రుచిని అందిస్తుంది. హైదరాబాదీ చికెన్ బిర్యానీ: ఈ సువాసనగల రైస్ డిష్, రంజాన్ మాసంలో ప్రధా నమైన వంటకాలలో ఒకటి . గోల్డ్ డ్రాప్ వంట నూనె, దాని అధిక స్మోక్ పాయిం ట్‌తో, ఆ సిగ్నేచర్ బిర్యానీ బేస్ కోసం ఉల్లిపాయల యొక్క ఖచ్చితమైన గోల్డెన్ కారామె లైజేషన్‌ను సాధించడానికి మిమ్మల్ని అనుమతిస్తుంది. ఉస్మానియా బిస్కెట్లు: ఈ నోటిలో కరిగిపోయే , షార్ట్‌బ్రెడ్ కుకీలు ఇఫ్తార్ విందుకు సంతోషకరమైన తోడుగా ఉం టాయి. ఒక కప్పు చాయ్‌తో అస్సలు వదలలేనట్టి కుకీ గా నిలుస్తుంది.

## బజాజ్ అలయన్జ్ లైఫ్ పాలసీపై మెరుగైన రుణాలు

పూణె : పాలసీదారులకు వారి ఆర్థిక లక్ష్యాలను చేరుకోవడానికి అవాంతరాలు లేని అనుభవాన్ని అందించడంపై దృష్టి సారించి, ప్రముఖ ప్రైవేట్ లైఫ్ ఇన్సూరెన్స్‌లో ఒకటైన బజాజ్ అలయన్జ్ లైఫ్ ఇన్సూరెన్స్, వారి పాలసీకి వ్యతిరేకంగా ప్రీ-అప్రూవ్డ్ లోన్‌ను అందించడానికి తన ప్రక్రియను డిజిటలైజ్ చేసింది. . రుణ ప్రక్రియను సులభతరం చేయడం, పూర్తి-డిజిటల్ మరియు పేపర్‌లెస్ సదుపాయం క్రెడిట్ స్కోర్ చెక్‌లను తొలగిస్తుంది, తక్కువ క్లిక్‌లతో రుణాలకు వేగంగా, పేపర్‌లెస్ యాక్సెస్‌ను అనుమతిస్తుంది. బజాజ్ అలియాంజ్ లైఫ్ తమ విలువైన కస్టమర్‌లకు స్తోమత కల్పించేలా పోటీ వడ్డీ రేటుతో వారు జారీ చేసిన జీవిత బీమా పాలసీలపై రుణాలను అందిస్తుంది.

బజాజ్ అలయన్జ్ లైఫ్ ఇన్సూరెన్స్, చీఫ్ ఆపరేషన్స్ %డ% కస్టమర్ ఎక్స్‌పీరియన్స్ ఆఫీసర్, రాజేష్ కృష్ణన్, మాట్లాడుతూ "బజాజ్ అలయన్జ్ లైఫ్ ఇన్సూరెన్స్‌లో, మేము చేపట్టే ప్రతి చొరవలో మేము మా కస్టమర్ మొదటి వాగ్దానానికి అనుగుణంగా జీవిస్తున్నాము. ఈ తత్వశాస్త్రం వెనుక, మా పునరుద్ధరించిన పాలసీ లోన్ ప్రాసెస్‌ను పరిచయం చేయడానికి మేము సంతోషిస్తున్నాము, ఇది మా కస్టమర్‌లు యాక్సెస్ చేయడాన్ని గతంలో కంటే సులభతరం చేస్తుంది. నిధులు. మా పూర్తి డిజిటల్ మరియు పేపర్‌లెస్ సిస్టమ్ క్రెడిట్ స్కోర్ చెక్‌ల ఇబ్బంది లేకుండా 24 గంటల్లో శీఘ్ర రుణ ఆమోదాలను నిర్ధారిస్తుంది. క్రమబద్ధీకరించబడిన విధానం ప్రక్రియను వేగవంతం చేయడమే కాకుండా పారదర్శకతను పెంపొందిస్తుంది, ప్రతి మలుపులో సమాచారంతో నిర్ణయాలు తీసుకునేలా వినియోగదారులను శక్తివంతం చేస్తుంది. మేము' మా కస్టమర్‌లు వారి జీవిత లక్ష్యాలను సాధించే ప్రయాణంలో వారిని శక్తివంతం చేయడానికి అంకితభావంతో ఉన్నాము." అని అన్నారు

# ఫ్యూజిఫిల్మ్ ఇండియా నుంచి అత్యాధునిక ఎండోస్కోపిక్



హైదరాబాద్ : డయాగ్నోస్టిక్ ఇమేజింగ్, సమాచార వ్యవస్థలలో అగ్రగామిగా ఉన్న ఫ్యూజిఫిల్మ్ ఇండియా, రాష్ట్రంలోని ప్రముఖ ఆస్పత్రులలో ఒకటైన యశోద ఆసుపత్రిలో మొట్టమొదటి సారిగా దేశంలోనే అద్భుతమైన ఎరిటా 850 డయాగ్నోస్టిక్ అల్ట్రాసౌండ్ సిస్టంను ప్రారంభించింది. ఎండోస్కోపిక్ టెక్నాలజీలలో గణనీయమైన పురోగామి అయిన ఈ హైటెక్ అల్ట్రాసౌండ్ వ్యవస్థ... ఈ ప్రాంతంలో జీర్ణశయాంతర వ్యాధులకు రోగనిర్ధారణ కచ్చితత్వం, ఇమేజ్ స్పష్టతను పెంచడం లక్ష్యంగా పెట్టుకుంది. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గ్యాస్ట్రోఎంటరాలజిస్టులకు శిక్షణ ఇవ్వడానికి యశోద ఆసుపత్రి ఒక కీలక కేంద్రంగా ఉంది. ఇది రోగి చికిత్సా ప్రమాణాలను ముందుకు తీసుకెళ్లడానికి ఈ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం కోసం జ్ఞానాన్ని వ్యాప్తి చేయడానికి సహాయపడుతుంది.

భారతదేశంలో సమకాలీన జీవనశైలి, మారుతున్న ఆహార అలవాట్ల వల్ల ప్రజల జీర్ణ సంబంధ ఆరోగ్యం క్రమంగా క్షీణిస్తోంది. జీర్ణశయాంతర (జీఐ) వ్యాధుల ప్రాబల్యం పెరుగుతోంది. ఈ జీఐ వ్యాధుల విషయంలో రోగులకు ప్రపంచ స్థాయి రోగనిర్ధారణ, చికిత్సా సేవలను అందించడంలో, ప్యాంక్రియాటిక్ సిస్ట్ డ్రైనేజీ వంటి చికిత్సలు చేయడంలో, క్యాన్సర్ కణజాలంలోకి లక్ష్యంగా మందులను పంపడంలో, శస్త్రచికిత్స లేకుండా అంతర్గత అవయవాల నుంచి కణజాలాన్ని తీసుకోవడంలో హైదరాబాద్ లోని యశోద ఆసుపత్రిలోని ఫ్యూజిఫిల్మ్ ఇండియా వారి ఎరిటా 850 ఎండోస్కోపిక్ అల్ట్రాసౌండ్ మిషన్ ఒక ముఖ్యమైన అడుగు.

ఎండోస్కోపిక్ అల్ట్రాసౌండ్ (ఈయూఎస్) అనేది జీర్ణ (జీర్ణశయాంతర) మార్గం, సమీప అవయవాలను ప్రభావితం చేసే నష్టాలను అంచనా వేయడానికి ఉపయోగపడే మినిమల్లీ ఇన్వేజివ్ టెక్నిక్. అధిక-ఫ్రీక్వెన్సీ ధ్వని తరంగాలను ఉపయోగించి, ఈయూఎస్ ఊపిరితిత్తులు, ప్యాంక్రియాస్, పిత్తాశయం, కాలేయం, శోషరస కణుపుల్లాంటి ప్రభావిత ప్రాంతాల సవివర చిత్రాలను ఇది అందిస్తుంది. ఈ అనువర్తనం దీర్ఘకాలిక ప్యాంక్రియాటైటిస్, పిత్త నాళాలలో రాళ్ళు లేదా శిథిలాలు, ఉదరంలో కణితులు లేదా గాయాల వంటి సమస్యలను నిర్ధారించడానికి ఖచ్చితమైన ఇమేజింగ్ అందిస్తుంది. అందువల్ల, ఫ్యూజిఫిల్మ్ ఇండియా వారి ఎరిటా 850 అల్ట్రాసౌండ్ వ్యవస్థ ఉదర లోతుల్లో అత్యంత స్పష్టమైన అల్ట్రాసౌండ్ చిత్రాలను అందించే ఇమేజింగ్ టెక్నాలజీ.

అధిక-స్థాయి కచ్చితత్వం, మెరుగైన పనితీరు, పూర్తిస్థాయి పరీక్ష కచ్చితత్వాన్ని నిర్ధారించే బహుముఖ రోగనిర్ధారణ లాంటి పురోగతితో ఎండోస్కోపిక్ రోగ నిర్ధారణ సామర్థ్యాలను విప్లవాత్మకంగా మారుస్తుంది.

ఈ సందర్భంగా ఫ్యూజిఫిల్మ్ ఇండియా ఎండోస్కోపీ విభాగం అధిపతి ధీరజ్ చౌధరి మాట్లాడుతూ, "ఫ్యూజిఫిల్మ్ ఇండియాలో, దేశవ్యాప్తంగా జీవన నాణ్యతను పెంపొందించడానికి అత్యాధునిక వైద్య ఆవిష్కరణలు, సాంకేతికతలను అభివృద్ధి చేయడానికి మేము కట్టుబడి ఉన్నాము. హైదరాబాద్ లో ఎరిటా 850ని ఏర్పాటు చేయడం ఈ ప్రయత్నానికి నిదర్శనం, నగరంలోని రోగులకు క్యాన్సర్ స్టేజింగ్, యశోద ఆసుపత్రిలో అధిక-నాణ్యత కలిగిన డయాగ్నొస్టిక్ ఇమేజింగ్ కోసం కీలకమైన మద్దతు దీనివల్ల లభిస్తుంది. అత్యంత స్పష్టమైన అల్ట్రాసౌండ్ చిత్రాలు దీనిద్వారా లభిస్తాయి. టెక్నీషియన్లు, రోగుల కోసం ఇంటిగ్రేటెడ్ ప్రక్రియలతో, భారతదేశంలో మెరుగైన వైద్య వ్యవస్థలను అందించడం, రోగి సంరక్షణకు దోహదం చేయడం మా లక్ష్యం. హెల్త్ కేర్ టెక్నాలజీలో మా నిరంతర ఆవిష్కరణలతో, ఆరోగ్య స్పృహ కలిగిన భారతదేశాన్ని పెంపొందించడానికి మేము కృషి చేస్తాము" అని తెలిపారు.

## హ్యుందాయ్ మోటార్ ఇండియా ఫౌండేషన్ - గోస్పోర్ట్స్ ఫౌండేషన్

# సమర్ధ్ పారా-స్పోర్ట్స్ ప్రోగ్రామ్




గురుగ్రామ్ : హ్యుందాయ్ మోటార్ ఇండియా ఫౌండేషన్మ రియు గోస్పోర్ట్స్ ఫౌండేషన్ కలిసి 'సమర్త్ పారా-స్పోర్ట్స్ ప్రోగ్రామ్'ను ప్రారంభించాయి. హ్యుందాయ్ మోటార్ ఇండియా సామాజిక చొరవ – 'సమర్త్ బై హ్యుందాయ్' గొడుగు కింద ప్రారంభించబడిన, 'సమర్త్ పారా-స్పోర్ట్స్ ప్రోగ్రామ్', భారతదేశం యొక్క తరువాతి తరం పారాలింపిక్ స్టార్‌లను గుర్తించి, వారికి శిక్షణ ఇవ్వడానికి ఉద్దేశించిన ఒక సమగ్ర కార్యక్రమం.

హ్యుందాయ్ మోటార్ ఇండియా ఫౌండేషన్ 'ప్రోగ్రెస్ ఫర్ హ్యూమానిటీ' విజన్ మరియు అథ్లెట్ల అభివృద్ధిలో గోస్పోర్ట్స్ ఫౌండేషన్ స్థాపించిన ట్రాక్ రికార్డ్‌కు అనుగుణంగా, సమర్థ్ పారా-స్పోర్ట్స్ ప్రోగ్రామ్ పారా-అథ్లెట్‌ల కోసం ఒక సమగ్ర వేదికను సృష్టించడంతోపాటు అవకాశాలను సృష్టించడం మరియు భారతీయ భవిష్యత్తుపై శాశ్వత ముద్ర వేయడం లక్ష్యంగా పెట్టుకుంది. పారా-క్రీడలు.

సమర్థ్ పారా-స్పోర్ట్స్ ప్రోగ్రామ్‌పై వ్యాఖ్యానిస్తూ, హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ కార్పొరేట్ వ్యవహారాల ఏవిపి %డ% వర్టికల్ హెడ్ శ్రీ పునీత్ ఆనంద్ ఇలా అన్నారు, "హ్యుందాయ్ మోటార్ ఇండియాలో మేము భారతదేశం యొక్క పురోగతికి మా నిబద్ధతలో స్థిరంగా ఉంటాము మరియు అపరిమితమైన అవకాశాలను అందించడంలో విశ్వసిస్తున్నాము. పౌరులకు. భారతదేశంలోని మా సామాజిక కార్యక్రమాలన్నీ "కొనసాగించు" మా గ్లోబల్ సిఎస్‌వి దిశకు అనుగుణంగా ఉంటాయి. "సమర్త్ పారా-స్పోర్ట్స్ ప్రోగ్రామ్" ద్వారా సమగ్రత మరియు శ్రేష్ఠత యొక్క స్ఫూర్తిని జరుపుకుంటూ, పారా-అథ్లెట్లకు సాధికారత కల్పించడానికి మేము గోస్పోర్ట్స్ ఫౌండేషన్‌తో భాగస్వామ్యం చేసాము. మా సమిష్టి దృష్టి మరింత సమగ్ర సమాజానికి మార్గం సుగమం చేయడం, ఇక్కడ ప్రతి వ్యక్తి, సామర్థ్యంతో సంబంధం లేకుండా, అభివృద్ధి చెందడానికి అవకాశం ఉంది. ఈ సహకారం ద్వారా, మేము రాబోయే మూడేళ్లలో 20 మంది పారా-అథ్లెట్‌లను గుర్తించడం, పోషించడం మరియు వారికి మద్దతు ఇవ్వడం, ప్రపంచ స్థాయిలో రాణించడానికి అవసరమైన వనరులు మరియు మార్గదర్శకత్వంతో వారిని సన్నద్ధం చేయడం కోసం అంకితభావంతో ఉన్నాము. ఈ అథ్లెట్లు భారతదేశం యొక్క తిరుగులేని స్ఫూర్తికి ప్రాతినిధ్యం వహించడమే కాకుండా వారి ధైర్యం మరియు సంకల్పంతో అసంఖ్యాకమైన ఇతరులను కూడా ప్రేరేపిస్తారు. గో స్పోర్ట్స్ ఫౌండేషన్‌తో కలిసి, మేము సాధికారత, స్థితిస్థాపకత మరియు విజయవంతమైన ప్రయాణాన్ని ప్రారంభించాము, ఉజ్వలమైన, మరింత సమగ్ర భవిష్యత్తు కోసం హ్యుందాయ్ విజన్ యొక్క నిజమైన సారాంశాన్ని పొందుపరిచాము.

గోస్పోర్ట్స్ ఫౌండేషన్ ప్రోగ్రామ్ డైరెక్టర్ శ్రీ అరుణ్ కార్తీక్ మాట్లాడుతూ, "గోస్పోర్ట్స్ ఫౌండేషన్ సమగ్రత మరియు సమానత్వానికి నిబద్ధతతో, సమర్థ్ పారా స్పోర్ట్స్ ప్రోగ్రామ్ యువ, ఔత్సాహిక పారా-అథ్లెట్‌ల కోసం ఒక పరివర్తన వేదికను ఏర్పాటు చేసింది. ఈ కార్యక్రమం కేవలం ప్రతిభను పెంపొందించడానికి మించినదిబీ ఇది వారి మొత్తం అభివృద్ధిపై దృష్టి సారించి, క్రీడా నైపుణ్యం వైపు వారి ప్రయాణాలలో వారికి శక్తినిస్తుంది. అర్హులైన ప్రతిభావంతులకు వారు అర్హులైన అవకాశాలను అందించడం ద్వారా, వ్యక్తులను శక్తివంతం చేయడంతో పాటు ప్రపంచ వేదికపై భారతదేశం యొక్క స్థాయిని పెంచడం మా లక్ష్యం. ఇది ఒక ముఖ్యమైన ముందడుగు, మరియు ఈ పరివర్తన ఉద్యమంలో ముందంజలో ఉన్నందుకు మేము సంతోషిస్తున్నామన్నారు.

# దుబాయ్‌లో వేసవి వినోదం



వసంత ఋతువు యొక్క ప్రకాశవంతమైన రంగులు, బంగారు రంగులోకి మారినప్పుడు, దుబాయ్ అంతులేని అవకాశాలను అందిస్తుంది. థ్రిల్ కోరుకునే వారైనా, ఆహారాన్ని ఇష్టపడే వారైనా లేదా ప్రకృతి ప్రేమికులైనా, దుబాయ్‌లో ప్రతి ఒక్కరికీ ఏదో ఒకటి ఉంటుంది. దుబాయ్‌లో మీ వేసవి సెలవులను సద్వినియోగం చేసుకోవడానికి, దుబాయ్ మాయాజాలంలో చక్కటి గైడ్‌ను అందిస్తున్నాము.

గంభీరమైన ఎడారి దిబ్బలపై ప్రత్యేకమైన హాట్ ఎయిర్ బెలూన్ రైడ్‌తో దుబాయ్‌లో మరపురాని ప్రయాణాన్ని ప్రారంభించండి. ఉల్లాసకరమైన అనుభవం కోసం బెలూన్ అడ్వెంచర్స్‌తో సాహసయాత్రను ప్రారంభించవచ్చు. అలాగే బచీర్ వద్ద, ఐస్ క్రీం యొక్క ఆహ్లాదకరమైన స్కూప్‌లను ఆస్వాదించండి. ఈ లెబనీస్ ఐస్ క్రీం లో నిమ్మకాయ పుదీనా మరియు గులాబీ లౌకౌమ్ వంటి ప్రాంతీయ రుచులను కూడా జోడించటం వల్ల విలక్షణమైన రుచిని అభిమానులు ఇష్టపడతారు. ఇక దుబాయ్‌లోని ప్రధాన వాటర్‌పార్క్ గమ్యస్థానమైన ఆక్వావెంచర్‌లో ఉల్లాసకరమైన ప్రయాణానికి సిద్ధంగా ఉండండి! 105 స్లయిడ్‌లు మరియు రైడ్‌లతో అన్ని వయస్సుల వారికి వినోదాన్ని అందించే ప్రాంగణమిది. దుబాయ్ ఎడారులలోని బంగారు ఇసుకలో డూన్ బగ్గీలు లేదా క్వాడ్ బైక్‌ల పై ప్రయాణించి కొత్త అనుభూతి పొందవచ్చు. కనుచూపు మేరలో బంగారు ఇసుకలు విస్తరించి ఉన్న కైట్ బీచ్ లో మీరు ఆనందకరమైన విశ్రాంతిని కోరుతున్నా లేదా ఉత్కంఠభరితమైన వాటర్ స్పోర్ట్స్‌ను కోరుతున్నా, మరపురాని రోజును వాగ్దానం చేస్తుంది.

## కేశవరావు, కడియం శ్రీహరిలపై దాసోజు శ్రవణ్ తీవ్ర ఆగ్రహం

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: కాంగ్రెస్ పార్టీలో చేరిన దానం నాగేందర్, చేరాలని నిర్ణయించుకున్న కె.కేశవరావు, కడియం శ్రీహరిలపై బీఆర్ఎస్ నేత దాసోజు శ్రవణ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు పదవులన్నీ అనుభవించి... పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు వదిలివెళ్లడం ఏమిటి? అని ప్రశ్నించారు. ఏమాత్రం ఇంగితం ఉన్నా పార్టీ ఇచ్చిన పదవులకు రాజీనామా చేసి వెళ్లాలని డిమాండ్ చేశారు. పార్టీని వీడుతున్న వారికి ప్రజలు గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. బుగ్గ కార్లలో తిరిగి పదేళ్లు అధికారంతో వచ్చిన హోదాను, డబ్బును, అధికారాన్ని వాడుకొని పార్టీ మారుతారా? అని ప్రశ్నించారు. దానం నాగేందర్ తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయకుండా ఎంపీగా ఎలా పోటీ చేస్తున్నారు? అని ప్రశ్నించారు. ఒక పార్టీ నుంచి ఎమ్మెల్యేగా గెలిచి మరో పార్టీ నుంచి ఎంపీగా పోటీ చేస్తే అనర్హత వేటు పడుతుందన్నారు. ఒకేసారి రెండు పడవల మీద ప్రయాణం ఎలా కుదురుతుందో చెప్పాలన్నారు. అలాంటి వారు మునిగిపోక తప్పదన్నారు. కేసీఆర్ తనకు దేవుడిలాంటి వాడని దానం నాగేందర్ అన్నారని అదే సమయంలో సీఎం రేవంత్ రెడ్డి ఇష్టం వచ్చినట్లు తిట్టారన్నారు. ఎవరైనా దేవుడి వద్ద ఉంటారా? తిట్టిన వారి వద్దకు వెళతారా? అని మండిపడ్డారు. కాంగ్రెస్ కష్టకాలంలో ఉన్నప్పుడు బీఆర్ఎస్లోకి వచ్చారని... బీఆర్ఎస్ కష్టకాలంలో ఉన్నప్పుడు మళ్లీ కాంగ్రెస్లోకి వెళుతున్నారన్నారు.



# ముమ్మాటికీ మోడీ సర్కార్ పనే?




● మళ్లీ నోటీసులు..! అసలు, వడ్డీ కలిసి ఈసారి.. ● కాంగ్రెస్ పార్టీకి మింగుడుపడని ఐటీ వ్యవహారం
● ఎన్నికల వేళ ప్రతిపక్ష పార్టీని ఆర్థికంగా ఇబ్బందులు గురిచేస్తోందని మండిపాటు

న్యూఢిల్లీ... లోక్సభ ఎన్నికల వేళ ఐటీ వ్యవహారం కాంగ్రెస్ పార్టీకి మింగుడుపడటం లేదు. ఈ అంశంలో ఆ పార్టీకి వరుసగా ఎదురు దెబ్బలు తగులుతున్నాయి. తాజాగా ఆ పార్టీకి ఐటీ శాఖ మరోసారి నోటీసులు ఇచ్చింది. నోటీసుల విషయాన్ని కాంగ్రెస్ అడ్వకేట్, ఎంపీ వివేక్ తంఖా శుక్రవారం తెలిపారు.

తమపై ఐటీ శాఖ ప్రక్రియను నిలిపివేయాలంటూ కాంగ్రెస్ పార్టీ వేసిన పిటిషన్ను ఢిల్లీ హైకోర్టు కొట్టేసింది. వెంటనే ఆ పార్టీకి నోటీసులు ఇచ్చింది ఐటీ శాఖ. 2017-18 నుంచి 2020-21 వరకు సంబంధించిన పెనాల్టీ, వడ్డీ కలిసి 1700 కోట్ల రూపాయలను తేల్చింది. దీనిపై కాంగ్రెస్ మండిపడింది. నేరుగా నోటీసులు ఇవ్వడంపై ఎంపీ వివేక్ తంఖా మండిపడ్డారు. ఇది ముమ్మాటికీ అప్రజాస్వామిక చర్యగా వర్ణించారు. ఎన్నికల వేళ ప్రతిపక్ష పార్టీని ఆర్థికంగా ఇబ్బందులు గురిచేయడానికి మోదీ సర్కార్ ప్లాన్ చేసినట్టు దుయ్యబట్టారు. దీనిపై చట్టపరంగా ఫైట్ చేస్తామన్నారు. ఐటీ శాఖను ఉపయోగించుకుని కాంగ్రెస్ సహా భావసారూప్యత కలిగిన విపక్ష పార్టీలను కాషాయ పార్టీ లక్ష్యంగా చేసుకుంటోందని.. ఈ పన్ను ఉగ్రవాదాన్ని వెంటనే ఆపాలని డిమాండ్ చేసింది. ఐటీ శాఖ నుంచి వచ్చిన తాజా నోటీసులపై కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ జైరాం రమేశ్, పార్టీ కోశాధికారి అజయ్ మాకెన్లు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. పన్ను చట్టాలను భాజపా తీవ్రంగా ఉల్లంఘిస్తోంది. అందుకు ఆ కాషాయ పార్టీ నుంచి రూ.4600 కోట్లు వసూలు చేయాలి. అసంబద్ధ కారణాలతో పాత రిటర్నులను తిరిగి తెరిచి కాంగ్రెస్ పార్టీపై ఐటీ శాఖ దుష్ప్రచారానికి పాల్పడుతోంది అని అజయ్ మాకెన్ పేర్కొన్నారు. కాంగ్రెస్తో పాటు విపక్ష పార్టీలను లక్ష్యంగా చేసుకునేందుకు ఐటీశాఖను భాజపా పావుగా వాడుకుంటోందని ఆరోపించారు. ఈ వ్యవహారంపై కాంగ్రెస్ పార్టీ సుప్రీం కోర్టును ఆశ్రయిస్తుందన్నారు.

ఎలక్టోరల్ బాండ్ల స్కాంను ఉపయోగించి భాజపా రూ.8200 కోట్లు వసూలు చేసింది. పన్ను ఉగ్రవాదంలో ఆ పార్టీ నిమగ్నమైంది. కాంగ్రెస్ను ఆర్థికంగా కుంగదీసేందుకు ప్రయత్నం జరుగుతోంది. కానీ, మేం భయపడే ప్రసక్తే లేదు అని జైరాం రమేశ్ స్పష్టం చేశారు. రానున్న లోక్సభ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రచారాన్ని కొనసాగిస్తుందని, పార్టీ ఇచ్చిన హామీలను ప్రజల్లోకి తీసుకెళ్తామన్నారు.

2017 నుంచి 2021 మధ్య కాలానికి ఆదాయపు పన్ను విభాగం చేపట్టిన పునఃపరిశీలన ప్రక్రియను నిలిపివేయాలంటూ కాంగ్రెస్ దాఖలు చేసిన పిటిషన్లను గురువారం దిల్లీ హైకోర్టు కొట్టేసింది. ఆ మరుసటి రోజే 2017-18, 2020-21 మదింపు సంవత్సరాలకు సంబంధించి పెనాల్టీ, వడ్డీ వసూలుకు రూ.1800 కోట్లకుపైగా డిమాండ్ నోటీసులను ఐటీ పంపించింది. ఆదాయపు పన్ను శాఖ చేపట్టిన ప్రక్రియను నిలిపివేయాలంటూ కాంగ్రెస్ పార్టీ గురువారం హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. మదింపు ప్రక్రియ చేపట్టేందుకు అవసరమైన ఆధారాలు ఐటీ అధికారుల వద్ద ఉన్నాయని, ఈ విషయంలో తాము జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసింది. గతంలోనూ 2014 నుంచి 2017 వరకు సంబంధించిన ఐటీ వ్యవహారాలపై న్యాయస్థానం తిరస్కరించింది. ఇప్పటికే కాంగ్రెస్ బ్యాంకు ఖాతాల నుంచి దాదాపు 135 కోట్ల రూపాయలను రికవరీ చేసుకుంది ఐటీ విభాగం.

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి

● మర్యాదపూర్వకంగా ముఖ్యమంత్రి నివాసంలో కలిసిన బీఆర్ఎస్ నేత
● రేవంత్ రెడ్డిని కలిసిన నిజామాబాద్ లోక్ సభ అభ్యర్థి జీవన్ రెడ్డి
● సీఎంతో ఆదిలాబాద్ అభ్యర్థి ఆత్రం సుగుణ, ఖానాపూర్ ఎమ్మెల్యే సమావేశం



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని పలువురు బీఆర్ఎస్ నేతలు కలిశారు. శుక్రవారం సీఎం నివాసంలో బీఆర్ఎస్ నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి, ఎలక్షన్ రెడ్డి కలిశారు. వీరు మర్యాదపూర్వకంగా ముఖ్యమంత్రిని కలిశారు. ఇటీవల పలువురు బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు. ఇలాంటి సమయంలో ముఖ్య నేతలు ముఖ్యమంత్రితో కలవడం ప్రాధాన్యత సంతరించుకుంది.

**ముఖ్యమంత్రిని కలిసిన లోక్ సభ అభ్యర్థులు**

సీఎం రేవంత్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ లోక్ సభ అభ్యర్థులు ఆయన నివాసంలో కలిశారు. నిజామాబాద్ లోక్ సభ నియోజకవర్గ పార్టీ అభ్యర్థి జీవన్ రెడ్డి సీఎంతో పాటు కాంగ్రెస్ పార్టీ తెలంగాణ వ్యవహారాల ఇంచార్జ్ దీపాదాస్ మున్షీని కలిశారు. ఆదిలాబాద్ అభ్యర్థి ఆత్రం సుగుణ, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు మర్యాదపూర్వకంగా కలిశారు.

# దేశమంతటా ఏఐ ఉండాలి



## బిల్ గేట్స్‌తో ప్రధాని మోడీ కబుర్లు

న్యూఢిల్లీ... ప్రముఖ టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ అధినేత బిల్ గేట్స్ ప్రధానమంత్రి నరేంద్ర మోడీతో భేటీ అయ్యారు. వీరిద్దరు కలిసి టీ తాగుతూ ప్రపంచానికి సంబంధించిన కబుర్లు చెప్పుకున్నారు. భారత్ పర్యటనలో ఉన్న బిల్ గేట్స్ ప్రధానిని కలిశారు. ఈ సందర్భంగా కొన్ని గంటలపాటు ఆయన కలిసి చాలా విషయాలను చర్చించారు. తాజాగా వీరిద్దరికి సంబంధించిన సంభాషణ వీడియోను విడుదల చేశారు. ఈ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. అసలు గంటల ప్రధాని, బిల్ గేట్స్ ఏం మాట్లాడుకున్నారో తెలుసుకుందాం. ప్రస్తుతం ప్రపంచాన్ని నడిపిస్తున్న ఏఐ టెక్నాలజీపై ప్రధాని మోడీ, బిల్ గేట్స్ చర్చించుకున్నారు. నమో యాప్ లో ఏఐ వాడకం గురించి కూడా ప్రధాని ప్రస్తావించారు. డిజిటలైజేషన్ తో భారత్ చాలా వేగంగా అభివృఎద్ధి చెందుతుందని అన్నారు. మరోవైపు 2023లో భారత్ లో జరిగిన జీ20 సదస్సుపై కూడా మోడీ ప్రస్తావించారు.-

జీ20 సమావేశంలో ఏఐ టెక్నాలజీ గురించి వివరించినట్లు తెలిపారు. మరోవైపు ఏఐతో మోడీపై డీప్ ఫేక్ వీడియోలు కూడా చేసినట్లు ఆయన బిల్ గేట్స్తో జరిగిన సంభాషణలో ప్రస్తావించారు. . ప్రధాని మోదీ, టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ అధినేత బిల్గేట్స్ శుక్రవారం చాయ్ పే చర్చలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిజిటల్ టెక్నాలజీ సహా పలు రంగాలపై వీరిద్దరూ చర్చించారు.

డీప్ఫేక్తో నా గొంతునూ అనుకరించారు..

సాంకేతికతను అందిపుచ్చుకోవడానికి నేను ఇష్టపడతా. ఇందులో నేను నిపుణుడిని కాదు. కొత్త విషయాలను తెలుసుకోవడానికి చాలా ఉత్సుకతతో ఉంటా. మా అధ్యక్షతన జరిగిన జీ20 సదస్సులో ఏఐ టెక్నాలజీని వినియోగించుకున్నాం. కృత్రిమ మేధతో హిందీలో చేసిన నా ప్రసంగాన్ని తమిళంలోకి అనువదించాం. ఏఐ శక్తిమంతమైనదే. కానీ.. దాన్ని మ్యాజిక్ టూల్గా ఉపయోగిస్తే అది తీవ్ర పరిణామాలకు దారితీస్తుంది. సరైన శిక్షణ లేకుండా దీన్ని అందిస్తే దుర్వినియోగం చేసే ప్రమాదం ఉంది. తప్పుడు వ్యక్తుల చేతుల్లో పడితే వక్రమార్గంలో పయనిస్తుంది. భారత్ లాంటి ప్రజాస్వామ్య దేశంలో డీప్ఫేక్ను ఎవరైనా వినియోగించొచ్చు. డీప్ఫేక్తో నా గొంతును కూడా అనుకరించారు అని మోదీ తెలిపారు.

దీనికి బిల్గేట్స్ బదులిస్తూ.. కృత్రిమ మేధ వినియోగంలో మనం ప్రారంభ దశలో ఉన్నాం. మనం కష్టం అనుకున్నవి సులువుగా చేస్తుంది. తేలికని భావించే వాటిలో విఫలమవుతోంది. ఏఐ అనేది పెద్ద అవకాశం. దాంతో కొన్ని సవాళ్లూ ఉన్నాయి అని అన్నారు. అప్పుడు మోదీ స్పందిస్తూ.. డీప్ఫేక్ కంటెంట్ ఏఐతో సృష్టించారని గుర్తించడం చాలా అవసరం. అందుకోసం కంటెంట్కు వాటర్మార్క్ ఉంటే బాగుంటుంది అని అభిప్రాయపడ్డారు. అప్పుడు ఎవరూ దీన్ని తప్పుదోవ పట్టించలేరని పేర్కొన్నారు.

నమో యాప్లో బిల్గేట్స్ సెల్ఫీ..

ఈ సందర్భంగా నమో యాప్లో ఏఐ వినియోగంపై గేట్స్కు ప్రధాని అవగాహన కల్పించారు. ఈ యాప్లో సెల్ఫీ తీసుకుంటే అందులో ఉన్న ముఖాన్ని గుర్తించి ఆ వ్యక్తి పాత ఫొటోలను రిట్రవ్ చేస్తుందని చెప్పారు. తన ఫోన్ను గేట్స్కు ఇచ్చి నమో యాప్లో సెల్ఫీ దిగమని చెప్పారు. ఆ తర్వాత గతంలో వీరిద్దరూ దిగిన పలు ఫొటోలు రావడాన్ని ప్రధాని చూపించారు. డిజిటల్ రంగంలో భారత్ చాలా మార్పులు తీసుకొచ్చింది. నమో డ్రోన్ దీదీ పథకం విజయవంతంగా అమలవుతోంది. ఒకప్పుడు సైకిల్ నడపడం కూడా రాని మహిళలు.. ఇప్పుడు పైలట్లుగా, డ్రోన్లు ఆపరేట్ చేసే స్థాయికి ఎదిగారు. చిరు ధాన్యాల వల్ల అధిక ప్రయోజనం కలుగుతుంది. తక్కువ నీటితో ఎరువులు లేకుండా వీటిని సాగు చేయొచ్చు. దీంతో చిన్న రైతుల జీవితాల్లో మార్పులు వచ్చాయి. డిజిటల్ సాంకేతికతతో సామాన్యులకు కూడా ప్రభుత్వంలో భాగస్వామ్యం లభిస్తుంది. ఒకప్పుడు ప్రభుత్వానికి, పేదలకు మధ్య అంతరం ఉండేది. ఇప్పుడు డిజిటల్ టెక్నాలజీతో నేరుగా ప్రభుత్వం నుంచే పేదవాడికి అన్నీ అందుతున్నాయి అని బిల్గేట్స్కు మోదీ వివరించారు.

ఈ నేపథ్యంలో మోడీ మాట్లాడుతూ.. నేను కొత్త విషయాలు తెలుసుకోవడానికి చాలా ఇష్టపడతాను. అదేవిధంగా టెక్నాలజీని వాడడంలోను ముందుంటాను. అయితే ఇదే సమయంలో జీ20 సమావేశంలో ఏఐ టెక్నాలజీని అద్భుతంగా వాడుకున్నాం. ఏఐతో హిందీలో నేను చేసిన ప్రసంగాన్ని తమిళంలోకి ట్రాన్స్ లేట్ చేయించాం. అయితే ఇలా చేయడం బాగానే ఉంది. ఏఐ భారత దేశమంతటా ఉండాలి. ఏఐ చాలా శక్తివంతమైంది. దీన్ని జాగ్రత్తగా ఉపయోగించాలి. దీనిని ఒక మ్యాజిక్ టైల్ లాగా ఉపయోగిస్తే అనేక సమస్యలు ఎదురవుతాయి. ఇది కనుక తప్పుడు వ్యక్తుల చేతుల్లోకి వెళితే తీవ్ర పరిణామాలు ఎదుర్కొవాల్సి వస్తుంది. ఇప్పటికే డీప్ ఫేర్ తో నా గొంతును కూడా మార్చారు అని తెలిపారు.

మోడీ వ్యాఖ్యలకు బిల్ గేట్స్ సమాధానం ఇచ్చారు. మనం ప్రస్తుతం ఏఐ వినియోగంలో ఫస్ట్ స్టెప్ లో మాత్రమే ఉన్నాం అన్నారు. టెక్నాలజీ అనేది చాలా పెద్దది. దాంతో ఎన్నో సమస్యలు, సొల్యూషన్స్ రెండు ఉంటాయి అని బిల్ గేట్స్ వ్యాఖ్యానించారు.

## సీఎం రేవంత్ రెడ్డికి బండి సంజయ్ లేఖ

● సిరిసిల్ల నేత కార్మికుల బకాయిలను వెంటనే విడుదల చేయాలన్న బండి సంజయ్
● రాష్ట్ర ప్రభుత్వం ఆర్డర్లు ఇచ్చి సిరిసిల్ల వస్త్ర పరిశ్రమను ఆదుకోవాలని సూచన
● విద్యుత్ సబ్సిడీలను కొనసాగించాలని విజ్ఞప్తి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి:తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ శుక్రవారం బహిరంగ లేఖ రాశారు. సిరిసిల్ల నేత కార్మికుల బకాయిలను వెంటనే విడుదల చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం ఆర్డర్లు ఇచ్చి సిరిసిల్ల వస్త్ర పరిశ్రమను ఆదుకోవాలని, విద్యుత్ సబ్సిడీలను కొనసాగించాలని కోరుతూ ఈ లేఖ రాశారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమలో నెలకొన్న సంక్షోభం కారణంగా కొన్ని నెలలుగా యజమానులు, నేత కార్మికులు ఉపాధి కోల్పోయి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అందులో పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన పాత బకాయిలు రూ.270 కోట్లు రాలేదని... వాటిని ఇవ్వాలని కోరారు. వారంతా కొత్త ఆర్డర్లు లేక ఇబ్బందులు పడుతున్నట్లు చెప్పారు.ఇక్కడ ప్రత్యక్షంగా, పరోక్షంగా 20 వేల మంది వస్త్ర పరిశ్రమపై ఆధారపడి జీవిస్తున్నట్లు చెప్పారు. తమను ఆదుకోవాలని కార్మికులు 27 రోజులుగా సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమన్నారు. బతుకమ్మ చీరల పేరుతో గత ప్రభుత్వం ఇక్కడి వ్యాపారులతో పాత వ్యాపారాలను మూయించిందని... ఆ తర్వాత వీరి పొట్ట కొట్టి పెద్ద యజమానులకు అప్పగించిందని ఆరోపించారు. దీంతో చిన్న వ్యాపారులు, కార్మికులు నష్టపోయారని వాపోయారు. వేలాది కుటుంబాలు రోడ్డున పడ్డాయన్నారు. 27 రోజులుగా ఆసాములు రిలే నిరాహార దీక్షలు చేస్తున్నారన్నారు. వారి డిమాండ్లను వెంటనే తీర్చాలని ఆ లేఖలో పేర్కొన్నారు. పవర్ లూం కార్ఖానాలకు సబ్సిడీని నిలిపివేశారని ఆసాములు ఇబ్బందులు పడుతున్నారన్నారు. వారికి విద్యుత్ సబ్సిడీని యథావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ సంక్షోభం నుంచి బయటపడేందుకు అన్ని చర్యలు చేపట్టాలని కోరారు.

## బీఆర్ఎస్ మునిగిపోతున్న టైటానిక్ షిప్



తెలంగాణ బ్యూరోప్రతినిధిః బీఆర్ఎస్ పార్టీపై బీజేపీ మెదక్ ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావు చేసిన కామెంట్స్ తెలంగాణ రాజకీయాల్లో హాట్ టాపిక్ గా మారాయి. గులాబీ పార్టీపై తీవ్ర విమర్శనాస్త్రాలు సంధించారు రఘునందన్ రావు. బీఆర్ఎస్ మునిగిపోతున్న టైటానిక్ షిప్ అని ఎద్దేవా చేశారు. రంజిత్ రెడ్డి నుంచి కడియం కావ్య వరకు బీఆర్ఎస్ ను వీడి వెళ్లిపోతున్నారని విమర్శిస్తున్నారు. అధికారంలో ఉండగా బీఆర్ఎస్ నేతలు అనేక అక్రమాలు చేశారని ఆరోపించారు. ప్రజల రక్తాన్ని పీల్చి పిప్పి చేసినోళ్లు సేవ చేస్తామని వస్తున్నారు.. మెదక్ ప్రజలారా ఆలోచించాలని సూచించారు. ఇంకా ఎన్ని రోజులు అబద్ధాలు చెప్పి తెలంగాణ ప్రజలను మోసం చేస్తారని ప్రశ్నించారు. రఘునందన్ ఎవరి జోలికి వెళ్లడని తన జోలికి వస్తే మాత్రం ఉరుకునేది లేదని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ మోసాలను ఎండగడుతం. 17 స్థానాలు గెలిచి ప్రధాని మోదీకి మోదీకి కానుకగా ఇస్తాం. ఫోన్ ట్యాపింగ్లో మొదట జైలుకు వెళ్లాల్సింది హరీశ్ రావే. దుబ్బాక ఉప ఎన్నికల్లో నన్ను, నా కుటుంబాన్ని చాలా ఇబ్బంది పెట్టారు. తొందరగా టైటానిక్ షిప్ లో నుంచి కేసీఆర్ కుటుంబం బయటకు రావాలి. బీఆర్ఎస్ మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి ఆస్తులు ఎంత. రూ.17 కోట్లు అని ఎమ్మెల్సీ అఫిడవిట్ లో చూపించారు. వెంకట్రామిరెడ్డి కి రాజపుష్ప కంపెనీ తో సంబంధం ఉందో లేదో చెప్పాలని రఘునందన్ అన్నారు.

# గాడి తప్పుతున్న కారు..దారిలోకి వచ్చేనా..?



● ఒక్కొరొక్కరుగా ముఖ్య నేతలు పార్టీకి దూరం ● బీఆర్ఎస్ పార్టీ మనుగడ ఎలా
● కాంగ్రెస్, బీజేపీలను ఎదుర్కొనేది ఎలా ● కేసీఆర్‌కు సవాల్‌గా మారిన ఎంపీ ఎన్నికలు

తెలంగాణ బ్యూరోప్రతినిధిః గత కొంత కాలంగా బీఆర్ఎస్ పార్టీ చాలా గడ్డుపరిస్థితిని ఎదుర్కొంటుంది. ఆ పార్టీ నుంచి భారీగా వలసలు పెరగడంతో ఆ పార్టీ శ్రేణులు అయోమయానికి గురవుతున్నారు. ఒక వైపు పార్టీ ముఖ్య నేతలు కారును దిగి హస్తం చెంతకు చేరుతుండగా..మరోవైపు ఫోన్ ట్యాపింగ్ కేసు ఆ పార్టీ ముఖ్య నేతలను కలవర పెడుతోంది. త్వరలో ఎంపీ ఎన్నికలు జరుగనున్నాయి. గులాబీ బాస్ ఇంతటి క్లిష్ట పరిస్థితి దాపురిస్తుందని బహుశా ఎప్పుడూ భావించి ఉండరు కూడా. కన్న కూతురు తీహార్ జైల్లో..అదీ మద్యం కేసులో..ఇప్పటి వరకు ఈ వ్యవహారంపై మాట్లాడలేని పరిస్థితి. ఒక్కరొక్కరుగా ముఖ్య నేతలు కాంగ్రెస్ కండువా కప్పుకుంటుంటే చూస్తూ ఉండి పోతున్నారు. మాజీ సీఎం కేసీఆర్ తను నమ్ముకున్న ముఖ్య నేతలే పార్టీని వీడుతుండటంతో దిక్కుతోచని పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. పట్నం మహేందర్ రెడ్డి, దానం నాగేందర్, తాజాగా కేకే..అదే బాటలో కడియం శ్రీహరి. ఇలా ముఖ్య నేతలు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకుంటున్నారు. బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా అయినా నిర్ణయాలు తీసుకోవడంలో ప్రధాని, హోం మంత్రులదే తుది తీర్పు. వారి అభీష్టం మేరకు నిర్ణయాలు జీవోలుగా మారతాయి.

అదే విధంగా ఆంధ్రప్రదేశ్ లో కూడా సీఎం జగన్ నిర్ణయాలను తన ప్రధాన అనుచరులతో చర్చించి తరువాతే అమలు చేస్తారట. ఇలా ఎవరికి కావాల్సిన వారిని వారు తమ నమ్మకానికి అమ్మ వంటి వారుగా భావించడం జరుగుతుంది. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కేశవరావును నమ్మినంతగా ఎవరిని కూడా నమ్మలేదు.

దీంతో ఆ పదేళ్ల కాలంలో ఏ నిర్ణయం తీసుకోవాలన్నా కేకే ఉండాల్సిందే. కేకేకు అంతటి ప్రాధాన్యం ఇచ్చారు. ఇప్పుడు కేకే పార్టీ మారడంతో కేసీఆర్ ఖంగుతిన్నారు. నమ్మిన తనకే ద్రోహం చేశాడని వాపోతున్నారు. పలు సందర్భాల్లో కేకేతో చర్చించాకే తుది నిర్ణయం వస్తుందని చెప్పే కేసీఆర్ ఇప్పుడు ముఖం ఎక్కడ పెట్టుకుంటారు. తెలంగాణ ఉద్యమ సమయంలో కేశవరావు పశ్చిమ బెంగాల్ కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జిగా పనిచేశారు. ఉమ్మడి రాష్ట్ర వాదిగా ముద్ర పడ్డారు. తన ఎత్తులతో కేసీఆర్ ను చెప్పుచేతల్లో ఉంచుకున్నారు. ఉద్యమాన్ని ఉగ్రూతలూగించిన వారిని కూడా కేసీఆర్ కు దూరం చేశారు. ఇలా కేకే తన చాతుర్యంతో కేసీఆర్ ను మచ్చిక చేసుకుని ప్రభుత్వంలో కీలక పాత్ర పోషించిన సంగతి తెలిసిందే. ప్రాజెక్టులైనా ఇంకేదైనా కేకే ఆమోదం లేనిది ఏది ముందుకు సాగలేదు. అలా కేసీఆర్ కు గుండెకాయలా ఉన్న కేకే ఇప్పుడు కాంగ్రెస్ లోకి జంప్ కావడం అందరిని కలచివేసింది. గతంలో కూడా కేకే కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగిన నేతగా పరిచయాలు ఉండటంతోనే ఇలా పార్టీని విడిచిపెట్టారని అంటున్నారు.

ప్రతి విషయానికి కేకే ను పక్కన పెట్టుకున్న కేసీఆర్‌కు తగిన శాస్తి జరిగిందని చెబుతున్నారు. బీఆర్ఎస్ లో సెకండ్ స్థాయి నేతలకు తగిన గుర్తింపు ఉండదు. మొదట ఆలె నరేంద్ర పార్టీకి రెండో స్తంభంగా ఉన్నా తరువాత కాలంలో ఆయనను పార్టీకి దూరం చేశారు. తరువాత విజయశాంతి సెకండ్ లీడర్ అనుకున్నా ఆమె కూడా ఎక్కువ కాలం నిలవలేదు. ఇప్పుడు కేకే వంతయింది. బీఆర్ఎస్‌లే సెకండ్ నెంబర్ అచ్చిరాదనే విషయం అంద రికి విధితమే. ఇలా అందరు బీఆర్ఎస్ ను వీడిపోతుంటే చివరకు ఏం జరుగుతుందో తెలియడం లేదు అని అంటున్నారు రాజకీయ నిపుణులు

## తెలుగుదేశం పార్టీతోనే ప్రజల్లో చైతన్యం

### టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి జె.దశరథ్



తెలంగాణ బ్యూరోప్రతినిధిః దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీ వల్లే తెలుగు ప్రజల్లో చైతన్యం వచ్చిందని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి జె.దశరథ్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం

తెలుగు దేశం పార్టీ 42.వ.పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నగరంలోని అంబర్ పేట నియోజకవర్గం బాగ్ అంబర్ పేట పార్టీ నేతలు భాను ప్రకాష్ ఇ. సత్యనారాయణ ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో జె దశరథ్ పాల్గొని కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా దశరథ్ మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీ ఆవిర్భావం గురించి తెలుసుకోవాలంటే 42. సంత్సరకాలంగా పార్టీకి వెన్నెముకలుగా ఉన్న పార్టీ కార్యకర్తలకు శిరసు వంచి నమస్కరిస్తున్నానని తెలిపారు. తెలంగాణలో ముఖ్యంగా కొన్ని వర్గాల వారికే ఆనాడు ఎమ్మెల్యే లుగా ఎంపీలుగా చలామని అవుతున్న ఆరోజులలో పేద మధ్యతరగతి వారికి పార్టీ లో కీ ఆహ్వానించి వారికి అభివృద్ధి బాటలు వేసిన మొట్టమొదటి ముఖ్యమంత్రి గా తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపకుడు దివంగత మహానేత డాక్టర్ నందమూరి తారక రామారావు అని దశరథ్ పేర్కొన్నారు ముఖ్యంగా రాజకీయాల్లో విప్లవాత్మక మార్పులు తెచ్చింది ఎన్ టి రామారావు అని కొనియాడారు మహిళలకు అన్నిరంగాలలో 33శాతం రిజర్వేషన్లు అమలు చేసిన ఏకైక నేత అనికొని యాడారు. అదేవిధంగా ఆనాడు మహిళలకు ఆస్తీ హక్కు కల్పించన ఆదర్శ రాముడిగా నిలిచారని దశరథ్ పేర్కొన్నారు.

# మే నెల రికార్డులు మార్చిలోనే బద్దలు

తెలంగాణ బ్యూరోప్రతినిధిః దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ పరిధిలోని, గ్రేటర్ హైదరాబాద్ నగరంలో గురువారం, 28 న 79.48 మిలియన్ యూనిట్ల రికార్డు స్థాయి విద్యుత్ వినియోగం నమోదయ్యింది. గతేడాది మే 19, 2023 న 79.33 మిలియన్ యూనిట్ల వినియోగం రికార్డుగా వున్నది. గతేడాది మే నెలలో రికార్డయిన అత్యధిక వినియోగం ఈ ఏడాది మార్చిలో నమోదు అవ్వడం విశేషం. గతేడాది మార్చి నెలలో అత్యధిక విద్యుత్ వినియోగం 67.97 మిలియన్ యూనిట్లు మాత్రమే. గతేడాది మార్చి నెల సరాసరి విద్యుత్ వినియోగం 57.84 మిలియన్ యూనిట్లు. ఈ ఏడాది మార్చ్ వరకు సరాసరి విద్యుత్ వినియోగం 70.96 మిలియన్ యూనిట్లు. దాదావు 22.7% పెరుగుదల నమోదు అయ్యింది. ఈ ఎండా కాలంలో కావాల్సినంత కరెంటు అందుబాటులో వుండటం, నిరంతరాయ సరఫరా చేయడం వల్ల విద్యుత్ వినియోగం రోజుకు పెరుగుతుంది. ఈ సీజన్ లో వినియోగం 90 మిలియన్ యూనిట్లకు చేరే అవకాశం వున్నది. డిమాండ్ ఎంత పెరిగినా తట్టుకునేందుకు గాను అదనపు లైన్లు, ట్రాన్స్ ఫార్మర్లు, ఇతర అవసరమైన ఏర్పాట్లు చేశారు.

విద్యుత్ సరఫరా పై పర్యవేక్షణ

సరఫరా తీరుపై ప్రతి రోజూ ఉదయం 8:30 గంటలకు అన్ని జోన్ల సర్కిళ్ల , లతో సిఎండీ ముషారఫ్ ఫరూఖి ఐఏఎస్ టెలికాన్ఫరెన్స్ నిర్వహిస్తున్నారు. ప్రతి రోజు విద్యుత్ డిమాండ్ - సరఫరా, విద్యుత్ అంతరాయాలు, సిబ్బంది హాజరు వంటి నివేదికలు పరిశీలించడం చేస్తున్నారు. దీనికి తోడు సమస్యాత్మక ప్రాంతాల్లో ఆకస్మిక పర్యటనలు చేస్తున్నారు. ఫ్యూజ్ ఆఫ్ కాల్ కార్యాలయాల బలోపేతం కోసం, లైన్స్ వంటి ఇతర విభాగాలను ఏకీకరణ చేసి ఆపరేషన్ అసిస్టెంట్ ఇంజనీర్లకు భాద్యతలు అప్పగించారు. గ్రేటర్ పరిధిలోని 212 సెక్షన్ స్థాయి ల్లో దాదావు 800 మంది సిబ్బంది నిత్యం అందుబాటులో వుంటున్నారు. దీనికి తోడు పీక్ అవర్స్ ముగిసేవరకు ప్రతి రోజూ తొమ్మిది గంటల వరకు విధుల్లోనే అన్ని విభాగాల అధికారులు అందుబాటులో వుండాల్సిందిగా సీఎండీ ఆదేశించారు. వారానికి ఒకసారి, విధిగా బస్తీల్లో కాలనీల్లో పర్యటించాలని ఆదేశించారు. విద్యుత్ అధికారులు, సిబ్బంది విధుల్లో అనునిత్యం సంస్థ జాకెట్ ధరించి వుండటం, హెల్మెట్, గ్లోవ్స్ వంటివి విధిగా ఉపయోగించాలని ముషారఫ్ ఫరూఖి ఆదేశించారు.





# కౌంటింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్‌ను పరిశీలించిన సీఈవో ముఖేష్

రాజమహేంద్రవరం, సూర్య బ్యూరో ప్రతినిధి : తూర్పు గోదావరి జిల్లా పర్యటన లో భాగంగా స్థానిక నన్నయ్య యూనివర్సిటీ ఆవరణలో ఏర్పాటు చేసిన వివిధ నియోజక వర్గాల కౌంటింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్ను పరిశీలించి తగిన సూచనలు చేయడం జరిగిందని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా వెల్లడించారు. ఈ సందర్భంగా సి ఈ వో ముఖేశ్ కుమార్ మీనా సూచనలు చేస్తూ ఈ వి ఎమ్, ఇతర అనుబంధ యూనిట్స్ భద్రపరిచే స్ట్రాంగ్ రూమ్ వద్ద కట్టుదిట్టమైన భద్రత తో పాటు, ఇతర రక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. ముందుస్తు ఏర్పాట్లు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా కే. మాధవీలత, జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజక వర్గాల నుంచీ ఓటింగ్ ప్రక్రియ పూర్తి అయిన తరువాత నియోజక వర్గాల నుంచి నన్నయ్య యూనివర్సిటీ ఆవరణలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్ లకు తీసుకుని రావడం జరుగుతుందన్నారు. రిసప్షన్ కేంద్రం వద్ద ఈ వి ఎమ్ లకు స్వీకరించిన అనంతరం ఒక నిర్దిష్టమైన రూట్ లో ఆయా నియోజక వర్గాల కి చెందిన స్ట్రాంగ్ రూమ్ కి తరలించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీలత జిల్లాలో చేపట్టినా కార్యాచరణ ప్రణాళికలు , రూట్ మ్యాప్ పై సమగ్ర సమాచారం సిఈవో ముఖేష్ కుమార్ మీనాకు వివరించడం జరిగింది. ప్రతి నియోజక వర్గం నుంచి ఈవిఎమ్ లు, ఇతర అనుబంధ యూనిట్స్ నన్నయ్య యూనివర్సిటీ కి తీసుకొని రావడం, వాటికి ప్రత్యేక రిసెప్షన్ కేంద్రం ఆయా నియోజక వర్గ స్ట్రాంగ్ రూమ్ సమీపంలో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అసెంబ్లీ, పార్లమెంట్ నియోజక వర్గాల వారీగా బ్యాలెట్ యూనిట్స్ రిసెప్షన్ కేంద్రం నుంచి స్ట్రాంగ్ రూం వరకు తీసుకుని వొచ్చే సిబ్బందిని ప్రత్యేక డ్రెస్ కలర్ కోడ్ ఇవ్వడం జరుగుతుందన్నారు. "ఎస్పి పి. జగదీష్ పోలీసు పరంగా అన్ని విధాల భద్రతా చర్యలు తీసుకోవడం, జిల్లా ఎన్నికల అధికారి తో సమన్వయం చేసుకోవడం జరుగుతోందని తెలిపారు.

# అరకు ఎంపీ స్థానంపై బిజెపి ప్రత్యేక శ్రద్ధ..!

● గిరిజన వర్గాల్లో పట్టు కోసం ప్రయత్నాలు ● పొత్తులో మొదటిగా కోరిన ఎంపీ స్థానం ఇదే ● కొత్తపల్లి గీతకు వరంగా మారనున్న వైనం ● (మన్యం జిల్లా ప్రతినిధి-జి గోపాలరావు)

పార్వతీపురం, మార్చి 28(మేజర్ న్యూస్).. ప్రధానమంత్రి మోడీ ఆలోచన దూర దృష్టి మేరకు ఎస్సీ ఎస్టీ వర్గాల్లో పట్టు కోసం తమ వంతు ప్రయత్నాలను బిజెపి నాయకత్వం ముమ్మరం చేస్తుంది. అనాదిగా కాంగ్రెస్ సాంప్రదాయ ఓట్ బ్యాంకుగా నిలుస్తున్న ఆయా వర్గాలను ఆకట్టుకోవడం ద్వారా తమ టార్గెట్ 400 ఎంపీ సీట్లు ఉంది సుస్థిర రాజకీయ వ్యవస్థగా నిలదొక్కుకోవాలన్న నిర్ణయానికి బిజెపి వచ్చినట్లు పరిస్థితులు స్పష్టం చేస్తున్నాయి. ఆ కారణంతోనే రాష్ట్రంలో ఉన్న ఏకైక ఎస్టి రిజర్వుడ్ ఎంపీ నియోజకవర్గం అయిన అరుకు ఎంపీ సీటును తెదేపా, భాజపా, జనసేన పొత్తులో భాగంగా బిజెపి మొదటిగా అరుకు స్థానాన్ని కోరుకుంది. ఇంతవరకు ఒక శాతం ఓటు బ్యాంకు కూడా లేని నియోజకవర్గం ఎంపిక చేసుకొని గెలిపించుకోవాలన్న పట్టుదలతో పార్టీ ఐ కమాన్ ఉన్నట్లు రాజకీయ విశ్లేషకులు విశ్లేషిస్తున్నారు. ఇప్పటికే దేశంలో అత్యంత గౌరవప్రదమైన ఉన్నతమైన భారత రాష్ట్రపతి పదవిని గిరిజన మహిళ ద్రౌపది మురుముకు కట్టబెట్టి గిరిజన పట్ల పార్టీ మమకారాన్ని మోదీ సర్కారు చాటిన విషయం అందరికీ తెలిసిందే. అదే క్రమంలో ఉన్న ఒక్క ఎస్టీ సీటు బిజెపి తీసుకుని గెలిపించుకోవాలన్న ఆలోచనకు వచ్చి మరో మారు ఆయా వర్గాల పట్ల మమకారాన్ని చాటుకోవాలని చూస్తోంది.

అరకు పార్లమెంట్ పరిధిలో నాలుగు జిల్లాలకు చెందిన ఏడు నియోజకవర్గాలు ఉండగా అందులో ఆరు ఎస్టీ స్థానాలు ఒకటి ఎస్సీ స్థానంగా ఉన్నాయి. దేశంలోనే భౌగోళికంగా అతిపెద్ద నియోజకవర్గంగా అరకు గుర్తింపు పొందింది. పార్లమెంట్ పరిధిలో దాదాపుగా 14.5 లక్షల మంది ఓటర్లు ఉన్నారు. అంతటి ప్రాధాన్యత చాటుకున్న అరుకు సీటును ఈసారి కైవసం చేసుకుని బిజెపి తన ప్రత్యేకతను చాటుకోవాలన్నా కృతనిశ్చయంతో ఉండటం ఎంపీగా బిజెపి పార్టీ నుండి పోటీ చేస్తున్న కొత్తపల్లి గీతకు అనుకూలించే అంశంగా మారనుంది. మరింత ముఖ్యంగా అభ్యర్థి గెలువు కోసం ఐక్యమాండ్ ప్రత్యేక కార్యాచరణ సైతం రూపొందిస్తున్నట్లు విశ్వాసనీయ సమాచారం. నియోజకవర్గ ఏర్పాటు 2008 తర్వాత పార్లమెంట్ పరిధిలోని రంపచోడవరం పాడేరు అరకు వ్యాలీ సాలూరు పార్వతీపురం కురుపాం పాలకొండ నియోజకవర్గం నుండి ఒకటి రెండు దగ్గర్లో తప్ప ఎక్కడ కూటమిలోని పార్టీలు గెలిచిన సందర్భాలు లేవు. ప్రతికూల రాజకీయ పరిస్థితులు ఉన్న ఎంపీ స్థానాన్ని ఈసారి ఎలా అయినా ప్రజల మనసు గెలుచుకుని కోటలో బాగా వేయాలన్న కృతనిచ్చేయంతో కూటమి నేతలు ఉండటం గీత తలరాత మరో మారు మార్చే అవకాశాలను పెంచుతున్నాయి అనడంలో సందేహం లేదు. ఎంపీ పరిధిలో కొండ దొర జాతవు సవర బోయ వాల్మీకులు అత్యధికంగా ఉండగా అసెంబ్లీ స్థానాలకు వ్యూహాత్మకంగా ఆయా సామాజిక వర్గాలకు చెందిన గెలువు గుర్రాలను కూటమి పార్టీల నుండి బరిలో నిలపడం గమనార్హం. అయితే ఓట్ల బదలాయింపు పైనే ప్రస్తుతం దృష్టి సారించాల్సి ఉంది. పోలింగ్ నాట బ్యాలెట్ నందు గుర్తులు మారడంతో గిరిజన గ్రామాల్లో ఓటర్లు అత్యధిక శాతం మంది ఎలా అవగాహన కలిగి ముందుకు వెళ్తారో చూడాల్సి ఉంది. ఓట్ల బదలాయింపే ప్రధాన సవాల్ గా ఓటమి అభ్యర్థికి మారనుంది. ఏది ఏమైనా కొత్తపల్లి గీత గతంలో ఎంపీగా చేసిన అనుభవం వివిధ



నియోజకవర్గం ఉన్న పరిచయాలు, బిజెపి ఐ కమాన్ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పొత్తు పార్టీ నాయకత్వాలకు చేసిన దిశా నిర్దేశం ఏ మేరకు ఫలించి ఆశించిన ఫలితాన్ని అందిస్తాయో వేచి చూడాల్సిందే.

# పరదాల సిఎంని సాగనంపుదాం?



● తండ్రి లేని బిడ్డను అని చిన్నాన్నను గొడ్డలి పోటుతో చంపేసిందెవరు? ● నా వయసు గురించి మాట్లాడే అర్హత దోపిడి దారుడు, దొంగ జగన్ మోహన్ రెడ్డికి ఎక్కడిది ● ఇంతకీ ఈ కంటెయినర్లలో ఏముంది? ● మద్యం, ఇసుక వివిధ విభాగాల్లో కూడబెట్టిన నగదని చంద్రబాబు ఆరోపణ ● రాష్ట్రం బాగుపడాలంటే జగన్ పోవాలని, సైకిల్ సహా ఎన్‌డిఏ కూటమి రావాలి

అభివృద్ధి వికేంద్రీకరణ , మూడు రాజధానులు పేరిట మూడుముక్కలాటాడిన జగన్ కర్నూలు జిల్లాను న్యాయ రాజధానిగా చేశాడా అని, జే టాక్స్, జే బ్రాండ్ పేరిట ప్రజల జేబులు కొల్లగొట్టిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విమర్శించారు.నంద్యాల జిల్లా బనగానపల్లె నియోజకవర్గం కేంద్రంగా పెట్రోల్ బంకు సర్కిల్ ప్రజా గళం భారీ బహిరంగసభ లో జగన్ పై నిప్పులు చేరిగారు.మూడు రాజధానుల పేరుతో మూడు ముక్కలాటాడి రాష్ట్రానికి రాజధాని లేకుండా చేసిన దుర్మార్గుడు జగన్ అన్నారు. ప్రజలకు పది రూపాయలు ఇచ్చి వంద రూపాయలు దోచేసిన మోసగాడు జగన్ అని,ఒక్క ఛాన్స్ తండ్రి లేని బిడ్డను అని చిన్నాన్నను గొడ్డలి పోటుతో చంపేశారని తీవ్రంగా విమర్శించారు.అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన ఘనత ఈ దుర్మార్గుడిదేనని, ఫ్యాన్ పీకేసి చెత్తకుండీలో పారేస్తేనే అందరికీ భవిష్యత్తు ఉంటుందని అన్నారు.

ఎన్నికల్లో యుద్ధానికి సిద్ధంగా ఉన్నామని, ఇక తాడోపేడో తేల్చుకుంటామని సవాలు చేశారు. శ్రీ సత్యసాయి జిల్లా బనగానపల్లెలో శుక్రవారం నిర్వహించిన ప్రజాగళం ప్రచారయాత్రలో ఆయన మాట్లాడారు. మొన్నటి వరకు జగన్( జిల్లాలకు వెళ్తుంటే ఆ వీధులలో ప్రజలెవ్వరూ బయటకు రాకుండా ఇంటి ముందు పరదాలుకట్టి పరదాల మాటున తిరిగారని ఆరోపించారు. జగన్ నేడు జనాల్లోకి వస్తుంటే జనాలు పారిపోతున్నారని ఆరోపించారు. ముఖ్యమంత్రి గా ఏనాడైనా జనాల్లోకి వచ్చి సమస్యలు అడిగి తెలుసుకోలేదని విమర్శించారు. చిన్నాన్న( వైఎస్ వివేకా) ను హత్య చేయించినవారికే సీట్లు ఇచ్చారు. దోషులను మాత్రం పక్కనపెట్టుకుని తిరుగుతున్నాడని, చెల్లెలును జైలులో పెట్టాలని చూస్తున్నారని విమర్శించారు. దోపిడి దారుడు, దొంగ జగన్ మోహన్ రెడ్డికి నా వయసు గురించి మాట్లాడే అర్హత లేదు అన్నారు. టిడిపి అభివృద్ధి పనులు చేస్తే కూల్చి వేసే నైజం వైసిపిదని, టిడిపిది విజన్ ,వైసిపి ది పాయిజన్ అన్నారు. బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి బనగానపల్లె కు పట్టిన శని అని ,వచ్చే ఎన్నికల్లో శని ని వదిలించుకోవాలని ప్రజలకు సూచించారు. వీరబ్రహ్మేంద్ర స్వామి కాలజ్ఞానం రాసిన, రవ్వల కొండను మింగేసిన అనకొండ కాటసాని రామిరెడ్డి అని విమర్శించారు. కాటసాని కనుసన్నల్లో నాటు సారా, కమిషన్ల దందా, బొలెరో బ్యాచ్, సెటిల్మెంట్ బ్యాచ్ లు విజృంభిస్తున్నాయని వాటన్నిటికీ ఫుల్ స్టాప్ పెడతామన్నారు. బనగానపల్లెకు ఔటర్ రింగ్ రోడ్డు, ఇంజనీరింగ్ కళాశాల, ఆటోనగర్ ఏర్పాటు , కోవెల కుంట్ల కు బైపాస్ రోడ్డు, కావాలని బీసీ జనార్దన్ రెడ్డి చంద్రబాబును అడగగా వీటన్నిటిని అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే పూర్తి చేస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. అదేవిధంగా రెండు సెంట్ల ఇంటి స్థలాన్ని కూడా ప్రజలకు ఇస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. నంద్యాల ఎంపీ అభ్యర్థిగా బైరెడ్డి శబరిని, బనగానపల్లె ఎమ్మెల్యే అభ్యర్థిగా బీసీ జనార్దన్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు.

మధ్యాహ్న సమయంలోనూ మండుటెండల్లో వేలాది మంది ఇక్కడికి తరలి రావడం వెనుక అధికార పార్టీపై ఎంత కసి మీలో ఉందో, టిడిపి పై ఎంత ప్రేమాభిమానాలు ఉన్నాయో తెలిసిపోతుందని తెలిపారు. జగన్ సభలకు జనాలు లేరని, గ్రాఫిక్స్ లతో మాయ చేస్తున్నారని,ఈ మాయా లు మరో 40 రోజులు మాత్రమేనన్నారు. రాష్ట్రం బాగుపడాలంటే జగన్ పోవాలని, సైకిల్ రావాలని, కూటమి ప్రభుత్వానికి ప్రజల మద్దతు ఉందని ఈ సందర్భంగా చంద్రబాబు తెలిపారు. జగన్ రాయలసీమ ద్రోహి అని ప్రజాగళం రోడ్ షోలో చంద్రబాబు ప్రజలే తేల్చుకోవాలన్నారు. రాయలసీమ కోసం జగన్ ఈ ఐదేళ్లలో చేసిందేం లేదన్నారు. నంగనాచిలా మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. రాయలసీమలో 142 ప్రాజెక్ట్ లు పెండింగ్ లో ఉంటే వాటిని జగన్ అధికారంలోకి వచ్చాక రద్దు చేశారని వెల్లడించారు. ఐదేళ్లలో జగన్ ఒక్క నీటిపారుదల ప్రాజెక్టు కూడా పూర్తి చేయలేదని విమర్శించారు. మే 13న జగన్ పెత్తనం పడిపోతుందని అన్నారు. రాష్ట్ర ప్రయోజనాల కోసమే మూడు పార్టీలు కలిసి పొత్తు పెట్టుకున్నాయన్నారు.

జగన్ అధికారంలోకి వచ్చాక రాయలసీమలో ఒక్క ఎకరాకి కూడా నీటిని అందించలేక పోయారన్నారు. అదే గతంలో టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు రాయలసీమ కోసం తమ ప్రభుత్వం రూ. 12వేల కోట్లు ఖర్చు చేసిందని చంద్రబాబు గుర్తు చేశారు. సీమలో పడ్డ ప్రతి వర్షపు చుక్కను భూగర్భ జలాలుగా మార్చాం అని అన్నారు. ప్రజలకు ఎవరు మేలు చేశారో.. ఎవరు కీడు చేశారో తెలుసుకోవాలన్నారు. ప్రజల మధ్యకు వస్తేనే తెలుస్తుందని అన్నారు.

తమ హయాంలో రాయలసీమ వ్యాప్తంగా 10 లక్షల పంట కుంటలు తవ్వించాలని వెల్లడించారు. బిందు సేద్యం చేసే వారికి 90శాతం రాయితీ అందించామన్నారు. రాయలసీమకు కియా వంటి పరిశ్రమలు తీసుకురావడం టీడీపీ బ్రాండ్ అన్నారు. అదే రాష్ట్రానికి వచ్చే పరిశ్రమలను తరిమికొట్టడం జగన్ బ్రాండ్ అని విమర్శించారు. ఏపీలో కంటెయినర్ల వ్యవహారం ముదిరిపాకాన పడింది. ఎన్నికల వేళ పార్టీలకు ముఖ్యంగా విపక్ష టీడీపీకి అస్త్రంగా మారింది. తాజాగా ఈ వ్యవహారంపై టీడీపీ అధినేత చంద్రబాబు నోరు విప్పారు. కంటెయినర్‌లో అవినీతి డబ్బులు ఉన్నాయని ఆరోపించారు. మద్యం, ఇసుక వివిధ విభాగాల్లో కూడబెట్టిన నగదని అన్నారు. వైసీపీ నేతలైతే కంటెయినర్‌లో ఉన్నది వంట సామాగ్రి అని కొంతమంది చెబుతున్నారని అన్నారు. ఇంకొందరైతే ఫర్నీచర్ అని చెబుతున్నారని ఎద్దేవా చేశారు. అవినీతి సొమ్ము ఎన్నికల్లో పంచేందుకు సిద్ధం చేశారని ఘాటుగా విమర్శించారు.

ఇంతకీ ఈ కంటెయినర్ల వ్యవహారం ఏంటి? మంగళవారం సీఎం జగన్ ఆఫీసుకు ఓ కంటెయినర్ వచ్చింది. దానికి పోలీసు స్టిక్కర్ ఉంది. రిజిస్ట్రేషన్ నెంబర్ బట్టి అది ఆర్టీసీ వాహనంగా భావిస్తున్నారు. ఆ కంటెయి నర్ సీఎం క్యాంపు ఆఫీసు లోపలికి వెళ్లి వస్తువుల్ని దింపడమో లేక లోడ్ చేసుకుని వెళ్లడమో జరిగింది.

ఆ దృశ్యాలు వెలుగులోకి వచ్చిన తర్వాత టీడీపీ విమర్శలు ఎక్కుపెట్టింది. తాజాగా ఉమ్మడి కర్నూలు జిల్లా బనగానపల్లె ప్రజాగళం యాత్రలో చంద్రబాబు కంటెయినర్ల వ్యవహారంతోపాటు మరికొన్ని అంశాలపై విమర్శలు ఎక్కుపెట్టారు. సీఎం జగన్ జనాల్లోకి రావడంతో ప్రజలు పారిపోతున్నారని ఎద్దేవా చేశారు చంద్రబాబు. చిన్నాన్నను చంపి.. చెల్లిని జైలుకు పంపాలని ఆలోచనలు చేస్తున్నారని దుయ్యబట్టారు. హత్య చేయించిన వారికే సీటు ఇచ్చారని గుర్తుచేశారు. ఎన్నికల్లో సానుభూతి కోసం కోడికత్తి డ్రామాలు ఆడారని చురక అంటించారు.

రాజకీయ, పారిశ్రామిక విప్లవానికి నాంది పలికింది టీడీపీయేనని అన్నారు. సంపదను సృష్టించడమే టీడీపీ ధ్యేయమన్నారు.

తమ హయాంలో పోలవరం 70శాతం పూర్తి అయితే వైసీపీ వచ్చిన తర్వాత దాని నిర్మాణం ఆగిపోయిందన్నారు. ఏపీకి రాజధానిని లేకుండా చేసిన ఘనుడు సీఎం జగన్ అని ఆరోపించారు.

# వేసవి దృష్ట్యా తగిన ఏర్పాట్లు చేయాలి

● ఎన్నికల స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాలను పరిశీలించిన రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా ● జిల్లాలో "స్వీప్" కార్యక్రమాలపై సంతృప్తి ● కలెక్టరేటులో ఏర్పాటు చేసిన స్వీప్ ఫోటో ప్రదర్శన స్టాల్‌ను తిలకించిన రాష్ట్ర ఎన్నికల అధికారి

ఏలూరు, సూర్య బ్యూరో ప్రతినిధి : సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ఏలూరు జిల్లాలో స్ట్రాంగ్ రూమ్ లు, కౌంటింగ్ కేంద్రాల ఏర్పాటుకు గాను ఎంపిక చేసిన ఏలూరు సి ఆర్ ఆర్ రెడ్డి ఇంజనీరింగ్ కళాశాలను శుక్రవారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా సందర్శించారు. ఏలూరు, దెందులూరు, ఉంగుటూరు, చింతలపూడి, పోలవరం, నూజివీడు, కైకలూరు అసెంబ్లీ నియోజక వర్గాల కౌంటింగ్ ఒకే ఆవరణలో ఉన్నందున ఆయా నియోజక వర్గాల ఓట్ల కౌంటింగ్ కు వేరు, వేరు సముదాయాలలో చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించి, సంబంధిత లేఔట్ ను సీఈఓ ముఖేష్ కుమార్ మీనా పరిశీలించారు. ఇందుకు సంబంధించిన వివరాలను జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ సీఈవో కి వివరించారు. ఓట్ల లెక్కింపు సమయంలో తీసుకోవలసిన భద్రతకు సంబంధించి జిల్లా ఎస్పీ డి. మేరీ ప్రశాంతి ,ఇతర పోలీసు అధికారులకు సీఈఓ సూచనలు చేశారు. తొలుత పోలింగ్ పూర్తయిన తరువాత వచ్చే ఈవీఎం, ఇతర స్టాట్యూటరీ సామాగ్రిని స్వీకరించేందుకు రిసప్షన్ కేంద్రాల ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా సీఈఓ ముఖేష్ కుమార్ మీనా మాట్లాడుతూ వేసవిని దృష్టిలో ఉంచుకుని, త్రాగునీరు, టెంట్లు వంటివి పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలన్నారు. ఆయా అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా ఏర్పాటుచేసిన స్ట్రాంగ్ రూమ్ లు, కౌంటింగ్ కేంద్రాలను వారు పరిశీలించారు. వీరి వెంట జాయింట్ కలెక్టర్ బి. లావణ్య వేణి, ఐ టి డి ఏ పీఓ ఎం. సూర్యతేజ, అసిస్టెంట్ కలెక్టర్ టి. శ్రీపూజ, డిఆర్ఓ డి. పుష్పమణి, ఆర్డీఓ ఎన్ . ఎస్.కె. ఖాజావలి, వై. భవాని శంకరి ,కె. అద్దయ్య, ఎస్డీసీలు ఎం. ముక్కంటి, కె. భాస్కర్, కలెక్టరేట్ ఏ వో కె.కాశీ విశ్వేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో "స్వీప్" కార్యక్రమాలపై సంతృప్తి : జిల్లాలో జరుగుతున్న స్వీప్ కార్యక్రమాలపై ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ ను రాష్ట్ర ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా పరిశీలించారు. జిల్లాలో ఎన్నికల ఏర్పాట్ల పరిశీలనకు శుక్రవారం జిల్లాకు విచ్చేసిన సీఈఓ ఏలూరు కలెక్టరేట్ లో జిల్లాలో ఓటు హక్కుపై ఓటర్ల అవగాహన కోసం నిర్వహించిన కార్యక్రమాలపై ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఓటర్లను చైతన్య పరిచేందుకు 'స్వీప్ ' కార్యక్రమాలను మరింత ముమ్మరం చేయాలనీ ఆయన సూచించారు. జిల్లాలో నిర్వహిస్తున్న స్వీప్ కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ వివరిస్తూ జిల్లాలో పోలింగ్ శాతం పెంచే విధంగా, ఏథికల్ ఓటింగ్ జరపాలని 40 రోజులుగా 1756 కార్యక్రమాలు గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు చేపట్టడం జరిగిందని రాష్ట్ర ఎన్నికల అధికారి దృష్టికి తీసుకొచ్చారు. ఇప్పటికే అనేక వర్గాల వారిని సమావేశ పర్చి అవగాహన సదస్సులు, మానవహారాలు, ర్యాలీలు, ముఖాముఖీ కార్యక్రమాలు నిర్వహించామని ఈ సందర్భంగా జిల్లా నోడల్ అధికారి, జిల్లా గ్రామ పంచాయతీ అధికారి తూతిక శ్రీనివాస విశ్వనాథ్ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనాకు వివరించారు. 'అమ్మ పిలుస్తుంది' అనే ప్రత్యేక కార్యక్రమం ద్వారా దూరప్రాంతంలో ఉన్న ఓటర్లకు జిల్లా యంత్రాంగం నుంచి ఆహ్వాన పత్రిక



పంపి పోలింగ్ రోజు ఓటర్లను పిలిపించి వోటింగులో భాగస్వామ్యం చేయడం జరుగుతుందని డీపీఓ శ్రీనివాస విశ్వనాథ్ చెప్పడంతో స్పందించిన రాష్ట్ర ఎన్నికల అధికారి ఆహ్వాన పత్రికతో పాటు ఓటర్ల స్లిప్స్ కూడా పంపించమని సూచించారు. జిల్లాలో జరుగుతున్న స్వీప్ కార్యక్రమాలపై , పోలింగ్ శాతం పెంచడానికి చేస్తున్న స్వీప్ నోడల్ ఆఫీసర్, డీపీఓ శ్రీనివాస విశ్వనాథ్ ని ముకేశ్ కుమార్ మీనా కీప్ ఇట్ అప్ అని ప్రత్యేకంగా అభినందించారు. వీరి వెంట వీరి వెంట జిల్లా ఎస్పీ డి.మేరీ ప్రశాంతి,జాయింట్ కలెక్టర్ బి. లావణ్య వేణి, ఐ టి డి ఏ పీఓ ఎం. సూర్యతేజ, అసిస్టెంట్ కలెక్టర్ టి. శ్రీపూజ, డిఆర్ఓ డి. పుష్పమణి, ఆర్డీఓ ఎన్ . ఎస్.కె. ఖాజావలి, వై. భవాని శంకరి ,కె. అద్దయ్య, ఎస్డీసీ ఎం. ముక్కంటి, కె. భాస్కర్, కలెక్టరేట్ ఏ వో కాశీ విశ్వేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

# మైనారిటీలకు జగన్ పెద్ద పీట

విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి : స్థానిక మధుర నగర్ నేతాజీ రోడ్ లో శుక్రవారం మస్జిద్ ఏ సిద్దిఖీ లో జరిగిన ప్రత్యేక నమాజ్ పాల్గొని అనంతరం చాంద్ బాషా ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు ముస్లిం సోదరులతో కలిసి ఎన్టీఆర్ జిల్లా వైస్సార్సీపీ అధ్యక్షులు, సెంట్రల్ నియోజకవర్గ సమన్వయకర్త వెలంపల్లి శ్రీనివాసరావు పాల్గొన్నారు. ప్రత్యేక ప్రార్దనలు నిర్వహించి ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పాల్గొని ఉపవాసం చేసిన మైనారిటీ సోదరులకు పళ్ళు తినిపించారు. ఈ సందర్భంగా వెలంపల్లి మాట్లాడుతూ నాడు రాజ శేఖరరెడ్డి తన హయాంలో ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనుడని, నేడు అదే బాటలో వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి నడుస్తూ ముస్లింలకు అన్నీ రంగాలలో పెద్ద పీట వేస్తున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో వైస్సార్సీపీ అభ్యర్థులపై అల్లా ఆశీస్సులు ఉండాలని కోరారు. రాష్ట్రంలో ముస్లిం మైనారిటీలకు జగన్ మోహన్ రెడ్డి పెద్ద పీట వేస్తున్నరన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ రుహుల్లా, స్థానిక కార్పొరేటర్ కొంగితల లక్ష్మీపతి, ఎస్ డి బాబు,మస్జీద్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. గుడ్ ఫ్రైడే సిలువ యాత్రలో పాల్గొన్న వెలంపల్లి : గుడ్ ఫ్రైడే సందర్భంగా సెంట్రల్ నియోజక వర్గం లో పలు చర్చిల నందు నిర్వహించిన సిలువ యాత్ర ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. ఈ కార్యక్రమాల్లో ఎన్టీఆర్ జిల్లా వైస్సార్సీపీ అధ్యక్షులు సెంట్రల్ నియోజక వర్గం ఎమ్మెల్యే అభ్యర్థి, వెలంపల్లి శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెలంపల్లి మాట్లాడుతూ మానవాళి కోసం జీసస్ చేసిన త్యాగానికి గుర్తు గుడ్ ఫ్రైడే అని కొనియాడారు. ఇత్రుల్పై ప్రేమ్, నిస్వాయుల ప్ల క్రుణ్, శ్రుతువుల ప్ల క్ష్మ, స్హం,త్యాగం, ఇవ్నీ త్న జీవితం ద్వారా ఆయ్న మాన్వాళికి ఇచ్చిన సందేశాలన్నారు. ఈ



కార్యక్రమంలో ఎమ్మెల్యే మల్లాది విష్ణు, అవుతూ శ్రీనివాస్ రెడ్డి, యర్రగోర్ల శ్రీరాములు, ఇస్మాయిలు, కొక్కిలగడ్డ నాని, తదితర పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## హాఫీజ్ ఖాన్‌కు రాజ్యసభ అవకాశం ఇచ్చిన సీఎం జగన్



ఎమ్మిగనూరు : కర్నూలు సిట్టింగ్ ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్ ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో టికెట్ దక్కించుకోలేకపోయారు. రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఇంతియాజ్ కు కర్నూలు అసెంబ్లీ టికెట్ కేటాయిస్తూ ఇటీవల వైసీపీ అధిష్ఠానం నిర్ణయం తీసుకుంది. అయితే, హాఫీజ్ ఖాన్ కు సీఎం జగన్ మంచి ఆఫర్ ఇచ్చారు. హాఫీజ్ ఖాన్ ను రాజ్యసభకు పంపిస్తున్నట్టు ప్రకటించారు. ఇవాళ కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు సభలో సీఎం జగన్ మాట్లాడుతూ, హాఫీజ్ ఖాన్ రాజ్యసభ ఎన్నికల్లో పోటీ చేస్తారని వెల్లడించారు. కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గంలో హాఫీజ్ ఖాన్ కు టికెట్ కేటాయించలేకపోయాం. రెండేళ్ల తర్వాత రాజ్యసభ ఎన్నికలు జరగనున్నాయి. ఆ ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థిగా హాఫీజ్ ఖాన్ రాజ్యసభకు పోటీ చేస్తారు అని సీఎం జగన్ వివరించారు. రెండేళ్ల తర్వాత వైసీపీ రాజ్యసభ సభ్యుల్లో కొందరి పదవీకాలం ముగుస్తుందని, హాఫీజ్ ఖాన్ కు కచ్చితంగా టికెట్ ఇస్తామని సభాముఖంగా హామీ ఇచ్చారు.

## అన్నా గెలుపు నీదే!



పశ్చిమగోదావరి: ఉండి నియోజకవర్గం నుండి స్వతంత్ర అభ్యర్థిగా బరిలో దిగనున్న వేతుకూరి శివరామరాజుకు ప్రజలు ప్రచారంలో బ్రహ్మ రథం పడుతున్నారు. ఊరూరు కి వెళ్లి ప్రజలను కలుస్తున్న నేపథ్యంలో మహిళలు సైతం అన్నా నీ వెంట మేమున్నామంటూ గెలువు నీదే బాధ్యత మాదే అని మహిళలు సైతం ముందుకు వస్తున్నారు. పశ్చిమగోదావరి జిల్లా ఉండి నియోజకవర్గం స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న వేటుకూరి శివరామరాజు (కలవపూడి శివ) కు ప్రజలు బ్రహ్మ రతం పడుతున్నారు. గతంలో రెండు సార్లు శాసనసభ్యునిగా పనిచేసిన కలవపూడి శివ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేసి ప్రజల పక్షాన నిలిచారు. అయితే త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఉండి నియోజకవర్గం నుండి తెలుగుదేశం పార్టీ టికెట్ ను నిరాకరించడంతో కలవపూడి శివ స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలిచి ప్రజల్లోకి వెళ్తున్నారు. కలవపూడి శివకు ప్రజల నుండి అనూహ స్పందన రావడంతో ప్రత్యర్థి పార్టీల అభ్యర్థుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి.

## మల్కాజ్ గిరి పార్లమెంట్ కాంగ్రెస్‌దే

● కాంగ్రెస్ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి గెలుపు తథ్యం ● మెజారిటీ కోసమే ప్రయత్నం ● మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ● కూకట్‌పల్లిలో భారీ మెజార్టీ ఇస్తాం ● డాక్టర్ సత్యం శ్రీరంగం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: మల్కాజ్ గిరి పార్లమెంట్ సెగ్మెంట్ కాంగ్రెస్ పార్టీ గెలువు తథమని మెజార్టీ కోసమే తాము ప్రయత్నిస్తామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మల్కాజ్ గిరిలో భారీ మెజారిటీ అందించాలనే దృఢ సంకల్పంతో ఉన్నారనీ తెలిపారు. మల్కాజిగిరి పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం జిహెచ్ఎంసి పరిధిలోని కూకట్ పల్లి లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర వ్యవసాయ, చేనేత, జౌళి, మార్కెటింగ్ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, మల్కాజ్ గిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సమావేశంలో మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరి వర్ధన్ రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జి బండి రమేష్, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం, మాజీ టీపీసీసీ కార్యదర్శి గాలి బాలాజీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తుమ్మల నాగేశ్వరరావు గారు మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజ్ గిరిలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరాలంటే, కాంగ్రెస్ అధిష్ఠానం నమ్మకాన్ని నిలువుకునేలా కూకట్ పల్లిలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు పట్నం సునీత మహేందర్ రెడ్డికి భారీ మెజారిటీ అందించేలా కృషి చేయాలనీ అన్నారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ కూకట్ పల్లి తరువున కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మల్కాజ్ గిరిలో భారీ మెజారిటీ అందించాలనే దృఢ సంకల్పంతో ఉన్నారని, ప్రతి నాయకుడు, కార్యకర్త పార్టీ గెలుపే ధ్యేయంగా పని చేయడానికి పట్టుదలతో ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు గాలి బాలాజీ, తూము శ్రీనివాసరావు, శేరి సతీష్ రెడ్డి, ఏ బ్లాక్ అధ్యక్షులు పి. నాగిరెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు డివిజన్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మరోసారి సిరియాపై ఇజ్రాయెల్ దాడి



సిరియా ... ఇజ్రాయెల్ మరోసారి సిరియాపై రెచ్చిపోయింది. ఓ పక్క హమాస్ తో యుద్ధం జరుగుతుండగానే సిరియాపై ఇజ్రాయెల్ దళాలు విరుచుకుపడ్డాయి. సిరియాలో అతిపెద్ద నగరమైన అలెప్పోపై ఇజ్రాయెల్ దళాలు దాడి చేశాయి. అయితే ఈ దాడిలో 42 మంది మృతి చెందారు. హమాస్–ఇజ్రాయెల్ యుద్ధం మొదలైన తర్వాత.. గతంలో ఎన్నడూ లేని విధంగా ఇజ్రాయెల్ దళాలు సిరియాపై దాడి చేశాయి. ఈ దాడిలో మొత్తం 42 మంది మృతి చెందగా.. వారిలో 36 మంది సిరియా సైనికులే ఉన్నట్లు ఓ యుద్ధ పర్యవేక్షణ సంస్థ వెల్లడించింది. ఇజ్రాయెల్ దాడిలో సిరియా సైన్యం ఈ స్థాయిలో ప్రాణనష్టం వాటిల్లడం ఇదే తొలిసారి కావడం విశేషం. అలెప్పో విమానాశ్రయం సమీపంలోని హెజ్ బొల్లాకు చెందిన రాకెట్ కేంద్రాలే లక్ష్యంగా దాడులు జరిగాయి. ఈ విషయాన్ని బ్రిటన్ ఆధారిత సిరియన్ అబ్జర్వేటరీ ఫర్ హ్యూమన్ రైట్స్ వెల్లడించింది. ఇరాన్ కు అనుకూలంగా ఉన్న సిరియా దళాలను లక్ష్యంగా చేసుకుని ఇజ్రాయెల్ సైన్యం ఈ దాడులు జరిపిందని బ్రిటన్ సంస్థ పేర్కొంది. అయితే తమ సైనికులు మృతిచెందినట్లు సిరియా సైన్యం కూడా అధికారికంగా ప్రకటించింది. అయితే ఈ దాడుల్లో ఇజ్రాయెల్ సైన్యంతో పాటుగా స్థానిక తిరుగుబాటు దళాలు కూడా దాడి చేసినట్లు సిరియా పేర్కొంది. ఈ దాడి సిరియా సైనికులతో పాటుగా సాధారణ పౌరులు కూడా కొంత మంతి మృతి చెందినట్లు అక్కడి అధికారులు తెలిపారు.



# వెనిజులా నియంతపై పోరాటం

**అధ్యక్షపీఠంపై కన్నేసిన కురువృద్ధురాలు**

**మరియా మచాడోపై నిషేధం విధించినా పోటీకి యారిస్ సిద్ధం**

**85 ఏళ్లు పైబడినా వెన్నుచూపని అభ్యర్థిగా యారిస్ కు విపక్ష మద్దతు**

**మరియా మచాడో తనపై విధించిన నిషేధాన్ని ఎత్తివేయాలంటూ న్యాయపోరాటం చేస్తున్నారు. తనదైన శైలిలో ప్రస్తుత అధ్యక్షుడికి ముచ్చెమటలు పట్టించడంతోనే ఆమెపై 15 ఏళ్లపాటు నిషేధం విధించినట్లు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. తనపై నిషేధం ఉన్నప్పటికీ న్యాయ వ్యవస్థపై తనకు నమ్మకం ఉందని ప్రైమరీల్లో పోటీ చేశారు. గతేడాది అక్టోబరులో వెలువడిన ఫలితాల్లో ఆమెకు 93శాతం ఓట్లు దక్కాయి. అయితే, ఇటీవల ఆమెపై నిషేధాన్ని వెనిజులా ఉన్నత కోర్టు సమర్థించడంతో అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేసే అవకాశాన్ని కోల్పోయారు. ఈ పరిస్థితుల్లో తన స్థానంలో కొరీనా యారిస్‌ను నిలబెట్టారు. ఆమె అభ్యర్థిత్వాన్ని ప్రతిపక్ష కూటమి ఏకగ్రీవంగా ఆమోదించింది. ఈ ఏడాది జులైలో అధ్యక్ష ఎన్నికలు జరగనున్నాయి. అయితే నామినేషన్ నిబంధనల ప్రకారం రాజకీయ పార్టీలు రాష్ట్రపతి ఎన్నికలకు పది రోజుల ముందు వరకు తమ అభ్యర్థులను భర్తీ చేసే అవకాశాన్ని కలిగి ఉండటం ఇక్కడి ప్రత్యేకత.**

అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేస్తున్న వారిలో యువకులకు చోటు లేదనుకుంటే... దక్షిణ అమెరికా ఎన్నికల్లో కూడా అదే పరిస్థితి ఎదురైంది. అయితే అమెరికాలో పోటీ చేస్తున్న వారిలో వయస్సు పైబడిన వారే బరిలోకి దిగుతుంటే... దక్షిణ అమెరికాలో మాత్రం అందకు భిన్నమైన పరిస్థితులు ఏర్పడ్డాయి. తాజాగా వెనిజులా (దక్షిణ అమెరికా దేశంలో) 2024 జూలై నెలల్లో అధ్యక్ష ఎన్నికలకు ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయి. అలాగే ఈ ఎన్నికల్లో వెనిజులా పీఠంపై ఎవరు ఆసీనులవుతారో అనే విషయంలో తీవ్ర ఉత్కంఠ నెలకొని ఉంది. ప్రస్తుత అధ్యక్షుడు నికోలస్ మదురో అధికార పార్టీ తరపున మరోసారి అధ్యక్షపదవికి పోటీ చేస్తున్నారు. ఆయనపై ప్రత్యర్థిగా ప్రతిపక్షం తరపున ప్రొఫెసర్ కొరినా యోరిస్ పోటీకి సిద్ధమయ్యారు. విపక్షాల అభ్యర్థిగా మరియా మచాడో ఎన్నికల్లో పోటీ చేసేందుకు నిషేధం విధించడంతో చివరి నిమిషంలో యూరిస్‌ను ప్రత్యర్థిగా పోటీకి నిలబెడుతున్నారు. కొరీనా యూరిస్ వయస్సు 80 సంవత్సరాలు. ఇప్పుడు వెనిజులా అధ్యక్ష పీఠానికి పోటీపడిన వారిలో అత్యధిక వయస్సుగల అభ్యర్థిగా యూరిస్ మరో రికార్డును సొంతం చేసుకున్నారు. ఒక వేళ ప్రస్తుత అధ్యక్షుడు నికోలస్ మదురోను 80 ఏళ్ల వయస్సున్న యూరిస్ ఓడిస్తే... వెనిజులా దేశంలో సరికొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టినట్లు అవుతుంది. అధ్యక్ష పదవికి పోటీ పడుతున్న యోరిస్, వెనిజులా సొసైటీ ఆఫ్ ఫిలాసఫీ కి అధ్యక్షురాలిగా, ఇంటర్–అమెరికన్ ఫిలాసఫీ నెట్‌వర్క్‌లో ప్రముఖ సభ్యులుగా, యావత్ వెనిజులాలో గుర్తింపు పొందిన విద్యావేత్త, ఉపాధ్యాయినిగా పేరు సంపాదించుకున్నారు. దీంతో ఆమె తన దేశంలో ఓటింగ్‌ను ప్రోత్సహించడంలో కీలకపాత్ర పోషించడంతో పాటు అధికశాతం ఓట్లను సాధించుకోగలరని అక్కడి రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.

## ఎన్నికల ముందు విపక్షాలపై నికోలస్ ఉక్కుపాదం..

గత దశాబ్దకాలంగా అధికారంలో కొనసాగుతున్న నికోలస్ మదురో.. తన నియంతృత్వ పాలనతో విపక్షాలపై ఉక్కుపాదం మోపుతున్నారు. 2013లో అప్పటి అధ్యక్షుడు చావెజ్ మరణంతో అధ్యక్ష ఎన్నికలు జరిగాయి. ఆ ఎన్నికల్లో విజయం సాధించిన నికోలస్ తొలిసారి అధ్యక్ష బాధ్యతలు చేపట్టారు. అప్పటి నుంచి ప్రతిపక్షాలపై అణచివేత మొదలుపెట్టారు. ఇందుకోసం పలు కఠిన చట్టాలను అమల్లోకి తీసుకువచ్చారు. 2018లో నాలుగు నెలల ముందే ఎన్నికలకు వెళ్లిన ఆయన.. తనపై పోటీకి దిగిన అనేక మంది ప్రత్యర్థులను జైల్లో పెట్టించారు. అలాగే అధ్యక్ష ఎన్నికల సందర్భంగా చేపట్టిన ప్రచారంలో పాల్గొంటూ... యు–నైటెడ్ స్టేట్స్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్టేట్ పార్టీ అభ్యర్థి మచాడోకు సన్నిహితంగా ఉన్న డిగ్నోరా హెర్నాండెజ్, హెన్రీ అల్వియారెజ్. ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేయడాన్ని ఖండిస్తూ ఒక ప్రకటన విడుదల చేసింది. ప్రధాన ప్రతిపక్ష అభ్యర్థి ప్రచారంలో ఇద్దరు సభ్యులను నిర్బంధించి, మరో ఏడుగురికి వారెంట్లు జారీ చేయాలని మదురో ప్రభుత్వంతో పాటు అతని ప్రతినిధులు తీసుకున్న నిర్ణయం వెనిజులాలోని ప్రతిపక్ష పార్టీలపై అణచివేతకు, ఆందోళనకరమైన తీవ్రతను సూచిస్తుందని కొరినా మచాడో దుయ్యబట్టారు.

ఈసారి ఆయనకు పోటీగా 56 ఏళ్ల మరియా మచాడో అధ్యక్ష బరిలోకి దిగారు. ఈ విషయాన్ని గతేడాది జూన్‌లో ఆమె అధికారికంగా ప్రకటించారు. అయితే, ఆ తర్వాత కొద్దిరోజులకే ప్రభుత్వ కంప్ట్రోలర్ జనరల్ ఆమెపై అనర్హత వేటు వేశారు. పలు ఆర్థికపరమైన అవకతవకలకు పాల్పడ్డారన్న ఆరోపణలపై 15 ఏళ్ల పాటు ప్రభుత్వ పదవులు చేపట్టకుండా నిషేధం విధించారు. దీంతో ప్రతిపక్షపార్టీలు ప్రస్తుత అధ్యక్షుడిపై పోటీకి తగిన అభ్యర్థిని ఎంపిక చేయడంలో తలమునకలై చివరకు విద్యావంతురాలైన కొరీనా యూరిస్ ను పోటీకి నిలబెడుతున్నాయి. యూరిస్‌పై పూర్తి విశ్వాసం ఉంది. గౌరవ ప్రదమైన వ్యక్తి అని మేం గుర్తించాం. ఆమె తన విద్యా, వృత్తిపరమైన అంశాలతోపాటు మానవ జీవితంలో ఆమెకు తెలిసిన వారందరికీ తగిన గౌరవం ఉంది” అని మచాడో ఇటీవల నిర్వహించిన విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. ఈ సందర్భండా యూరిస్ మాట్లాడుతూ “నేను మరియా కొరినాకు ధన్యవాదాలు చెబుతున్నాను. మనమందరం కలిసికట్టుగా మన దేశాన్ని పునర్నిర్మించాల్సిన అవసరం ఉందని ప్రజలకు పిలుపునిచ్చారు. అందుకు దేశ అధ్యక్షురాలిగా పదవిని చేపట్టేందుకు తనన్ను ఎంపిక చేసినందున ప్రజలపై నమ్మకంతో పాటు ఎంతో గర్వపడుతున్నానని చెప్పారు.

ఎన్నికల్లో తనపై పోటీకి నిలబడే అభ్యర్థులపై అణచివేత ధోరణిని అవలంభిస్తున్న వెనిజులా అధ్యక్షుడు నికోలస్ మదురో తన పదవిని అడ్డం పెట్టుకొని భవిష్యత్తులో మరెన్ని చర్యలకు పాల్పడతారో అన్న ఆందోళనలు కూడా ఇప్పుడు అభ్యర్థుల్లో వ్యక్తం అవుతున్నాయి. అయితే దక్షిణ అమెరికాలో వెనిజులా దేశంలో 2024 జులై నెలలో జరిగే ఎన్నికల్లో ప్రత్యర్థిగా విద్యావంతురాలైన 80 ఏళ్ల ప్రొఫెసర్ కొరినా యోరిస్ పోటీ చేయడం, ఇప్పటికే ప్రతిపక్షపార్టీ అభ్యర్థికి దాదాపుగా 93శాతం ఓట్లు లభిస్తుండటంతో యోరిస్ వెనిజులాకు కాబోయే అధ్యక్షురాలిగా... తొలి మహిళగా సరికొత్త చరిత్రను సృష్టించే అవకాశాలున్నాయని రాజకీయ నిపుణులు చెబుతున్నారు.

**– వి.వి.వెంకటేశ్వరరావు, 63008 66637.**





## రాజకీయ నేపథ్యం లేకుండానే అధ్యక్షపీఠం బరిలోకి...

80 ఏళ్ల కొరీనా యారిస్ విద్యావంతురాలిగా మంచి పేరు సంపాదించుకున్నారు. ఆమె ఫిలాసఫీలో గ్రాడ్యుయేషన్, హిస్టరీలో పీహెచ్‌డీ పూర్తి చేశారు. ఫిలాసఫర్‌గా, ప్రొఫెసర్‌గా కెరీర్ కొనసాగిస్తున్న ఆమెకు ఎలాంటి రాజకీయ నేపథ్యం లేదు. 2022లో ప్రతిపక్ష కూటమికి ప్రైమరీ ఎన్నికలు నిర్వహించే నేషనల్ ప్రైమరీ కమిషన్‌లో సభ్యురాలిగా చేరారు. గతేడాది చివర్లో జరిగిన ప్రైమరీ ఎన్నికలు ఈమె ఆధ్వర్యంలోనే జరిగాయి. ఆ ఎన్నికల్లో అత్యధిక శాతం ఓట్లు సాధించిన మరియా మచాడోపై ఇటీవల వెనిజులా సుప్రీం కోర్ట్ ఆఫ్ జస్టిస్ నిషేధం విధించడంతో విపక్షపార్టీలు వెనిజులా అధ్యక్ష అభ్యర్థిగా యారిస్‌ను ఎంచుకున్నాయి.







## దాదా మళ్లీ మొదలు పెట్టాడయ్యా: హీటెడ్ ఆర్గ్యుమెంట్

ఐపీఎల్ 2024 సీజన్ రసవత్తరంగా సాగుతోంది. అనూహ్య ఫలితాలు వెలువడుతున్నాయి. థ్రిల్లర్స్ను తలపిస్తోన్నాయి. చెన్నై సూపర్ కింగ్స్ తన ఆధిపత్యాన్ని కొనసాగిస్తోంది. ఇప్పటి వరకు ఆడిన రెండు మ్యాచ్లల్లో ఘన విజయాలను సాధించింది. నాలుగు పాయింట్లతో టేబుల్ టాపర్గా నిలిచింది. సీఎస్కే తరహాలోనే రాజస్థాన్ రాయల్స్ సత్తా చాటుతోంది. ఆడిన రెండింట్లోనూ గెలుపు బావుటా ఎగురవేసింది. నాలుగు పాయింట్లతో రెండో స్థానంలో నిలిచింది సంజు శాంసన్ టీమ్. గురువారం రాత్రి జైపూర్లో జరిగిన మ్యాచ్లో ఢిల్లీ కేపిటల్స్ను 12 పరుగుల తేడాతో మట్టికరిపించింది. తొలుత బ్యాటింగ్లో, అనంతరం బౌలింగ్లో రాణించిందీ జట్టు.

తన హోమ్ గ్రౌండ్స్ జైపూర్లోని సవాయ్ మాన్సింగ్ స్టేడియంలో గురువారం రాత్రి జరిగిన మ్యాచ్లో గులాబీ జెండా ఎగిరింది. తొలుత బ్యాటింగ్కు దిగిన రాజస్థాన్ రాయల్స్.. నిర్ణీత 20 ఓవర్లల్లో అయిదు వికెట్ల నష్టానికి 185 పరుగులు చేసింది. టాప్ ఆర్డర్ బ్యాటర్ రియాన్ పరాగ్.. 84 పరుగులతో దుమ్ము లేపాడు. 45 బంతుల్లో ఆరు సిక్సర్లు, ఏడు ఫోర్లతో చెలరేగాడు.

అనంతరం ఛేజింగ్కు దిగిన ఢిల్లీ కేపిటల్స్ ఈ లక్ష్యాన్ని అందుకోలేకపోయింది. 173 పరుగుల వద్దే నిలిచిందా జట్టు ప్రస్థానం. ఢిల్లీ కేపిటల్స్కు వరుసగా రెండో ఓటమి ఇది. తొలి గేమ్లో పంజాబ్ కింగ్స్ చేతిలో పరాజయం పాలైంది. ప్రత్యర్థి టీమ్ మారినా దాని ఫేట్ మాత్రం ఛేంజ్ కాలేదు.

ఛేజింగ్ మొదట్లోనే ఢిల్లీ కేపిటల్స్ క్యాంప్ వేడెక్కింది. హెడ్ కోచ్ రికీ పాంటింగ్, డైరెక్టర్ సౌరవ్ గంగూలీ.. ఫోర్త్ అంపైర్తో వాగ్వివాదానికి దిగడం కనిపించింది. అతనితో వాగ్వివాదానికి దిగారు.

# కోహ్లీ నుంచి మరో క్లాస్ ఇన్నింగ్స్...

- టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న కోల్ కతా
- 20 ఓవర్లలో 6 వికెట్లకు 182 పరుగులు చేసిన ఆర్సీబీ
- 59 బంతుల్లో 83 పరుగులు చేసిన కోహ్లీ



బ్యాటింగ్ కింగ్ విరాట్ కోహ్లీ తన ఫామ్ ను కొనసాగిస్తున్నాడు. కోల్ కతా నైట్ రైడర్స్ తో బెంగళూరులో జరుగుతున్న మ్యాచ్ లో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు మొదట బ్యాటింగ్ చేసింది. విరాట్ కోహ్లీ మరోసారి తన క్లాస్ బ్యాటింగ్ ను ప్రదర్శించిన వేళ... ఆర్సీబీ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లకు 182 పరుగులు చేసింది. ఓపెనర్ గా బరిలో దిగిన కోహ్లీ 59 బంతుల్లో 4 ఫోర్లు, 4 సిక్సులతో 83 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. చివర్లో దినేశ్ కార్తీక్ ధనాధన్ ఇన్నింగ్స్ ఆడాడు. డీకే 8 బంతుల్లో 3 సిక్సర్లతో 20 పరుగులు చేశాడు. ఐపీఎల్ చరిత్రలోనే అత్యంత ఖరీదైన ఆటగాడిగా రికార్డు పుటల్లోకెక్కిన మిచెల్ స్టార్క్ (రూ.24.75 కోట్లు) ఈ మ్యాచ్‌లో ఒక్క వికెట్ కూడా తీయలేకపోయాడు.

4 ఓవర్లు విసిరి 47 పరుగులు సమర్పించుకున్నాడు. ఇన్నింగ్స్ చివరి ఓవర్ ను విసిరిన స్టార్క్ ఆ ఓవర్లో రెండు సిక్సులు సహా 16 పరుగులు ఇచ్చాడు. అంతకుముందు, ఆర్సీబీ ఇన్నింగ్స్ చూస్తే... ఓపెనర్ గా వచ్చిన కెప్టెన్ ఫాఫ్ డుప్లెసిస్ 8 పరుగులకే వెనుదిరిగాడు. కామెరాన్ గ్రీన్ 33, గ్లెన్ మ్యాక్స్ వెల్ 28 పరుగులు చేశారు. మ్యాక్స్ వెల్ కు రెండు సార్లు లైఫ్ లభించినప్పటికీ సద్వినియోగం చేసుకోలేకపోయాడు. రజత్ పాటిదార్ (3), అనుజ్ రావత్ (3) విఫలమయ్యారు. కోల్ కతా నైట్ రైడర్స్ బౌలర్లలో హర్షిత్ రాణా 2, ఆండ్రీ రసెల్ 2, సునీల్ నరైన్ 1 వికెట్ తీశారు.

# కన్నీటి పర్యంతమైన రియాన్ పరాగ్!

రాజస్థాన్ రాయల్స్ యువ బ్యాటర్ రియాన్ పరాగ్ తీవ్ర భావోద్వేగానికి గురయ్యాడు. ఐపీఎల్ 2024 సీజన్లో భాగంగా ఢిల్లీ క్యాపిటల్స్తో గురువారం జరిగిన మ్యాచ్లో రియాన్ పరాగ్ (45 బంతుల్లో 7 ఫోర్లు, 6 సిక్సతో 84 నాటౌట్) విధ్వంసకర బ్యాటింగ్తో రాజస్థాన్ రాయల్స్ విజయంలో కీలక పాత్ర పోషించాడు.

36 పరుగులకే 3 వికెట్లు కోల్పోయి కష్టాల్లో ఉన్న జట్టును విధ్వంసకర బ్యాటింగ్తో రియాన్ పరాగ్ ఆదుకున్నాడు. అన్రిచ్ నోకియా వేసిన ఆఖరి ఓవర్లో వరుసగా 4, 4, 6, 4,6, 1తో 25 పరుగులు చేసి మ్యాచ్ను మలుపు తిప్పాడు. ఈ ప్రదర్శనతో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్తో పాటు మరో మూడు అవార్డులను సొంతం చేసుకున్నాడు.

ఈ మ్యాచ్ విన్నింగ్ ప్రదర్శన పట్ల రియాన్ పరాగ్ భావోద్వేగానికి గురయ్యాడు. కన్నీళ్లు పెట్టుకున్నాడు. తన తల్లి ముందు మ్యాచ్ విన్నింగ్ ప్రదర్శన చేయడం గర్వంగా ఉందని చెప్పాడు.

'మా అమ్మ ఇక్కడ ఉంది. ఈ రోజు నా ఆటను ప్రత్యక్షంగా చూసింది. నా ప్రదర్శన పట్ల గర్వపడి ఉంటుంది. గత నాలుగేళ్లుగా నా కష్టాలను చూసిన ఆమెకు ఈ ప్రదర్శన సంతోషాన్నిచ్చిందనుకుంటా. ఈ తరహా ప్రదర్శన కోసం నేను తీవ్రంగా కష్టపడ్డాను. దేశవాళీ క్రికెట్లోనూ మెరుగైన ప్రదర్శన చేశాను. అది నాకు చాలా ఉపయోగపడింది. వికెట్ నెమ్మదిగా ఉన్నప్పుడు టాప్-4లో ఎవరైనా 20 ఓవర్లు ఆడాలి. తొలి మ్యాచ్లో సంజూ భయ్యా ఈ పని చేశాడు. ఈ మ్యాచ్ కోసం నేను చాలా కష్టపడ్డాను. అనారోగ్యంతో గత మూడు రోజులు నేను బెడ్పైనే ఉన్నాను. పెయిన్ కిల్లర్స్ తీసుకొని ఈ రోజే లేచాను. జట్టు విజయంలో కీలక పాత్ర పోషించినందుకు సంతోషంగా ఉంది.'అని రియాన్ పరాగ్ చెప్పుకొచ్చాడు.

ఈ మ్యాచ్లో ముందుగా బ్యాటింగ్ చేసిన రాజస్థాన్ రాయల్స్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లకు 185 పరుగులు చేసింది.

రియాన్ పరాగ్(45 బంతుల్లో 7 ఫోర్లు, 6 సిక్సతో 84 నాటౌట్) విధ్వంసకర బ్యాటింగ్తో చెలరేగాడు. అనంతరం ఢిల్లీ క్యాపిటల్స్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లకు 173 పరుగులే చేసి ఓటమిపాలైంది.

డేవిడ్ వార్నర్(34 బంతుల్లో 5 ఫోర్లు, 3 సిక్సతో 49), ట్రిస్టన్ స్టబ్స్(23 బంతుల్లో 2 ఫోర్లు, 3 సిక్సతో 44 నాటౌట్) రాణించినా ఫలితం లేకపోయింది. రాజస్థాన్ బౌలర్లలో చాహల్, బర్గర్ రెండు వికెట్లు తీయగా.. ఆవేశ్ ఖాన్ ఓ వికెట్ పడగొట్టాడు.



# తలతిక్క నిర్ణయాలు : ఆ టీమ్‌కు అసలు సెన్స్ ఉందా

ఐపీఎల్ 2024 సీజన్లో వరుసగా రెండో పరాజయాన్ని చవి చూసింది. గురువారం రాత్రి జైపూర్లో జరిగిన మ్యాచ్లో రాజస్థాన్ రాయల్స్ చేతిలో చిత్తుగా ఓడింది. 12 పరుగుల తేడాతో మట్టికరిపించింది. ఇప్పటివరకు ఆడిన రెండు మ్యాచుల్లోనూ ఓడింది డీసీ. సున్నా పాయింట్లతో టేబుల్లో ఎనిమిదో స్థానంలో నిలిచింది.

ఆదివారం తన తదుపరి మ్యాచ్ను ఆడబోతోంది డీసీ. బలమైన చెన్నై సూపర్ కింగ్స్తో తలపడనుంది. విశాఖపట్నంలో సాయంత్రం 7:30 గంటలకు మ్యాచ్ షెడ్యూల్ అయింది. వరుసగా రెండు మ్యాచ్లల్లో గెలిచి కాక మీద ఉన్న చెన్నై సూపర్ కింగ్స్ను ఢీకొట్టి గెలవడం అంటే అంత ఈజీ కాదు.

జైపూర్లోని సవాయ్ మాన్సింగ్ స్టేడియంలో గురువారం రాత్రి జరిగిన మ్యాచ్లో గులాబీ జెండా ఎగిరిన విషయం తెలిసిందే. తొలుత బ్యాటింగ్కు దిగిన రాజస్థాన్ రాయల్స్.. నిర్ణీత 20 ఓవర్లల్లో అయిదు వికెట్ల నష్టానికి 185 పరుగులు చేసింది. టాప్ ఆర్డర్ బ్యాటర్ రియాన్ పరాగ్.. 84 పరుగులతో దుమ్ము లేపాడు. 45 బంతుల్లో ఆరు సిక్సర్లు, ఏడు ఫోర్లతో చెలరేగాడు.

అనంతరం ఛేజింగ్కు దిగిన ఢిల్లీ కేపిటల్స్ ఈ లక్ష్యాన్ని అందుకోలేకపోయింది. 173 పరుగుల వద్దే నిలిచిందా జట్టు ప్రస్థానం. ఢిల్లీ కేపిటల్స్కు వరుసగా రెండో ఓటమి ఇది. తొలి గేమ్లో పంజాబ్ కింగ్స్ చేతిలో పరాజయం పాలైంది. ప్రత్యర్థి టీమ్



మారినా దాని ఫేట్ మాత్రం ఛేంజ్ కాలేదు.

ఈ ఓటమిపై టామ్ మూడీ స్పందించాడు. దీనికి నైతికి బాధ్యత ఢిల్లీ కేపిటల్సే బాధ్యత వహించాల్సి ఉంటుందని వ్యాఖ్యానించాడు. ఈ రెండు ఓటములకు ప్రధాన కారణం.. స్వయంకృాఎతాపరాథమేనని పేర్కొన్నాడు. జట్టు కూర్పులో ఏ మాత్రం సెన్స్ లేకుండా వ్యవహరిస్తోందంటూ మండిపడ్డాడు.

పృాఎథ్వీ షా వంటి టీ20 స్పెషలిస్ట్ బ్యాటర్ను బెంచ్కే పరిమితం చేయడాన్ని తప్పు పట్టాడు టామ్ మూడీ. టీ20ల్లో అంతర్జాతీయ మ్యాచ్లను ఆడిన అనుభవం ఉన్న పృాఎథ్వీ షాను డగౌట్లో కూర్చోబెట్టడం సరైన వ్యూహం అనిపించుకోదని పేర్కొన్నాడు. పృాఎథ్వీ షా సరిగ్గా ఆడట్లేదనే కారణాన్ని చూపడం సరికాదని, డగౌట్లో కూర్చున్న ప్లేయర్ ఎలా స్కోర్ చేయగలుగుతాడని ఎద్దేవా చేశారు.

ఢిల్లీ కేపిటల్స్ ఆడిన తొలి రెండు మ్యాచ్లల్లో పృాఎథ్వీ షాకు చోటు దక్కలేదనే విషయం తెలిసిందే. రికీ భుయ్ను తుదిజట్టులోకి తీసుకుంది. అతను మాత్రం ఆశించిన స్థాయిలో ఆడట్లేదు. తొలి గేమ్లో మూడు, రెండో మ్యాచ్లో సున్నా పరుగులకు అవుట్ అయ్యాడు. అంతర్జాతీయ మ్యాచ్లను ఆడిన అనుభవం ఉన్న పృాఎథ్వీ షాను ప్లేయింగ్ 11లోకి తీసుకోకపోవడం సరికాదని అన్నాడు.

# వేరీజ్ మ్యాడ్ మ్యాక్సీ: ఆర్సీబీలో గందరగోళం



ఐపీఎల్ 2024 సీజన్ 17వ ఎడిషన్లో భాగంగా నేడు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు.. తన మూడో మ్యాచ్ ఆడబోతోంది. హోమ్ పిచ్పై కోల్కత నైట్ రైడర్స్తో తలపడనుంది. సాయంత్రం 7:30 గంటలకు చిన్నస్వామి స్టేడియంలో మ్యాచ్ మొదలవుతుంది.

కోల్కత నైట్ రైడర్స్కు ఇది సెకెండ్ గేమ్. ఈ రెండు జట్లు కూడా ఒక్కో మ్యాచ్ గెలిచాయి ఇప్పటివరకు. రెండు పాయింట్లను సాధించాయి. ఈడెన్ గార్డెన్స్లో జరిగిన తొలి మ్యాచ్లో సన్రైజర్స్ హైదరాబాద్పై ఘన విజయం సాధించింది కోల్కత. ప్రస్తుతం పాయింట్ల పట్టికలో నాలుగో స్థానంలో కొనసాగుతోంది. ఈ మ్యాచ్లో గెలిస్తే తన స్థానాన్ని మరింత మెరుగుపర్చుకునే అవకాశాలు ఉన్నాయి.

గత ట్రాక్ రికార్డ్ తిరగేస్తే- నైట్ రైడర్స్ గెలవడానికే ఛాన్సెస్ ఉన్నాయి. బెంగళూరులో ఆర్సీబీతో ఆడిన చివరి అయిదు మ్యాచ్లల్లో కోల్కతదే పైచేయి. 2016, 2017, 2018, 2019, 2023 సీజన్లల్లో సొంత స్టేడియంలో ఆర్సీబీని ఓడిస్తూ వస్తోంది. 2015లో చివరిసారిగా బెంగళూరులో ఆర్సీబీ చేతిలో ఓడింది కోల్కత. అప్పటి నుంచి గత సీజన్ వరకూ అన్నీ విజయాలే.

కాగా- ఆల్రౌండర్ గ్లెన్ మ్యాక్స్వెల్ ఫామ్లో లేకపోవటం రాయల్ ఛాలెంజర్స్ను ఆందోళనకు గురి చేస్తోంది. ఇప్పటివరకు ఆడిన రెండు మ్యాచ్లల్లో అతను చేసింది ముచ్చటగా మూడు పరుగులే. రెండు మ్యాచ్లల్లో కలిపి ఆరు బంతులను మాత్రమే ఎదుర్కొన్నాడు. సన్రైజర్స్ హైదరాబాద్తో జరిగిన ఓపెనర్లో గోల్డెన్ డక్ సాధించారు మ్యాక్స్వెల్. ఎదుర్కొన్న తొలిబంతికే వెనుదిరిగాడు. దీపక్ చాహర్ బౌలింగ్లో వికెట్ కీపర్ ఎంఎస్ ధోనీకి క్యాచ్ ఇచ్చి అవుట్ అయ్యాడు. పంజాబ్ కింగ్స్తో సొంత గ్రౌండ్లో జరిగిన రెండో మ్యాచ్లోనూ ఎక్కువ సేపు క్రీజ్లో నిల్చోలేకపోయాడు. అయిదు బంతులను ఎదుర్కొని మూడు పరుగులు చేసి హర్ప్రీత బ్రార్ బౌలింగ్లో క్లీన్ బౌల్డ్ అయ్యాడు. పంజాబ్ కింగ్స్తో మ్యాచ్లో బౌలర్గా ఫర్వాలేదనిపించుకున్నాడు మ్యాక్స్వెల్. మూడు ఓవర్లల్లో 29 పరుగులు ఇచ్చి రెండు వికెట్లు కూల్చాడు. సీఎస్కేతో మ్యాచ్లో పెద్దగా బౌలింగ్ చేయలేకపోయాడు. ఒక్క ఓవర్ మాత్రమే సంధించాడు. అతను ఫామ్లో లేకపోవడం వల్ల ఆర్సీబీ బ్యాటింగ్ ఆర్డర్ తడబడుతోంది. మిడిలార్డర్లో మ్యాక్స్వెల్ కొద్దిసేపైనా క్రీజ్లో నిల్చోగలిగితే గెలుపోటములు తారుమారు కావొచ్చు. బౌలర్ ఎవరైనా సరే ముప్పతిప్పలు పెట్టి మూడు చెరువుల నీళ్లు తాగించే మ్యాడ్ మ్యాక్సీ.. ఈ మ్యాచ్లో సత్తా చాటాలని ఫ్యాన్స్ కోరుకుంటోన్నారు. బౌలర్లను ఎదుర్కొనడంలో వెనకాముందు చూడకుండా ఆడే మ్యాడ్నెస్ మ్యాక్సీ మళ్లీ ఫామ్లోకి రావాలని ఫ్రాంఛైజీ సైతం ఆశిస్తోంది.

## హేటర్స్ ఎంతకు తెగించారు



ఐపీఎల్ 2024 సీజన్ టైటిల్ హాట్ ఫేవరెట్గా బరిలోకి దిగిన ముంబై ఇండియన్స్ ఇప్పటివరకూ బోణీ చేయలేదు. ఆడిన రెండింట్లోనూ తన ప్రత్యర్థుల చేతిలో చిత్తయింది. ఐపీఎల్లో ఇప్పటివరకు బోణీ కొట్టని జట్లు ఏవైనా ఉన్నాయా అంటే ముంబై ఇండియన్స్, లక్నో సూపర్ జెయింట్సే.

లక్నో సూపర్ జెయింట్స్ మాటెలా ఉన్నప్పటికీ.. ముంబై ఇండియన్స్ వరుస ఓటములు సోషల్ మీడియాలో హాట్ టాపిక్గా మారాయి. రెండు మ్యాచ్లల్లోనూ పరాజయాలను చవి చూడటం ఆ జట్టు కాన్ఫిడెంట్ను దెబ్బ తీసినట్టయింది. తొలి మ్యాచ్లో గుజరాత్ టైటాన్స్పై, రెండో గేమ్లో సన్రైజర్స్ హైదరాబాద్పై పోరాడి ఓడింది ముంబై. గెలుపు అంచుల వరకూ వెళ్లింది. దాన్ని విజయంగా మలచుకోలేకపోయింది. ప్రత్యేకించి- సన్రైజర్స్ హైదరాబాద్పై జరిగిన మ్యాచ్.. ముంబై ఇండియన్స్ పోరాట స్ఫూర్తికి అద్దం పట్టింది. ఆరెంజ్ ఆర్మీ నిర్దేశించిన 277 పరుగుల కొండంత లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో ఏ మాత్రం వెన్ను చూపలేదు. జట్టు స్కోరును 246 పరుగుల వరకూ తీసుకెళ్లింది. ఒక దశలో గెలిచే స్థితిలో కనిపించింది కూడా. ఈ ఓటముల దెబ్బకు కెప్టెన్ హార్దిక్ పాండ్యా మీమర్స్, హేటర్స్కు టార్గెట్ అయ్యాడు. విచ్చలవిడిగా అతన్ని ట్రోల్ చేశారు మీమర్స్. రోహిత్ శర్మను కాదని హార్దిక్ పాండ్యాకు కెప్టెన్సీని అప్పగించడమే దీనికి కారణమని ప్రత్యేకించి చెప్పుకోనక్కర్లేదు. రోహిత్ శర్మను అభిమానించే వాళ్లంతా పాండ్యాను ట్రోల్ చేయడం ద్వారా తమ కోపాన్ని, అసహనాన్ని ప్రదర్శించారు. అక్కడితో ఆగలేదు హేటర్స్. చివరికి పాండ్యా భార్య నటాషా స్టాంకోవిక్పైనా మీమ్స్ పెట్టడం, ఆమెపై కామెంట్స్ పోస్ట్ చేయడం చర్చనీయాంశమైంది. భార్య వల్లే అతను మ్యాచ్పై కాన్సన్ట్రేట్ చేయట్లేదంటూ విమర్శలు గుప్పిస్తోన్నారు. పాండ్యా ఫెయిల్యూర్స్ వెనుక నటాషా ఎఫెక్ట్ ఉందంటూ మండిపడుతున్నారు.

### హార్దిక్ పాండ్యా, మలింగ మధ్య విభేదాలు?

ముంబయి ఇండియన్స్ శిబిరంలో ఏదో జరుగుతోందన్న అనుమానాలు తలెత్తుతున్నాయి. ఇటీవల గుజరాత్ టైటాన్స్ నుంచి హార్దిక్ పాండ్యాను తీసుకువచ్చి ముంబయి ఇండియన్స్ కు కెప్టెన్ గా చేశారు. కానీ, ఐపీఎల్ తాజా సీజన్ లో ఇప్పటివరకు ఆడిన రెండు మ్యాచ్ ల్లో ముంబయి జట్టు ఓటమిపాలైంది. రోహిత్ శర్మను కెప్టెన్ గా తప్పించి హార్దిక్ పాండ్యాను నూతన సారథిగా ప్రకటించినప్పుడే... జట్టులోని ఆటగాళ్లు, పలువురు సిబ్బంది కూడా హార్ట్ బ్రోకెన్ ఎమోజీలతో తమ స్పందన వెలిబుచ్చారు. ఇప్పుడు హార్దిక్ పాండ్యా జట్టు పగ్గాలు చేపట్టి, రెండు మ్యాచ్ లు జరిగిన తర్వాత కూడా ముంబయి శిబిరంలో పరిస్థితులు సజావుగా ఉన్నాయని ఎవరూ చెప్పలేని పరిస్థితి నెలకొంది. అందుకు నిదర్శనంగా ఇటీవల ఒక వీడియో వైరల్ అయింది. సన్ రైజర్స్ చేతిలో ఓటమి అనంతరం... హార్దిక్ పాండ్యా తమ బౌలింగ్ కోచ్ లసిత్ మలింగను ఏదో మొక్కుబడిగా ఆలింగనం చేసుకుని, కనీసం ముఖం కూడా చూడకుండా పక్కకు మరలాడు. ఇప్పుడు కూడా మలింగ, హార్దిక్ పాండ్యాలతో కూడిన మరో వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. మలింగ, బ్యాటింగ్ కోచ్ పొలార్డ్ డగౌట్ వద్ద పక్కపక్కనే కూర్చుని ఉండగా, అక్కడే పాండ్యా కూడా నిలుచుని ఉన్నాడు. పొలార్డ్ పైకి లేచి పాండ్యాను కూర్చోమని చెప్పేంతలో... మలింగ ఒక్కసారిగా పైకి లేచి, పొలార్డ్ ను లేవొద్దని చెప్పి, తాను అక్కడ్నించి వెళ్లిపోయాడు. పాండ్యా పక్కన కూర్చోవడం ఇష్టం లేకనే మలింగ వెళ్లిపోయాడన్నది ఆ వీడియోలో సీన్ చూస్తే అర్థమవుతోంది.

## 500 టీ20 మ్యాచ్ ఆడబోతున్న ఐపీఎల్ స్టార్..
# మ్యాన్ ఆఫ్ మెయిడెన్ ఓవర్స్



ఐపీఎల్ 2024 సీజన్ 17వ ఎడిషన్లో భాగంగా నేడు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు.. తన మూడో మ్యాచ్ ఆడబోతోంది. హోమ్ పిచ్పై కోల్కత నైట్ రైడర్స్తో తలపడనుంది. సాయంత్రం 7:30 గంటలకు చిన్నస్వామి స్టేడియంలో మ్యాచ్ మొదలవుతుంది.కోల్కత నైట్ రైడర్స్కు ఇది సెకెండ్ గేమ్. ఈ రెండు జట్లు కూడా ఒక్కో మ్యాచ్ గెలిచాయి ఇప్పటివరకు. రెండు పాయింట్లను సాధించాయి. ఈడెన్ గార్డెన్స్లో జరిగిన తొలి మ్యాచ్లో సన్రైజర్స్ హైదరాబాద్పై ఘన విజయం సాధించింది కోల్కత. ప్రస్తుతం పాయింట్ల పట్టికలో నాలుగో స్థానంలో కొనసాగుతోంది. ఈ మ్యాచ్లో గెలిస్తే తన స్థానాన్ని మరింత మెరుగుపర్చుకునే అవకాశాలు ఉన్నాయి. గత ట్రాక్ రికార్డ్ తిరగేస్తే- నైట్ రైడర్స్ గెలవడానికే ఛాన్సెస్ ఉన్నాయి. బెంగళూరులో ఆర్సీబీతో ఆడిన చివరి అయిదు మ్యాచ్లల్లో కోల్కతదే పైచేయి. 2016, 2017, 2018, 2019, 2023 సీజన్లల్లో సొంత స్టేడియంలో ఆర్సీబీని ఓడిస్తూ వస్తోంది. 2015లో చివరిసారిగా బెంగళూరులో ఆర్సీబీ చేతిలో ఓడింది కోల్కత. అప్పటి నుంచి గత సీజన్ వరకూ అన్నీ విజయాలే. కాగా- ఈ మ్యాచ్ కేకేఆర్ స్టార్ స్పిన్ బౌలర్ సునీల్ నరైన్కు చిరస్మరణీయంగా మారబోతోంది. ఇది- అతను ఆడబోయే 500 టీ20 మ్యాచ్. ఇప్పటివరకు 499 మ్యాచ్లను ఆడాడు సునీల్. ఐపీఎల్లో 163వది. 2012 నుంచి ఇప్పటివరకు కంటిన్యూగా ఐపీఎల్ మ్యాచ్లను ఆడుతూ వస్తోన్నాడు. అంతకంటే ముందే అతని టీ20 కెరీర్ మొదలైంది. 2011లో టీ20ల్లో అడుగు పెట్టాడు. 499 మ్యాచ్లను ఆడాడు. 536 వికెట్లు పడగొట్టాడు. ఇప్పటివరకు 500 టీ20 మ్యాచ్లను ఆడిన ప్లేయర్లు ఇద్దరే. డ్వేన్ బ్రావో, షోయబ్ మాలిక్ మాత్రమే ఈ మార్కును అందుకున్నారు. బ్రావో- 573, షోయబ్ మాలిక్- 542 మ్యాచ్లను ఆడారు. టీ20ల్లో 500లకు పైగా వికెట్లు పడగొట్టిన నాలుగో బౌలర్ కూడా సునీల్ నరైనే. అతనికంటే ముందు బ్రావో- 625, రషీద్ ఖాన్- 566, ఇమ్రాన్ తాహిర్- 502 వికెట్లు తీసుకున్నారు. టీ20ల్లో షేన్ వాట్సన్, రోహిత్ శర్మను అత్యధిక సార్లు అవుట్ చేసిన రికార్డు కూడా అతని పేరు మీదే ఉంది. వారిద్దరినీ పదేసి సార్లు అవుట్ చేశాడు. టీ20ల్లో మ్యాన్ ఆఫ్ ది మెయిడెన్ ఓవర్స్గా గుర్తింపు ఉంది సునీల్కు. బౌలర్లకు పీడకలగా భావించే ఈ టీ20 ఫార్మట్లో ఒక్క పరుగు కూడా ఇవ్వకుండా మెయిడెన్ ఓవర్లు సంధించడం అంటే అసాధారణ విషయం. అలాంటిది ఇప్పటివరకు 30 మెయిడెన్ ఓవర్లు వేశాడీ వెస్టిండీస్ స్టార్ బౌలర్. సునీల్ నరైన్ బౌలింగ్లోనే ఎంఎస్ ధోనీ కెరీర్లోనే లోయెస్ట్ స్ట్రైక్ రేట్ నమోదు చేయడం అతని సత్తాకు నిదర్శనం.

# లెజెండ్ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయే చిత్రం

గాడ్ ఆఫ్ మాసెస్ నటసింహ నందమూరి బాలకృష్ణ, బ్లాక్ బస్టర్ డైరెక్టర్ బోయపాటి శ్రీను కలిసి మూడు బ్లాక్ బస్టర్స్ అందించారు. 14 రీల్స్ ఎం టర్టై న్మెంట్, వారాహి చలనచిత్రం బ్యానర్లపై రామ్ ఆచంట, గోపీచంద్ ఆచంట, అనిల్ సుంకర, సాయి కొర్రపాటి నిర్మించిన 'లెజెండ్' రీ-రిలీజ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో చిత్ర యూనిట్ లెజెండ్ బ్లాక్ బస్టర్ 10 ఇయర్స్ వేడుకలని ఘనంగా నిర్వహించారు. లెజెండ్ బ్లాక్ బస్టర్ 10 ఇయర్స్ వేడుకలో గాడ్ ఆఫ్ మాసెస్ నటసింహ నంద మూరి బాలకృష్ణ మాట్లాడుతూ.. నాకు ధన్యమైన జన్మనిచ్చి, నన్ను మీ అందరి గుండెల్లో ఆయన ప్రతిరూపంగా నిలిపిన దైవాంశ సంభూతుడు, కారణజన్ముడు, విశ్వ విఖ్యాత నట సార్వభౌమ, నా గురువు, నా దైవం, నా కన్నతండ్రికి పాదాభివందనం తెలియజేస్తున్నాను. ఈ వేడుక సినిమా విడుదలకు ముందు జరుపుకునే పండగలాంటి అనుభూతిని ఇస్తుంది. ఎల్లుండి ఈ సినిమా రీరిలీజ్ అవుతుంది. మళ్ళీ వందరోజుల పండగ జరువుకుంటాం. నిర్మాతలు రామ్ ఆచంట, గోపీచంద్ ఆచంట, అనిల్ సుంకర, సాయి కొర్రపాటి గారికి శుభాకాం క్షలు అభిమానులకు, తోటికళాకారులకు అందరికీ హృదయపూర్వక నమస్కా రాలు తెలియజేస్తున్నాను. మంచి ఉద్దేశంతో సినిమాలు తీస్తే తెలుగు ప్రేక్షకులు ఎంతో గొప్పగా ఆదరిస్తారు. వెన్నుతట్టి ఇంకా ఇలాంటి మంచి సినిమాలు చేయాలని ప్రోత్సహిస్తారు. తెలుగు సినిమాల ప్రభావం యావత్ దేశానికి పాకిం దంటే దాని ప్రభావం ఎంత వుందో కళ్ళముందు కనిపిస్తోంది. సినిమా రికార్డులు నాకు కొత్త కాదు. రికార్డులు సృష్టించాలన్నా నేనే. వాటిని తిరగరాయాలన్నా నేనే. నా దర్శకులు, కథ ఎంపిక, తోటి నటులు, సాంకేతిక నిపుణులు మీద నాకు గట్టి నమ్మకం. సమరసింహా రెడ్డి 30 కేంద్రాలలో సిల్వర్ జుబ్లీ చేసుకొని దేశంలో కొత్త రికార్డులు సృష్టించింది. 105 కేం ద్రాలలో వందరోజులు ఆడిన సినిమా నరసింహ నాయుడు. 400 రోజులు నాలుగు ఆటలతో రెండు కేంద్రాలలో ఆడి ఇండస్ట్రీలో ఆల్ టైం రికార్డ్ గా నిలిచిన సినిమా లెజెండ్. లెజెండ్ లో మహిళలు ఉద్దే శించి ఇచ్చిన అద్భుతమైన సందేశం వుంది. ఇటివలే



వచ్చిన నేలకొండ భగవంత్ కేసరిలో కూడా చాలా చక్కని సందేశం ఇచ్చాం. కళామతల్లి, నా తల్లితండ్రుల, అభిమానుల ఆశీస్సులు వుండబట్టే ఇలాంటి మంచి సినిమాలు చేయగలుతున్నానని భావిస్తున్నాను. చలన చిత్ర పరిశ్రమలో చిరస్థాయిగా నిలిచిపోయిన చిత్రాల్లో చెప్పుకోదగ్గ సినిమా లెజండ్. సింహ, లెజెండ్, అఖండ, నేలకొండ భగవంత్ కేసరి...ఈ చిత్రాలన్నీ తృప్తిని ఇవ్వడంతో పాటు ఇంకా మంచి సినిమాలు చేయాలనే కసిపెంచాయి. 2014 ఎలక్షన్స్‌కి ముందు లెజెండ్ విడు దలైయింది. దాని ప్రభావం ఎన్నికలపై ఎంత వుందో మనకి తెలుసు.

## ప్రతినిధి 2 ఇంటెన్స్ టీజర్



హీరో నారా రోహిత్ కమ్ బ్యాక్ చిత్రం ప్రతినిధి 2. ప్రముఖ జర్నలిస్ట్ మూర్తి దేవగుప్తావు దర్శకత్వం రూపొందిన ఈ చిత్రం విడుదలకు సిద్ధమవుతోంది. వానరా ఎంటర్టైన్మెంట్స్, రానా ఆర్ట్స్ బ్యానర్లపై కుమార్రాజా బత్తుల, ఆంజనేయులు శ్రీ తోట, సురేంద్రనాథ్ బొల్లినేని ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రతినిధి సిరీస్ నుండి రెండవ ఫ్రాంచైజీ అయిన 'ప్రతినిధి 2' టీజర్ మెగాస్టార్ చిరంజీవి ఈరోజులాంచ్ చేశారు. హీరో ఒక టీవీ ఛానెల్లో పనిచేసే నిజాయితీ గల న్యూస్ రిపోర్టర్. ఒక అగ్ర రాజకీయ నాయకుడు ఇచ్చిన ఇంటర్వ్యూలో, అతను రాష్ట్రం యొక్క అప్పుల గురించి ఆరా తీయగా, 5 లక్షల కోట్లు సమాధానం ఇస్తాడు నాయకుడు. రాష్ట్రంలో అభివృద్ధి జరిగితే అప్పులు తీరుతాయని రాజకీయ నాయకుడు చెప్పగా.. అప్పుడు హీరో.. రాష్ట్రంలో నిజంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయా? అని ప్రశ్నిస్తాడు. చివరి ఎపిసోడ్లో హీరో ప్రజలను ఓట్లు వేయమని, లేకుంటే దేశం విడిచి వెళ్లమని హెచ్చరించడం ఆలోచన రేకెత్తిస్తుంది. టీజర్ లో సచిన్ ఖేడేకర్, రఘు బాబు, జిషు సేన్గుప్తా, ఉదయ భాను, అజయ్ ఘోష్, శ్రీ ఇతర ప్రముఖ పాత్రలను కూడా పరిచయం చేశారు. నాని చమిడిశెట్టి కెమెరా పనితనం నీట్ గా ఉంది, యువ సంచలనం మహతి స్వర సాగర్ తన అద్భుతమైన స్కోర్తో కథనానికి బలం చేకూర్చారు. రవితేజ గిరిజాల ఎడిటర్, కిరణ్ కుమార్ మన్నె ఆర్ట్ డైరెక్టర్. ప్రొడక్షన్ డిజైన్ గ్రాండ్ గా వుంది.

## టిల్లు స్క్వేర్ వంద కోట్లు వసూలు చేస్తుంది



2022లో విడుదలై ఘన విజయం సాధించిన 'డీజే టిల్లు' చిత్రానికి సీక్వెల్ గా రూపొందిన చిత్రం 'టిల్లు స్క్వేర్'. స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ, అనుపమ పరమేశ్వరన్ ప్రధాన పాత్రలు పోషించిన ఈ చిత్రానికి మల్లిక్ రామ్ దర్శకత్వం వహించారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్టైన్మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మించారు. భారీ అంచనాలతో 'టిల్లు స్క్వేర్' సినిమా నేడు(మార్చి 29) ప్రేక్షకుల ముందుకు వచ్చింది. థియేటర్లలో నవ్వులు పూయిస్తూ మొదటి షో నుంచే బ్లాక్ బస్టర్ తెచ్చుకున్న ఈ సినిమా సంచలన వసూళ్ల దిశగా దూసుకుపోతోంది. ఈ విజయానందంలో తాజాగా ప్రెస్ మీట్ నిర్వహించిన చిత్ర బృందం తమ సంతోషాన్ని ప్రేక్షకులతో పంచుకున్నారు. ఈ సందర్భంగా కథానాయకుడు సిద్ధు జొన్నలగడ్డ మాట్లాడుతూ.. ముందుగా నేను నిర్మాత నాగవంశీ గారికి, చినబాబు గారికి, త్రివిక్రమ్ గారికి థాంక్స్ చెప్పాలి. నన్ను నమ్మి, ఇలాంటి సబ్జెక్టుని నమ్మి, మంచి బడ్జెట్‌తో 'డీజే టిల్లు' చిత్రాన్ని రూపొందించారు. ఆ సినిమా ఘన విజయం సాధించింది. ఆ తర్వాత సీక్వెల్ అవకాశం కూడా ఇచ్చారు. టిల్లు స్క్వేర్ కి థియేటర్లలో మంచి స్పందన లభిస్తుండటం ఆనందం కలిగిస్తోంది. విడుదలకు ముందే ఈ సినిమా అదిరిపోతుంది అని నాకు తెలుసు. కానీ విడుదలైన తర్వాత ప్రేక్షకుల నుంచి ఆ మాట వినాలని ఆగాను. ఇప్పుడు చెబుతున్నాను ఈ సినిమా అదిరిపోయింది. దీనికి కారణమైన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు. అన్నారు. నిర్మాత సూర్యదేవర నాగవంశీ మాట్లాడుతూ.. ఈ సినిమా వంద కోట్ల గ్రాస్ వసూలు చేస్తుందనే నమ్మకం ఉంది. సినిమాకి మంచి టాక్ వస్తోంది. మార్నింగ్ షోకి, మ్యాట్నీకి వసూళ్లలో గ్రోత్ కనిపిస్తుంది. ఉగాది, రంజాన్ పండగలు, వేసవి సెలవులు ఉండటంతో ఈ సినిమా వంద కోట్లు వసూలు చేస్తుందనేని నమ్ముతున్నాను. అన్నారు. ఈ కార్యక్రమంలో కళ్యాణ్ శంకర్, రవి ఆంథోనీ, ప్రణీత్ రెడ్డి తదితరులు పాల్గొని తమ సంతోషాన్ని పంచుకున్నారు.

## ఏప్రిల్ 12న డియర్

జివి ప్రకాష్, ఐశ్వర్య రాజేష్ జంటగా నటిస్తున్న కామెడీ ఫ్యామిలీ డ్రామా 'డియర్'. ఆనంద్ రవిచంద్రన్ దర్శకత్వం వహిస్తున్నారు. నట్మెగ్ ప్రొడక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్కి చెందిన వరుణ్ త్రిపురనేని, అభిషేక్ రామిశెట్టి, జి పృథ్వీరాజ్ నిర్మించారు. తెలుగు, తమిళ భాషల్లో ఈ సినిమా విడుదలకు ఒక్కరోజు గ్యాప్ ఉంటుంది. తమిళ వెర్షన్ ఏప్రిల్ 11న విడుదల కానుండగా, తెలుగు వెర్షన్ ఏప్రిల్ 12న విడుదల కానుంది. ఈ సినిమా ఆంధ్రా థియేట్రికల్ హక్కులను అన్నపూర్ణ స్టూడియోస్ కొనుగోలు చేయగా, ఏషియన్ సినిమాస్ తెలంగాణ థియేట్రికల్ హక్కులను సొంతం చేసుకుంది. హ్యూజ్ థియేట్రికల్ చైన్ బిజినెస్లు ఉన్న ప్రొడక్షన్ , డిస్ట్రిబ్యూషన్ సంస్థల బ్యాకింగ్ తో ఈ చిత్రం తెలుగు రాష్ట్రాల్లో చాలా గ్రాండ్ గా విడుదల కానుంది.



ఈ చిత్రానికి సంగీతం జివి ప్రకాష్ కుమార్ అందించారు, ఇటీవలి చార్ట్బస్టర్ పాట మాస్టారు మాస్టారు ఇప్పటికీ చార్టులలో కొనసాగుతోంది.
తమిళంలో విడుదలైన రెండు పాటలు చార్ట్లలో ఆదరగొడుతున్నాయి. త్వరలో తెలుగులో కూడా విడుదల కానున్నాయి. డియర్లో కాళి వెంకట్, ఇళవరసు, రోహిణి, తలైవాసల్ విజయ్, గీతా కైలాసం, నందిని ఇతర కీలక పాత్రలలో నటిస్తున్నారు. జగదీష్ సుందరమూర్తి సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు.

## విశ్వక్ సేన్, రామ్ నారాయణ్ లైలా

గామి బ్లాక్ బస్టర్ సక్సెస్ ను ఎంజాయ్ చేస్తున్న మాస్ క దాస్ విశ్వక్ సేన్ కొన్ని ఇంట్రెస్టింగ్ ప్రాజెక్ట్ లకు సైన్ చేశారు. విశ్వక్ సేన్ తన12వ సినిమా కోసం దర్శకుడు రామ్ నారాయణ్తో చేతులు కలిపారు. 12 చిత్రాన్ని షైన్ స్క్రీన్స్ బ్యానర్ పై సాహు గారపాటి నిర్మిస్తున్నారు. షైన్ స్క్రీన్స్ గత




ప్రొడక్షన్ వెంచర్ భగవంత్ కేసరి మ్యాసివ్ బ్లాక్బస్టర్ సాధించి సంక్రాంతి విజేతగా నిలిచింది. రొమాంటిక్ యాక్షన్ ఎంట ర్టైనర్గా రూపొందిండచే ఈ చిత్రంలో రామ్ నారాయణ్, విశ్వక్ సేన్ను మునుపె న్డూ చూడని పాత్రలో ప్రెజెంట్ చేయడానికి పవర్ ఫుల్ స్క్రిప్ను సిద్ధం చేశారు. విశ్వక్ సేన్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ, చిత్ర నిర్మాతలు ఆకట్టుకునే పోస్టర్ ద్వారా సినిమా టైటిల్ను రివిల్ చేశారు. ఈ చిత్రానికి 'లైలా' అనే టైటిల్ పెట్టారు. టైటిల్ పోస్టర్ కంప్లీట్ కలర్ ఫుల్గా ఉంది. టైటిల్, మోషన్ పోస్టర్ సినిమాలో కథానాయికకు కూడా స్కోప్ ఉందని సూచిస్తున్నాయి. ఆమె పేరు తర్వాత తెలియజేయనున్నారు. అద్భుతమైన టెక్నికల్, ప్రొడక్షన్ స్టాండర్డ్స్తో రూపొందనున్న ఈ సినిమాలో ప్రముఖ సాంకేతిక నిపుణులు పని చేస్తున్నారు.

## మెకానిక్ రాకీ ఫస్ట్ లుక్ పోస్టర్

గామి' సక్సెస్తో దూసుకుపోతున్న యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో విశ్వక్ సేన్ ఈరోజు తన పుట్టినరోజు జరువుకుంటు న్నారు. ఈ సందర్భంగా, అతని మైల్ స్టోన్ 10 మూవీ మేకర్స్ టైటిల్, ఫస్ట్ లుక్ పోస్టర్ను విడు దల చేశారు. కొత్త దర్శకుడు రవితేజ ముళ్ళపూడి దర్శక త్వంలో ప్రముఖ నిర్మాత రామ్ తాళ్లూరి ఎస్ఆర్టి ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్పై భారీ ఎత్తున నిర్మిస్తున్న



ఈ చిత్రంలో విశ్వక్ సేన్ సరసన మీనాక్షి చౌదరి కథానాయికగా నటిస్తోంది.
ఈ చిత్రానికి 'మెకానిక్ రాకీ' అనే పవర్ ఫుల్ టైటిల్ పెట్టారు. టైటిల్ పోస్టర్ ని క్రియేటివ్ గా డిజైన్ చేసారు. పోస్టర్ లో రాకీగా విశ్వక్ ఇమేజ్ ని మనం చూడవచ్చు. ఫస్ట్ లుక్ పోస్టర్లో విశ్వక్ సేన్ మాస్ ను పవర్ ఫుల్ అవతార్లో ప్రజెంట్ చేశారు. అతను చేతిలో పెద్ద రెంచ్తో సిగరెట్ తాగుతూ కొంటె చూపుతో కనిపించారు. లైట్ గడ్డంతో, స్టైలిష్ దుస్తులను ధరించారు. బ్యాక్గ్రౌండ్లో మెకానిక్ షెడ్ని మనం చూడవచ్చు. టైటిల్ లోగో, ఫస్ట్ లుక్ పోస్టర్ విశేషంగా ఆకట్టుకున్నాయి. కామెడీ,యాక్షన్ ఎంటర్టైనర్గా రూపొందిస్తున్న ఈ చిత్రంలో ప్రముఖ సాంకేతిక నిపుణులు పనిచేస్తున్నారు.

## ఫ్యామిలీ స్టార్ సక్సెస్ పై సూపర్ కాన్ఫిడెంట్‌గా ఉన్న డైరెక్టర్ పరశురామ్ పెట్ల

సకుటుంబ ప్రేక్షకుల్ని మెప్పించేలా సినిమాలు రూపొందించడం కొందరు దర్శకులకే సాధ్యమవుతుంది. అలాంటి టాలెంటెడ్ డైరెక్టర్ పరశురామ్ పెట్ల. సోలో, శ్రీరస్తు శుభమస్తు, గీత గోవిందం లాంటి కుటుంబ కథా చిత్రాలతో సూపర్ హిట్స్ అందుకున్నారీ డైరెక్టర్. విజయ్ దేవరకొండ హీరోగా ఆయన రూపొందించిన



కంప్లీట్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ ఫ్యామిలీ స్టార్. ఈ సినిమా ట్రైలర్ రీసెంట్ గా రిలీజై సినిమా మీద మరింత హైప్ పెంచుతోంది. ట్రైలర్‌ను ప్రేక్షకులు బాగా ఎంజాయ్ చేస్తున్నారు. పరశు రామ్ పెట్ల తనదైన హీరో క్యారెక్టరైజేషన్, మేకింగ్ స్టైల్ ను ఫ్యామిలీ స్టార్‌లో మరోసారి చూపించారు. ఈ సినిమా సక్సెస్ పై సూపర్ కాన్ఫిడెంట్ గా ఉన్నారు పరశురామ్ పెట్ల. అందుకే ఆయన ట్రైలర్ రిలీజ్ ఈవెంట్ లో ' ఐ ఫీస్ట్ లాంటి ఫ్యామిలీ స్టార్ సినిమాను, హీరో విజయ్ దేవరకొండ, హీరోయిన్ మృణాల్ ఠాకూర్ ను ప్రతి తెలుగు ప్రేక్షకుడు, ప్రతి తెలుగు కుటుంబం కొన్నేళ్ల పాటు గుర్తుంచుకుంటారు.' అని చెప్పారు. సమ్మర్ లో సకుటుంబంగా ప్రేక్షకులు చూసి ఎంజాయ్ చేసే మూవీ ఫ్యామిలీ స్టార్ అని ట్రైలర్ ప్రామిస్ చేస్తోంది. ఫ్యామిలీ స్టార్ సినిమాను ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్ లో స్టార్ ప్రొడ్యూసర్స్ దిల్ రాజు, శిరీష్ నిర్మించారు.

## అడివి శేష్ కోసం గుజరాత్లోని భుజ్ షుట్ లో బనితా సంధు



అడివి శేష్ 'జి2' చిత్రంలో బనితా సంధు హీరోయిన్ కనిపించనుంది. ఈ చిత్రం అద్భుతమైన యాక్షన్గా ఉంటుంది, ఇది బనితాకు మొదటి పాన్ ఇండియా చిత్రం. ఇంతకుముందు అక్టోబర్, సర్దార్ ఉదం, తమిళ చిత్రం ఆదిత్య వర్మ వంటి చిత్రాలలో నటించింది బనిత.
గుజరాత్లోని భుజ్ లో జరుగుతున్న 'జి2' షూటింగ్ లో బనితా సంధు ఈ రోజు జాయిన్ అయ్యింది. ఈ షెడ్యూల్ లో అడివి శేష్, బనిత పై కీలకమైన సన్నివేశాలు చిత్రీకరిస్తున్నారు. అడివి శేష్, బనితా సంధు తెరపై గొప్ప కెమిస్ట్రీని పంచుకోబోతున్నారు. ప్రేక్షకులకు మరవురాని అనుభూతిని అందించాలనే లక్ష్యంగా పని చేస్తున్నారు. ఇంతకుముందు ఈ చిత్రం గురించి బనిత మాట్లాడుతూ.. జి2 లో భాగం కావడం తనకు క్రియేటివ్ గా గొప్ప ఆనందాన్ని కలిగించిందని చెప్పారు. ఈ సినిమాలో ఆమె పాత్ర ఇంతకు ముందు చేయని విధంగా చాలా కొత్తగా ఉంటుంది. జి2లో ఇమ్రాన్ హష్మీ కూడా చాలా ముఖ్యమైన పాత్రలో నటిస్తున్నారు. 2018లో వచ్చిన గూఢచారి చిత్రానికి హై-ఆక్టేన్ యాక్షన్ సీక్వెల్ గా ఆరేళ్ల తర్వాత మళ్లీ సెల్యులాయిడ్లోకి వస్తోంది. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్, ఎకె ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్పై టిజి విశ్వప్రసాద్, అభిషేక్ అగర్వాల్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. వినయ్ కుమార్ సిరిగినీడి దర్శకత్వం వహిస్తున్నారు.

## శ్రీరంగనీతులు ట్రైలర్ విడుదల

సుహాస్, కార్తీక్రత్నం,రుహానిశర్మ, విరాజ్ అశ్విన్ ముఖ్యతారలుగా రూపొందుతున్న చిత్రం శ్రీరంగనీతులు. ప్రవీణ్కుమార్ వీఎస్ఎస్ దర్శకుడు. రాధావి ఎంటర్టైన్మెంట్స్ పతాకంపై వెంకటేశ్వరరావు బల్మూరి ఈ చిత్రాన్ని నిర్మించారు. ఏప్రిల్ 11న చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ చిత్రాన్ని ప్రముఖ పంపిణీదారుడు, నిర్మాత ధీరజ్ మొగిలినేని ప్రపంచవ్యాప్తంగా



విడుదల చేస్తున్నారు. కాగా ఈ చిత్రం ట్రయిలర్ విడుదల కార్యక్రమం శుక్రవారం హైదరాబాద్లో జరిగింది. ఈ కార్యక్రమంలో అజయ్ అరసాడ, శశాంక్, వెంకటేశ్వరరావు బల్మూరి, రుహాని శర్మ, ప్రవీణ్కుమార్, విరాజ్ అశ్విన్, కార్తీక్ రత్నం, సుహాస్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



## మేడమ్ టుస్సాడ్స్‌లో వాక్స్ స్టాట్యూని ఏర్పాటు చేసిన తొలి నటుడు అల్లు అర్జున్

దుబాయ్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్: దుబాయ్ లోని బ్లూ వాటర్స్ దగ్గర ఉన్న మేడమ్ టుస్సాడ్స్ ప్రపంచంలో ప్రఖ్యాతి చెందిన వారి మైనపు విగ్రహాలని షో కేస్ చేసే మ్యూసియం. వారు ఇప్పుడు మన తెలుగు స్టైలిష్ స్టార్ గా మొదలై ప్రపంచ వ్యాప్తంగా ఐకాన్ స్టార్ పేరు తెచ్చుకున్న అల్లు అర్జున్ వాక్స్ స్టాట్యూ మేడమ్ టుస్సాడ్స్ మ్యూసీయంలో పెట్టారు, మీడియా మరియు ఇన్ఫ్లుఎంసర్స్ ఎంతో మంది అల్లు అర్జున్ వాక్స్ స్టాట్యూని చూడడానికి వచ్చారు.. తన నటనతో, డాన్స్ తో, ఆరు సార్లు ఫిలిం ఫేర్ అవార్డ్స్ గెలుచుకుని, భారతదేశాలోనే ప్రఖ్యాత ఫిలిం అవార్డు అయిన నేషనల్ అవార్డుని సాధించి, ఇప్పుడు ఐకాన్ స్టార్ వాక్స్ స్టాట్యూ రూపంలో చిరస్థాయిగా నిలిచిపోయి, మరో రికార్డుని తన ఖాతాలో వేసుకున్నారు, ఈ వాక్స్ స్టాట్యూ పర్ఫెక్ట్గా రావడం కోసం 200 రకాల మెషర్మెంట్స్ ని అల్లు అర్జున్ నుండి, తను చేసే డాన్స్ మూవ్స్ నుండి సేకరించడం జరిగింది. ఇప్పటి వరకు సౌంత్ ఇండియా నుండి ఏ ఒక్క ఆక్టర్ వాక్స్ స్టాట్యూ కూడా దుబాయ్ లో పెట్టలేదు అని, అల్లు అర్జున్ ఏ మొట్ట మొదటి సౌత్ ఇండియన్ ఆక్టర్ అని చెప్పారు.. అయితే దుబాయ్ లో ఉండే సౌంత్ ఇండియాన్స్ అలాగే ప్రపంచ వ్యాప్తంగా ఉన్న అల్లు అర్జున్ ఫాన్స్ ఈ వాక్స్ స్టాట్యూని చూడడానికి వస్తారని వారు భావిస్తున్నట్టు తెలిపారు.



PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044-